నమస్తే తెలంగాణ

వాతావరణం
గరిష్ఠం 32.8°
కనిష్ఠం 11.7°

కరీంనగర్

ఆదివారం 7, జనవరి 2018 | ntnews.com | ntkarimnagar.com | పేజీలు : 20



మాట్లాడుతున్న మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్, పక్కన మంత్రి తుమ్మల, సీఎం కార్యాలయ కార్యదర్శి స్మితాసబర్వాల్, ఎమ్మెల్యే రసమయి

30లోగా 'భగీరథ'

బల్క్ వాటర్ ఇవ్వాలి

- 12 నుంచి అన్ని సెగ్మెంట్లలో ట్రయల్ రన్ నిర్వహించాలి
- సకాలంలో ఇంట్రావిలేజ్ పనులు పూర్తి కావాలి
- ఎల్ఎండీ నుంచి 664 హాబిటేషన్లకు సరఫరా చేయాలి
- ఉమ్మడి జిల్లా అధికారులకు మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి ఆదేశం
- మంత్రులు తుమ్మల, ఈటలతో కలిసి ఎల్ ఎండీకాలనీలో సమీక్ష
- హాజరైన సీఎం కార్యాలయ కార్యదర్శి స్మితా సబర్వాల్, ఎమ్మెల్యేలు
- యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి : మంత్రి ఈటల రాజేందర్

→ 18

మిషన్ భగీరథ ద్వారా ఈ నెల 30 లోగా ఉమ్మడి జిల్లాలోని అన్ని గ్రామాలకూ బల్క్ వాటర్ అందించాలని అధికారులను మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి ఆదేశించారు. ఈ నెల 12 నుంచి అన్ని సెగ్మెంట్లలో ట్రయల్‌రన్ నిర్వహించాలన్న ఆయన, ఇంట్రావిలేజ్ పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఎల్ఎండీ వద్ద నిర్మించిన మిషన్ భగీరథ రా వాటర్ కలెక్షన్ వెల్‌ను శనివారం పరిశీలించి, ఉమ్మడి జిల్లా అధికారులతో ఎల్ఎండీ కాలనీలో సమీక్ష నిర్వహించారు. మంత్రులు తుమ్మల, ఈటల, సీఎం కార్యాలయ కార్యదర్శి స్మితా సబర్వాల్, ఎమ్మెల్యేలతో కలిసి మిషన్ భగీరథ పనుల వేగవంతంపై దిశానిర్దేశం చేశారు.

- కరీంనగర్ ప్రతినిధి, నమస్తే తెలంగాణ



పైలాన్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గంగుల, మేయర్ రవీందర్‌సింగ్

నిరుద్యోగులకు వరం

ఐటీ టవర్

- రేపే మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా శంకుస్థాపన
- నగర అభివృద్ధికి ₹250కోట్లు కేటాయించడం చరిత్రాత్మకం
- చరిత్రలో నిలిచిపోయేలా పైలాన్ నిర్మాణం
- ఎమ్మెల్యే గంగుల కమలాకర్
- ఐటీ టవర్, పైలాన్ నిర్మాణ పనుల పరిశీలన
- సభకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశం

→ 19

నేడు 'నమస్తే' ముగ్గుల పోటీ

- ఉదయం పది గంటల నుంచి మొదలు..
- విజేతలకు విలువైన బహుమతులు

'నమస్తే తెలంగాణ దినపత్రిక' ఆధ్వర్యంలో నేడు కరీంనగరాన ముత్యాల ముగ్గుల పోటీ జరగనున్నది. మానేరు విద్యాసంస్థల సహకారంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం, పద్మనగర్‌లోని మానేరు హైస్కూల్‌లో ఉదయం 10 గంటల నుంచి మొదలవుతుంది. ప్రథమ, ద్వితీయ, తృతీయ ముగ్గులను ఎంపిక చేసి, విజేతలకు వరుసగా ₹5 వేలు, ₹3 వేలు, ₹2 వేల నగదు బహుమతులు అందజేస్తారు. ఇప్పటికే పేర్లు నమోదు చేసుకున్నవారితోపాటు ఆసక్తిగల ఆడబిడ్డలు నేటి ఉదయం 9:30కల్లా వచ్చి, పోటీల్లో నేరుగా పాల్గొనవచ్చు.

నిబంధనలు, ఇతర వివరాల కోసం 20వ పేజీ చూడండి..

సండే స్పెషల్



లోగిళ్లలో హరివిల్లు!

..మధ్యపేజీలో

అతివల మునివేళ్లలోంచి జాలువారే ముత్యాల ముగ్గులు

- సప్తవర్ణాలతో శోభిల్లే వాకిళ్లు
- తెలుగింట ముచ్చటగొలిపే రంగవల్లులు
- ముగ్గు శాస్త్రం కొత్త పుంతలు
- ఆధునికత రంగరించుకొని నయా డిజైన్లు
- సంక్రాంతి సంబురాల్లో ప్రత్యేకం
- అంతటా పోటీలు.. అతివల ఉత్సాహం

'తీరైన సంపద ఎవరింట నుండు.. దినదినం ముగ్గున్న లోగిళ్లనుండు.. మురిపాలొలుకు ముంగిళ్లలోనా.. మూడు పువ్వులు ఆరు కాయళ్లు కాయా..' అంటూ తెలుగు లోగిళ్లలో ముగ్గు ప్రాముఖ్యతను వర్ణించాడో సినీ కవి! ఏ ముంగిలిలోనైతే నిత్యం ముగ్గు ఉంటుందో ఆ ఇంట్లో సిరిసంపదలు తులతూగుతాయని ఆయన భావన! అవును మన తెలుగిళ్లలోనే కాదు, ప్రపంచంలోని ఏ హిందువు ఇంటి వాకిలి చూసినా ముగ్గు కనిపిస్తుంది! ఇది మన పూర్వీకుల నుంచీ సంప్రదాయంగా వస్తున్నది! ఒకప్పుడు ఖగోళ శాస్త్రాన్ని విషదీకరించిన ఈ ముగ్గు, రోజురోజుకూ కొత్త పుంతలు తొక్కుతున్నది! ఆధునికతను రంగరించుకొని రంగుల సింగారం ఒలకబోస్తున్నది! ముఖ్యంగా సంకురాత్రి వచ్చిదంటే లోగిళ్లలో సప్తవర్ణాల హరివిల్లు విరబూస్తుంది! - కరీంనగర్ ప్రతినిధి, నమస్తే తెలంగాణ

కిరాయిదారుల వివరాలు తెలుసుకోవాలి

- సీపీ కమలాసన్‌రెడ్డి
- విద్యానగర్‌లో కార్డెన్ సెర్చ్
- 35 ద్విచక్ర వాహనాలు, రెండు ఆటోల స్వాధీనం



మాట్లాడుతున్న సీపీ కమలాసన్‌రెడ్డి

కరీంనగర్ క్రైం: అసాంఘిక, అక్రమ కార్యకలాపాల నియంత్రణకు ఇంటి యజమానులు కిరాయిదారుల వివరాలు తెలుసుకోవాలని సీపీ కమలాసన్‌రెడ్డి సూచించారు. జిల్లా కేంద్రంలోని విద్యానగర్‌లో శనివారం ఉదయం సీపీ ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈసందర్భంగా సీపీ మాట్లాడుతూ ఇంటి యజమానులకు కిరాయిదారుల వివరాలు తెలియక పోతే అసాంఘిక, అక్రమ కార్యకలాపాలు జరిగే ప్రమాదం ఉందన్నారు. పలు ప్రాంతాల్లో వ్యక్తి


స్వాధీనం చేసుకున్న వాహనాలు

చారం కొనసాగుతున్న సంఘటనలు కూడా వెలుగు చూస్తున్నాయని చెప్పారు. ప్రజలు సురక్షితంగా ఉండేందుకు పోలీసులు తీసుకుంటున్న ముందస్తు చర్యలకు తమవంతు సహకారం అందించాలన్నారు. జిల్లా కేంద్రంలో 10 వేలు, కమిషనరేట్ వ్యాప్తంగా 50 వేల సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. అనుమానితుల ఫొటోలు ప్రతి సీసీ కెమెరాలో నిక్షిప్తం అయినట్లయితే నేరస్తుల గుండెల్లో గుబులు రేగి ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఉంటాయన్నారు. సీసీ కెమెరాల సహాయంతో ఈ మధ్యకాలంలో 32 నేర సంఘటనలు ఛేదించామన్నారు. ప్రజలు సమస్యలుంటే పోలీస్ స్టేషన్‌కు రాకుండానే సమాచారం ఇచ్చేందుకు హ్యాక్ఐ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ఈ సందర్భంగా సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 35 ద్విచక్ర వాహనాలు, రెండు ఆటోలను స్వాధీనం చేసుకున్నారు.

28 సీసీ కెమెరాల ఏర్పాటు

జిల్లా కేంద్రంలోని విద్యానగర్, శ్రీరాంనగర్ కాలనీల్లో 'నేను సైతం' కార్యక్రమంలో భాగంగా 28 సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని కాలనీవాసులు తెలిపారు. రూ. 55 వేల విరాళాలు ఇస్తామని పలువురు ప్రకటించారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వారిని సీపీ అభినందించారు. ఈకార్యక్రమంలో కరీంనగర్ ఏసీపీ వెంకటరమణ, ఇన్‌స్పెక్టర్లు తుల శ్రీనివాస్ రావు, మహేశ్‌గౌడ్, విజయ్‌కుమార్, బి రవి, ఆర్ఐ మల్లేశం, వివిధ విభాగాలకు చెందిన 200 మంది పోలీసులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు బావిలో పడి ఉపాధ్యాయుడి మృతి


రాజేశ్వర్‌రెడ్డి (ఫైల్)


రాజేశ్వర్‌రెడ్డి మృతదేహం

చొప్పదండి, నమస్తేతెలంగాణ: మండల కేంద్రానికి చెందిన లోక రాజేశ్వర్ రెడ్డి(52) ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి మృతిచెందాడు. ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. లోక రాజేశ్వర్‌రెడ్డి పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం దొంగతుర్తిలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. కాగా కుటుంబంతో కలిసి కరీంనగర్‌లో నివాసం ఉంటున్నాడు. శుక్రవారం ఉదయం చొప్పదండిలోని తన పొలంలో సాగు చేసిన పంటను చూసి పాఠశాలకు వెళ్తానని ఇంట్లో చెప్పాడు. రాత్రి అయినా తిరిగి ఇంటికి రాకపోవడంతో భార్య సునంద రాజేశ్వర్‌రెడ్డికి ఫోన్ చేయగా సమాధానం రాలేదు. పాఠశాలలో పనిచేస్తున్న తోటి ఉపాధ్యాయులకు ఫోన్ చేయగా శుక్రవారం పాఠశాలకు రాలేదని చెప్పడంతో ఆమె చొప్పదండిలోని బంధువులకు సమాచారం అందించారు. శుక్రవారం రాత్రి బంధువులు పొలం వద్దకు వెళ్లి గాలించగా ఆచూకీ దొరకలేదు. శనివారం ఉదయం వ్యవసాయ బావిలో చూడగా రాజేశ్వర్ రెడ్డి మృతదేహం తేలింది. కరెంట్ మోటార్ నీటిలో మునిగిందనే అనుమానంతో బావిలోకి చూడగా ప్రమాదవశాత్తు కాలు జారిపడి మృతి చెంది ఉంటాడని కుటుంబసభ్యులు భావిస్తున్నారు. సునంద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

మోహన్‌రెడ్డిపై మరో కేసు

కరీంనగర్ క్రైం: అక్రమాస్తుల కేసులో అరెస్టయి జైలులో ఉన్న ఏఎస్ఐ మోహన్‌రెడ్డిపై మరో కేసుకు రంగం సిద్ధమైంది. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జ్యోతినగర్‌కు చెందిన గుర్రం అమరేంద్ర 2009లో తమ కుటుంబ అవసరాల నిమిత్తం మోహన్‌రెడ్డి వద్ద రూ.13 లక్షలు అప్పుగా తీసుకొని సుమారు రూ. కోటి విలువ గల ఇంటిని తనఖా పెట్టినట్లు తెలిపింది. నెలకు 8 పైసల చొప్పున 8 నెలలకు రూ. 8 లక్షలు అసలు, రూ. ఆరు లక్షల వడ్డీ చెల్లించి రెండు నెలలు గడువు కోరగా మోహన్‌రెడ్డితో పాటు ఆయన అనుచరులు బెదిరించి ఇంట్లో ఉన్న బంగారం, వెండి ఆభరణాలు, ద్విచక్ర వాహనాన్ని తీసుకెళ్లినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం శ్రీపాల్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, పర్మిందర్ సింగ్, పులగం మల్లేశం, పర్వతాంగౌడ్, తదితరులు తుపాకీతో బెదిరించి నా ఇంటిని స్వాధీనం చేసుకొని తమను వీధిన పడేశారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. అమరేంద్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు సీఐ మహేశ్‌గౌడ్ తెలిపారు.

అక్రమంగా తరలిస్తున్న నల్ల బెల్లం పట్టివేత

- 50 కిలోల పటిక, బొలెరో వాహనం స్వాధీనం


పోలీసుల అదుపులో ఉన్న నిందితులు

మానకొండూర్/మానకొండూర్‌రూరల్: గుడుంబా తయారీకి ఉపయోగించే నల్ల బెల్లం, పటికను బొలెరో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను మానకొండూర్ సీఐ బిల్లా కోటేశ్వర్, ఎక్సైజ్ జిల్లా టాస్క్‌ఫోర్స్ వింగ్ సీఐ చంద్రమోహన్ శనివారం పట్టుకున్నారు. సీఐలు కోటేశ్వర్, చంద్రమోహన్‌లు తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ నుంచి వరంగల్ వైపు నల్ల బెల్లం అక్రమంగా సరఫరా చేస్తున్నారనే పక్కా సమాచారంతో శనివారం ఉదయం చెంజర్ల శివారులో కరీంనగర్-వరంగల్ ప్రధాన రహదారిపై మానకొండూర్ పోలీసులు, ఎక్సైజ్ జిల్లా టాస్క్‌ఫోర్స్ వింగ్ సిబ్బంది వాహనాల తనిఖీలు చేపట్టారు. బొలెరో వాహనం ఆపి తనిఖీ చేయగా 1900 కిలోల నల్ల బెల్లం, 50 కిలోల పటిక లభ్యమైంది. భూపాలపల్లి జిల్లా మహముత్తారం మండలం పగిడిపల్లి గ్రామానికి చెందిన సంతోష్ కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన రమేశ్ బొలెరో వాహనం (టీఎస్ 16 యూఏ 7405)లో నల్ల బెల్లం, పటికను వరంగల్‌కు అక్రమంగా తరలిస్తున్నట్లు తెలిపాడు. పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించి విచారించారు. బొలెరో వాహనం, నల్ల బెల్లం, పటికను స్వాధీనం చేసుకొని సంతోష్, రమేశ్‌లపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. నిందితులను సోమవారం కోర్టులో హాజరు పరచనున్నట్లు టాస్క్‌ఫోర్స్ సీఐ చంద్రమోహన్ తెలిపారు.

లారీ డ్రైవర్‌కు జైలు

హుజూరాబాద్‌టౌన్: పట్టణంలో శుక్రవారం నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ఇందారం గ్రామానికి చెందిన పక్కల తిరుపతి తాగి లారీ నడుపుతూ దొరికినట్లు టౌన్ సీఐ వీవీ రమణమూర్తి తెలిపారు. కేసు నమోదు చేసి శనివారం న్యాయస్థానంలో హాజరు పరిచినట్లు పేర్కొన్నారు. రెండో అదనపు జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ రాధిక వారం రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చినట్లు పేర్కొన్నారు. తిరుపతిని స్థానిక జైలుకు తరలించినట్లు సీఐ తెలిపారు.

అక్రమ కట్టడాలు కూల్చివేత


అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్న ఎక్స్‌కవేటర్

కరీంనగర్ రూరల్: కొత్తపల్లి మండలం చింతకుంట, కమాన్‌పూర్‌లోని అక్రమ కట్టడాలను తహసీల్దార్ రాజ్‌కుమార్ శనివారం కూల్చివేయించారు. కమాన్‌పూర్‌లోని సర్వే నంబర్ 116లో 15 ఇండ్లు, చింతకుంటలో సర్వే నంబర్ 439లో 35 ఇండ్లు అక్రమంగా నిర్మిస్తున్నారని స్థానికులు ఇటీవల కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు అక్రమ నిర్మాణాలను తహసీల్దార్ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆర్ఐ రాములు, వీఆర్వో శ్రీనివాస్, గ్రామ పంచాయతీ సిబ్బంది కూల్చివేయించారు. ఈ స్థలంలో అక్రమంగా నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ స్థలం డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణానికి కేటాయించినట్లు తహసీల్దార్ తెలిపారు.

ప్రియుడి ఇంటి ఎదుట బైఠాయింపు

- ఠాణాకు తరలించిన పోలీసులు


పోలీస్ స్టేషన్‌లో మౌనపోరాటంచేస్తున్న స్రవంతి

బెల్లంపల్లి, నమస్తే తెలంగాణ: ప్రియుడితో కలిసి సహజీవనం చేస్తున్న యువతిని అతడు ఇంట్లోంచి గెంటివేయడంతో శనివారం న్యాయం చేయాలని ఆందోళన చేపట్టింది. వివరాల్లోకి వెళ్తే.. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని కన్నాలబస్తీకి చెందిన మన్నె రాజశేఖర్‌కు జమ్మికుంటకు చెందిన స్రవంతితో కొద్ది రోజుల క్రితం హన్మకొండలో పరిచయం ఏర్పడింది. పరిచయం కాగా ప్రేమగా మారింది. వీరి ప్రేమ వ్యవహారం ఇరు కుటుంబాలకు తెలిసింది. యువతి కుటుంబసభ్యులు పెళ్లికి నిరాకరించారు. దీంతో రాజశేఖర్ పెళ్లి చేసుకుంటానని చెప్పి స్రవంతిని నెల క్రితం బెల్లంపల్లికి తీసుకెళ్లాడు. పెళ్లి చేసుకోకుండానే స్రవంతితో సహజీవనం చేస్తున్నాడు. కాగా రాజశేఖర్‌తో పాటు అతని కుటుంబసభ్యులు ఇంట్లోంచి వెళ్లిపోవాలని నిత్యం చిత్రహింసలకు గురిచేస్తున్నట్లు బాధితురాలు తెలిపింది. శనివారం బయటికి గెంటివేయడంతో న్యాయం చేయాలని ప్రియుడి ఇంటి ఎదుట బైఠాయించింది. సమాచారం అందుకున్న పోలీసులు వచ్చి స్రవంతిని బెల్లంపల్లి ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రాజశేఖర్‌తో పాటు అతని కుటుంబసభ్యులపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పాలాభిషేకం

చొప్పదండి, నమస్తేతెలంగాణ: వ్యవసాయానికి 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని గుమ్లాపూర్‌లో రైతు సమన్వయ సమితి మండల సమన్వయకర్త వెల్మ మల్లారెడ్డి, వెదురుగట్టలో సర్పంచ్ పంతంగి ప్రభాకర్ ఆధ్వర్యంలో శనివారం రైతులు ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. దేశంలో ఎక్కడాలేని విధంగా వ్యవసాయానికి 24 గంటల కరెంట్ సరఫరా చేస్తున్న సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుర్రం భూమారెడ్డి, ఎంపీటీసీ భీంశ్యాం, బీసవేని విజయ, సర్పంచులు గన్ను శ్రీనివాస్ రెడ్డి, నెరుమట్ల మల్లేశం, గజ్జెల సునీత, టీఆర్ఎస్ నాయకులు మునిగాల చందు, కొత్త గంగారెడ్డి, బాపురెడ్డి, సీపెల్లి గంగయ్య, రాపెల్లి ఐలయ్య, చొక్కాల స్వామి, రఫీక్, కోయడ రవి, తదితరులు పాల్గొన్నారు.


పాలాభిషేకం చేస్తున్న నాయకులు

విజిలెన్స్ అధికారుల తనిఖీలు

హుజూరాబాద్ రూరల్: మండలంలోని బోర్నపల్లి గ్రామ శివారులో గల 'వరుణ్' ఇండస్ట్రీస్‌లో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ జిల్లా ఎస్పీ రామారావు ఆదేశాల మేరకు శనివారం అధికారులు తనిఖీలు చేశారు. రికార్డులు, ధాన్యం నిల్వలను పరిశీలించారు. ప్రభుత్వం నుంచి సేకరించిన ధాన్యం, మిల్లులో నిల్వ ఉన్న ధాన్యంలో ఏమైనా తేడా ఉందా అని పరిశీలించారు. రికార్డుల్లో ఎలాంటి వ్యత్యాసం లేదని అధికారులు తెలిపారు. సన్న, దొడ్డు రకం బియ్యం శాంపిల్స్ సేకరించామనీ, ల్యాబ్‌కు పంపుతామని చెప్పారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఎస్పీ బాలస్వామి, డీటీసీఓ శివప్రసాద్, పోలీస్ సిబ్బంది రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.


మిల్లులో నిల్వ చేసిన ధాన్యం పరిశీలిస్తున్న అధికారులు

కరీంనగర్

ntnews.com ntkarimnagar.com

కాలుష్యంతోనే శ్వాస సంబంధిత వ్యాధులు

- టీబీ అదుపునకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు
- వైద్యరంగంలో నూతన పరిశోధనలు
- కాళోజీ హెల్త్ వర్సిటీ వీసీ కరుణాకర్‌రెడ్డి
- తెలంగాణ రెస్పిరేటరీ కాన్ఫరెన్స్ ప్రారంభం



జ్యోతిప్రజ్వలన చేస్తున్న కాళోజీ హెల్త్ యూనివర్సిటీ వీసీ కరుణాకర్‌రెడ్డి

కరీంనగర్ హెల్త్: కాలుష్యంతోనే శ్వాస కోశ వ్యాధులు వస్తున్నాయని కాళోజీ హెల్త్ యూనివర్సిటీ వీసీ కరుణాకర్‌రెడ్డి పేర్కొన్నారు. చెస్ట్ సొసైటీ ఆధ్వర్యంలో మొదటి రెస్పిరేటరీ మెడిసిన్ కాన్ఫరెన్స్‌ను నగరంలోని వీ కన్వెన్షన్ హాల్‌లో శనివారం ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి, ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, వైద్య రంగంలోని అన్ని విభాగాల్లో అత్యాధునిక పరిశోధనలతో మంచి ఫలితాలు సాధిస్తున్నామన్నారు. టీబీని అదుపు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొని, దేశంలోనే టీబీని తగ్గించడంలో రాష్ట్రం ముందున్నదని పేర్కొన్నారు. ఢిల్లీ, హైదరాబాద్‌లాంటి మహానగరాల ప్రజలు కాలుష్యంతో అనారోగ్యాల బారిన పడుతున్నారనీ, ఇది అందరికీ ఆందోళన కలిగించే విషయమన్నారు. చిన్న పిల్లల్లో సైతం శ్వాసకోశ వ్యాధులు ఇబ్బందికరంగా మారాయని పేర్కొన్నారు. ఆస్తమా, టీబీ లాంటి వ్యాధులను క్రమంగా మందులువాడితే పూర్తిస్థాయిలో నయం చేయవచ్చని తెలిపారు. ప్రాథమిక దశలోనే వీటిని గుర్తించేందుకు ప్రత్యేక వైద్య పరీక్షలు ఉన్నాయనీ, వైద్యుల సలహాల మేరకు పరీక్షలు చేసుకొని, మందులు వాడాలని సూచించారు. ప్రభుత్వం హరితహారం లాంటి కార్యక్రమాలు చేపట్టి కాలుష్యాన్ని కొంత వరకు తగ్గించడం శుభపరిణామమని పేర్కొన్నారు. శ్వాస సంబంధిత సమస్యలతో బాధపడే వారు వెంటిలేటర్‌పై సైతం ఉండాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. సీనియర్, జూనియర్ వైద్యులు కొత్త పరిశోధనలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా వైద్య రంగంలో వస్తున్న మార్పులను అందరికీ పరిచయం చేయవచ్చన్నారు. ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్, సెక్రెటరీ చంద్రశేఖర్, వినయ్‌కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ ఏర్పడ్డాక ఇలాంటి సదస్సులు నిర్వహించడం ఇదే మొదటిసారని పేర్కొన్నారు. దేశ విదేశాల్లో ప్రఖ్యాతి గాంచిన వైద్యుల సెమినార్లు.. వైద్యులు, వైద్య విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైద్యులు ఓపీ శర్మ, తిరుపతి, నరేందర్, రాజ్‌కుమార్, సీఎన్ ప్రసాద్, రాము, సుమన్, రవీందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'బట్టీ విధానానికి స్వస్తి చెప్పాలి'



ప్రదర్శన ఇస్తున్న విద్యార్థులు

కమాన్‌చౌరస్తా: విద్యార్థులు బట్టీపట్టే విధానానికి స్వస్తి పలకాలని నగరంలోని సిద్ధార్థ హైస్కూల్ పాఠశాల అకడమిక్ డైరెక్టర్ దాసరి శ్రీపాల్ రెడ్డి సూచించారు. శనివారం పాఠశాలలో 'థింక్ రూమ్ డే' సెలబ్రేషన్‌ను ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, ఒకటో తరగతి నుంచి 3వ తరగతి చదివే విద్యార్థులు ఇప్పటి వరకు జరిగిన పాఠ్యాంశాలపై వారి అభిప్రాయాలను విభిన్న తరహాలో తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో దాసరి జగత్‌పాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పారమితలో నాటిక ప్రదర్శన



దిష్టిబొమ్మలను దహనం చేస్తున్న విద్యార్థులు

కమాన్‌చౌరస్తా: నగరంలోని పారమిత పాఠశాలలో విద్యార్థులు 'కుల వ్యవస్థ నిర్మూలన' అనే అంశంపై శనివారం నాటిక ప్రదర్శించారు. అంతకుముందు ర్యాలీ తీసి, కుల వ్యవస్థ, లంచగొండితనం, వరకట్నం, మహిళలు, పిల్లల అక్రమ రవాణా దిష్టిబొమ్మలను దహనం చేశారు. వీటన్నింటినీ రూపుమాపేందుకు అంతా సంఘటిత శక్తిగా కృషిచేయాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీకర్, వైస్ ప్రిన్సిపాల్ ఎంపీ తివారీ, కో-ఆర్డినేటర్ అరుణ, హేమ, శ్రీలత, కోయిరాంబాబితోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బుక్‌లెట్ ఆవిష్కరణ

హౌసింగ్‌బోర్డుకాలనీ: పదో తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత, 10జీపీఏ సాధించేలా సూచనలు చేస్తూ నలుమాసు లింగయ్య ట్రస్టు ఆధ్వర్యంలో రూపొందించిన బుక్‌లెట్‌ను డీఈవో వెంకటేశ్వర్లు శనివారం ఆవిష్కరించారు. ఈ బుక్‌లెట్స్‌ను అన్ని ప్రభుత్వ పాఠశాలలకు అందజేసేందుకు ముందుకు వచ్చిన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు బాధ్యులు నలుమాసు సుదర్శనం, హరిప్రసాద్, డీసీఈబీ కార్యదర్శి రాజాస్వామి, టీఎస్‌జీహెచ్‌ఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పీఎం షేక్, లక్ష్మణ్‌రావు, జలందర్, తదితరులు పాల్గొన్నారు.

బాలల చట్టాలపై అవగాహన ఉండాలి

- జిల్లా జడ్జి పార్థసారథి
- పోలీస్ యూనిట్‌కు శిక్షణ

కరీంనగర్ లీగల్: వీధి బాలలు, బాల నేరస్తుల రక్షణకు చట్టాలున్నాయనీ, వాటిపై అవగాహన పెంచుకొని వారి పట్ల ప్రేమ, సహనంతో వ్యవహరించాలని జిల్లా న్యాయసేవా అధికార సంస్థ చైర్మన్, జిల్లా జడ్జి ఏవీ పార్థసారథి సూచించారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ఆవరణలోని మధ్యవర్తిత్వ భవనం హాల్‌లో బాలల చట్టాలపై ఉమ్మడి జిల్లావ్యాప్త జువైనల్ పోలీస్ యూనిట్‌కు శనివారం శిక్షణా శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్జి పార్థసారథి మాట్లాడుతూ, నేరాలకు పాల్పడే బాలల సైకాలజీ తెలుసుకోవాలనీ, అప్పుడే వారిలో మార్పు తీసుకురాగలుగుతారన్నారు. బాలలను క్రిమినల్స్‌గా చూడవద్దనీ, వారికి బేడీలు వేయడం, లాకప్‌లో ఉంచడం చేయవద్దన్నారు. సామాజిక, ఆర్థిక, కుటుంబ పరిస్థితుల వల్ల బాలలు తప్పులు చేస్తుంటారనీ, ఈ లోపాలను కనుక్కొని వారి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి మైత్రేయి బాలల చట్టాలు.. వాటిలో మార్పులు.. ప్రస్తుత పరిస్థితి ఎలా ఉంది? అనే అంశాలను వివరించారు. డీఐవో శ్రీదేవి, ఇన్స్‌పెక్టర్ రవి, డీసీపీవో పర్వీన్, డాక్టర్ సంజయ్, న్యాయవాది కూకట్ల కొంరయ్య, సీడబ్ల్యూ చైర్‌పర్సన్ కొంరయ్య, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మాధవి పోలీసు సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ జువైనల్ జస్టిస్ బోర్డు, పోలీసు యూనిట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



బాలల చట్టాలపై అవగాహన కల్పిస్తున్న జిల్లా జడ్జి పార్థసారథి

ఆంధ్రాబ్యాంకులో నాణేల మేళా

కరీంనగర్ వాణిజ్యం: కరీంనగర్‌లోని ఆంధ్రాబ్యాంకు మెయిన్ బ్రాంచిలో శనివారం ఆర్‌బీఐ జనరల్ మేనేజర్ జోగి మేఘనాథ్ నాణేల మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిల్లర 1, 2, 5, 10 రూపాయల నాణేలు వ్యాపారులకు ఎంతో ఉపయోగకరమనే ఉద్దేశంతో ఈ మేళాను ప్రారంభించామన్నారు. ఎలాంటి కమిషన్లు లేకుండా నాణేలను అందజేస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని ఖాతాదారులు వినియోగించుకోవాలని కోరారు. బ్యాంకు ఏజీఎం జయచంద్రన్, చీఫ్ □మేనేజర్ మురళీకృష్ణ, చీఫ్ □మేనేజర్ తిరుపతిరావు, సెయింట్ జాన్స్ బ్రాంచి చీఫ్ మేనేజర్ భాస్కర్, లోకల్ బ్రాంచి మేనేజర్లు, జోనల్ ఆఫీస్ సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.



ఖాతాదారులకు నాణేలు అందిస్తున్న ఆర్‌బీఐ జనరల్ మేనేజర్ జోగి మేఘనాథ్

కరీంనగర్
ntnews.com ntkarimnagar.com

కమ్యూనిటీ టాయిలెట్స్‌ను వినియోగించుకోవాలి

- నగర మేయర్ రవీందర్
- సామూహిక మరుగుదొడ్ల ప్రారంభం



కమ్యూనిటీ టాయిలెట్స్‌ను ప్రారంభిస్తున్న మేయర్ రవీందర్‌సింగ్

కార్పొరేషన్, నమస్తే తెలంగాణ: సామూహిక మరుగుదొడ్లను వినియోగించుకొని, నగరంలో బహిరంగ మల మూత్రవిసర్జనను అరికట్టాలని నగర మేయర్ రవీందర్ సింగ్, బల్దియా కమిషనర్ శశాంక కోరారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 30వ డివిజన్ గౌతమీనగర్ వాటర్‌ట్యాంకుతోపాటు 26వ డివిజన్ పరిధిలోని గిద్దెపెరుమాండ్ల దేవాలయం వద్ద కమ్యూనిటీ టాయిలెట్స్‌ను శనివారం వారు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, 'స్వచ్ఛ్ కరీంనగర్'గా మార్చేందుకు నగరంలో సామూహిక టాయిలెట్స్ నిర్మిస్తున్నట్లు చెప్పారు. మూడు సామూహిక మరుగుదొడ్లను ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేశామన్నారు. సామూహిక టాయిలెట్స్‌తోపాటు షీ టాయిలెట్స్ కూడా ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. నగరవ్యాప్తంగా రద్దీగా ఉండే ప్రదేశాల్లో అదనంగా మరిన్ని పబ్లిక్ టాయిలెట్స్ నిర్మిస్తున్నామనీ, నగరంలో ఇప్పటికే ఏర్పాటు చేసిన సులభ్ కాంప్లెక్స్‌లను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ప్రజల సౌకర్యాల దృష్ట్యా నగరంలో ఉన్న పెట్రోల్ బంకుల్లో కూడా మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని యజమానులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఇప్పటికే కరీంనగర్‌ను ఓడీఎఫ్‌గా ప్రకటించామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ 'స్వచ్ఛ్ కరీంనగర్'కు సహకరించాలని కోరారు. బహిరంగ మల మూత్ర విసర్జన చట్టరీత్యా నేరమనీ, మున్సిపల్ చట్టం ప్రకారం రూ. 500 జరిమానా విధిస్తామని పేర్కొన్నారు. ఈ నెల 8, 9వ తేదీల్లో కేంద్ర బృందం పర్యటించనున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రూప్‌సింగ్, చొప్పరి జయశ్రీతోపాటు నగరపాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

'స్వచ్ఛ్ సర్వేక్షన్'పై అవగాహన

'స్వచ్ఛ్ సర్వేక్షన్' కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మేయర్ రవీందర్‌సింగ్, కమిషనర్ శశాంక మున్సిం మైనార్టీలు, చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులకు సర్వేక్షన్‌పై అవగాహన కల్పించారు. పరీక్ష విధానం, కేంద్ర బృందం పరిగణనలోకి తీసుకునే అంశాలు, బృందం పర్యటించి నగరానికి కేటాయించే మార్కులు, తడి, పొడి చెత్త వేరు చేసే విధానం, చెత్త బుట్టల వాడకం, లాభాలు, నష్టాలు, ప్రత్యేక పారిశుధ్య విధానం, పరిసరాల పరిశుభ్రతలాంటి వివిధ అంశాలను వివరించారు. పలు సూచనలు చేశారు.

ఇసుక ఆదాయం వారి జేబుల్లోకే..

- టీఆర్ఎస్‌ను విమర్శించే అర్హత లేదు..
- కాంగ్రెస్ నాయకులపై కార్పొరేటర్ సునీల్‌రావు ఫైర్



మాట్లాడుతున్న కార్పొరేటర్ వై సునీల్‌రావు

టవర్‌సర్కిల్: పదేళ్ల కాంగ్రెస్ పాలనలో ఇసుక ద్వారా ప్రభుత్వానికి వచ్చిన ఆదాయంలో పెద్ద మొత్తం ఆ పార్టీ నాయకుల జేబుల్లోకే వెళ్లిందని టీఆర్ఎస్ కార్పొరేటర్ వై సునీల్‌రావు ఆరోపించారు. డీసీసీ అధ్యక్షుడు కటకం మృత్యుంజయం.. టీఆర్ఎస్ పార్టీ, నాయకులపై చేసిన ఆరోపణలు సరికావన్నారు. స్థానిక ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సునీల్‌రావు మాట్లాడారు. తమ పార్టీ పగ్గాలు చేపట్టాక మూడేళ్ల కాలంలోనే ఇసుక విక్రయాల ద్వారా ప్రభుత్వానికి రూ.1450 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. కాంగ్రెస్ పదేళ్ల పాలనలో కనీసం రూ.100 కోట్ల ఆదాయం కూడా రాలేదనీ, దీనిని బట్టి వేలాది కోట్ల రూపాయలు వారి జేబుల్లోకి వెళ్లిన విషయం ప్రజలకు తెలిసిపోతున్నదన్నారు. ఇసుక రవాణాపై బహిరంగ చర్చకు రావాలని డిమాండ్ చేశారు. తమ ప్రభుత్వం ఇసుక విక్రయాలను పారదర్శకంగా నిర్వహించేందుకు మైనింగ్ శాఖకు అప్పగించిందని గుర్తుచేశారు. టెండర్ల ప్రక్రియ ద్వారా సామాన్యులకు సైతం ఇసుక అందుబాటులో ఉందనే విషయం కాంగ్రెస్ పార్టీ నాయకులకు తెలియకపోవడం శోచనీయమన్నారు. ప్రతి విషయానికి సీఎం కేసీఆర్‌తోపాటు ఆయన కుటుంబ సభ్యులపై ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. మిడ్ మానేరు ప్రాజెక్ట్ నిర్మాణం పేరుతో కాంగ్రెస్ నాయకులు రూ. వందల కోట్లు దండుకొని పనిమాత్రం పూర్తి చేయలేదని ఆరోపించారు. టీఆర్ఎస్ సర్కారు అధికారంలోకి వచ్చాక యుద్ధప్రాతిపదికన నిర్మాణం పూర్తి చేసిందన్నారు. కాంగ్రెస్ నాయకుల కల్లబొల్లి మాటలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరనీ, రాబోయే రోజుల్లో వారికి భంగపాటు తప్పదన్నారు. ఆయన వెంట టీఆర్ఎస్, దాని అనుబంధ సంఘాల నాయకులు కన్నం శ్రీను, చంద్రమౌళి, వినోద్‌కుమార్, ఉపేందర్, లక్ష్మణ్, అనిల్, హరీశ్, మధుసూదన్ పాల్గొన్నారు.

చెత్త బుట్టల పంపిణీ

కమాన్‌చౌరస్తా: నగరంలోని 26వ డివిజన్‌లో కార్పొరేటర్ ఎల్ రూప్ సింగ్ ఆధ్వర్యంలో తడి, పొడి చెత్త వేసేందుకు ఇంటికో రెండు బుట్టల చొప్పున అందజేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ, ఇళ్లలో తయారైన చెత్తను బయటి ప్రదేశాల్లో పడేయకుండా తడి, పొడి చెత్తలుగా వేరు చేసి, బుట్టల్లోనే వేయాలని ఆయన సూచించారు. చెత్తను ఇండ్ల పరిసర ప్రాంతాల్లో పడేయడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. అనంతరం ఆ చెత్తను నగరపాలక సంస్థకు చెందిన రిక్షాలు, ఆటోలకు అందజేయాలని సూచించారు. డివిజన్ అధ్యక్షుడు ఓంకారం రఘురాం, వాసం రవి, ఆర్పీలు సునీత, రమ, అంగన్‌వాడీ టీచర్లు స్వరూప, శ్యామల, బాల్‌రెడ్డి, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



చెత్తబుట్టలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ రూప్‌సింగ్

9న యువ సమ్మేళనం

- వివేకానంద ఉత్సవ సమితి అధ్యక్షుడు ఓదెలు



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఉత్సవ సమితి సభ్యులు

టవర్‌సర్కిల్: నగరంలో ఈ నెల 9న వివేకానంద ఉత్సవ సమితి యూత్ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నామనీ, ఈ సమ్మేళనంలో రామకృష్ణ మఠానికి చెందిన స్థితి కంఠానంద మహరాజ్ పాల్గొని, యువతకు దిశానిర్దేశం చేస్తారని వివేకానంద ఉత్సవ సమితి అధ్యక్షుడు కన్నబోయిన ఓదెలు, కార్యక్రమ బాధ్యుడు కడారు అనంతరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో యువ సమ్మేళనం పోస్టర్‌ను ఆవిష్కరించి, మాట్లాడారు. స్వామి వివేకానంద 156వ జయంతి సందర్భంగా ఈ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన గొప్పవాడు స్వామి వివేకానంద అని పేర్కొన్నారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. నగరంలోని సప్తగిరికాలనీ మాచర్ల గార్డెన్స్‌లో జరిగే ఈ యువ సమ్మేళనంలో అధిక సంఖ్యలో నగరవాసులు పాల్గొని, విజయవంతం చేయాలని కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఉత్సవ సమితి నాయకులు లింగంపల్లి శంకర్, ప్రశాంత్‌రెడ్డి, సుజాతరెడ్డి, హరికుమార్‌గౌడ్, మునీర్, భగవాన్, కల్యాణ్ పాల్గొన్నారు.

నేడు 'గోదారంగనాథస్వామి' కల్యాణం

కమాన్‌చౌరస్తా: నగరంలోని మంకమ్మతోట శ్రీ బాలాజీ కల్యాణ మండపంలో ఆదివారం చాత్తాద శ్రీవైష్ణవ వైదిక సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో 'గోదారంగనాథస్వామి' కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ సాత్వుడి సత్యనారాయణాచార్యులు, పరాంకుశం శ్రీనివాసస్వామి తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో కల్యాణానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆదివారం ఉదయం 11.15 గంటలకు నిర్వహించే కల్యాణ వేడుకల్లో అందరూ పాల్గొని, విజయవంతం చేయాలని వారు కోరారు.

'డ్రైనేజీ పనులు పూర్తిచేయాలి'

కమాన్‌చౌరస్తా: నగరంలోని ఎన్ఎన్ గార్డెన్ నుంచి గోపాల్‌పూర్ చెరువు వరకు అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీ పనులను వెంటనే పూర్తి చేయాలని తెలంగాణ సామాజిక ప్రజాసంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు సుంకరి సంపత్, జీ మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్ కోరారు. శనివారం నగరంలోని 8, 9 వ డివిజన్లలో పర్యటించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులు అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తిచేసేందుకు చొరవ చూపాలన్నారు.

వోపా సమావేశం రేపు

కమాన్‌చౌరస్తా: విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (వోపా) సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 8న నగరంలోని స్వర్ణకారుల భవనంలో ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు ఉప్పుల శ్రీహరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి సభ్యత్వం కలిగిన అందరూ తమ ఆధార్‌కార్డుతో హాజరై, సభను విజయవంతం చేయాలని కోరారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

టవర్‌సర్కిల్: రోడ్డు మరమ్మతు పనుల కారణంగా నగరంలోని పలు కాలనీల్లో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏడీఈ ఆపరేషన్స్ పీ అశోక్ తెలిపారు. 11కేవీ ఐబీ ఏరియా పరిధిలోని సీవీఆర్ఎన్ రోడ్డు, 7 హిల్స్ ఏరియా, ఐబీ చౌరస్తా, పద్మనాయక, సర్కస్‌గ్రౌండ్, మానేరు హోటల్ ఏరియా, గీతాభవన్ ఏరియా, మంకమ్మతోట ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదనీ, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ఆటవస్తువుల పంపిణీ

హౌసింగ్‌బోర్డుకాలనీ: హమారా ఉన్నత్ మార్గ్(హమ్) స్వచ్ఛంద సంస్థ సభ్యుడు వేణుగోపాల్‌శర్మ తన పుట్టిన రోజును పురస్కరించుకొని శనివారం స్థానిక హౌసింగ్‌బోర్డుకాలనీ అంగన్‌వాడీ కేంద్రంలోని పిల్లలకు ఆటవస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హమ్ బాధ్యులు ధనపురీ సాగర్, శ్రీధర్‌రెడ్డి, అనిల్, సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు.

ఆహారపు అలవాట్లపై అవగాహన

హౌసింగ్‌బోర్డుకాలనీ: స్థానిక బోయవాడ శ్రీచైతన్య స్కూల్‌లో శనివారం ఆహారపు అలవాట్లపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దంత వైద్య నిపుణుడు రాజభాస్కర్‌రెడ్డి, పిల్లల వైద్యనిపుణుడు అజయ్‌కుమార్ హాజరై, ప్రారంభించి మాట్లాడారు. ఆరోగ్యం, ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించారు. అనంతరం చిన్నారులు నిర్వహించిన పండ్ల ప్రదర్శన ఆకట్టుకున్నది. ప్రిన్సిపాల్ న్యాలకొండ పద్మజ, ఇన్‌చార్జి ప్రసన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డీఈవోకు వినతి

కలెక్టరేట్: తమకు సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ సర్వశిక్షా అభియాన్ ఎంప్లాయీస్ యూనియన్(జేఏసీ) బాధ్యులు జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లుకు శనివారం వినతిపత్రం ఇచ్చారు. శనివారం పలువురు జేఏసీ నాయకులు డీఈవోను కలిసి, తమ ఇబ్బందులను వివరించారు. పీఏబీ ప్రకారం పెరిగిన వేతనాలు చెల్లించాలనీ, 100 శాతం వేతనాలు పెంచాలనీ, ఉద్యోగుల క్రమబద్ధీకరించాలనీ, మహిళా ఉద్యోగులకు 6 నెలల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలనీ, ఉద్యోగ భద్రత కల్పించాలనే డిమాండ్లపై ఈ నెల 17న దేశవ్యాప్త ఆందోళనలో పాల్గొంటామనే విషయాన్ని పేర్కొన్నారు. ప్రధాన కార్యదర్శి దుర్గం శ్రీనివాస్ ఉన్నారు.

మానకొండూర్
ntnews.com ntkarimnagar.com

మొక్కలు నాటి సంరక్షించాలి

■ శిక్షణ కలెక్టర్ ప్రావీణ్య

తిమ్మాపూర్, నమస్తే తెలంగాణ: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి బాధ్యతగా సంరక్షించాలని శిక్షణ కలెక్టర్ ప్రావీణ్య పిలుపు నిచ్చారు. మండలంలో హరితహారంలో భాగంగా గతంలో నాటిన మొక్కలు ఎండిపోయిన చోట శిక్షణ కలెక్టర్ ఆధ్వ ర్యంలో 20 గ్రామాల్లో గ్రామానికి 500 చొప్పున పది వేల మొక్కలు నాటే కార్యక్రమాన్ని శని వారం ఆమె ప్రారంభించారు. ఇందులో భాగంగా నల్లగొండ, నుస్తులాపూర్, ఎల్ఎండీ జడ్పీ ఉన్నత పాఠశాల, అల్గునూర్‌లోని సీఈ ఈలో ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి విద్యార్థి 5 మొక్కలు నాటి, వాటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాల న్నారు. గ్రామాల్లో హరితహారం మొక్కల సంర క్షణతోపాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీఓ పవన్‌కుమార్, మండల విద్యాధికారి చీటి లక్ష్మణ్‌రావు, ఏపీఓ రాధ, సర్పంచులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, చిందం కిష్టయ్య, ఎంపీటీసీలు సింగిరెడ్డి స్వామి రెడ్డి, దన్నమనేని శోభ, నాయకులు మాతంగి లక్ష్మణ్, దన్నమనేని సురేందర్‌రావు, సిల్ల పర్శరా ములు, వార్డు సభ్యులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కార్య దర్శులు బాల్‌రెడ్డి, రఫీ, శ్రీనివాస్, ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత స్థాయికి ఎదగాలి

తిమ్మాపూర్: విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని శిక్షణ కలెక్టర్ ప్రావీణ్య పిలుపు నిచ్చారు. మండలం లోని అల్గునూర్ శివారులో గల స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీని శనివారం ఆమె సందర్శించారు. ఈసందర్భంగా పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. ప్రణాళిక ప్రకారం చదువుతూ ముందుకు సాగాలన్నారు. నిత్యం దిన పత్రికలు చదవాలనీ, చదివిన కొద్ది గంటలైనా శ్రద్ధ పెట్టా లని సూచించారు. సివిల్ సర్వీస్‌కు ఏదైనా డిగ్రీ ఉంటే అర్హులన్నారు. అనుత్తీర్ణులైనా నిరుత్సాహ పడకుండా ముందుకు సాగాలన్నారు. విద్యార్థు లకు ఇతర రాష్ర్టాల్లో అవకాశం వస్తే అక్కడికి వెళ్లి చదువుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు. ఎంపీడీఓ పవన్‌కుమార్, ఏపీఓ రాధ, సర్పంచ్ చిందం కిష్టయ్య, ఎంపీటీసీ సింగిరెడ్డి స్వామిరెడ్డి, ప్రిన్సిపాల్ సమ్మయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నుస్తులాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటుతున్న శిక్షణ కలెక్టర్ ప్రావీణ్య

ఏసీపీ విచారణ



విచారణ జరుపుతున్న ఏసీపీ ఉషారాణి

చిగురుమామిడి: మండలంలోని సుందర గిరి గ్రామానికి చెందిన పత్తెం రమేశ్‌తో పాటు అతని తండ్రి రాజయ్యపై ఎస్సీ, ఎస్టీ అట్రా సిటీ కేసు నమోదు కాగా శనివారం ఉషారాణి విచారణ జరిపారు. బాధితుడితో పాటు గ్రామ స్తులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

చిగురుమామిడి: హుస్నాబాద్ డిపో నుంచి మడద, బొమ్మనపల్లి, రేకొండ, చిగురుమా మిడి మీదుగా ఆర్టీసీ అధికారులు బస్సు నడు పుతున్నట్లు ఆయా గ్రామాల సర్పంచులు తాడ సుగుణ, మామిడి అంజయ్య, గీకురు రవీందర్ తెలిపారు. బస్సు సౌకర్యాన్ని ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవా లని కోరారు. బస్సు సౌకర్యం కల్పించడంపై టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రామోజు కృష్ణ మాచారి, కార్మిక విభాగం మండల అధ్యక్షుడు కేతిరెడ్డి కొండాల్‌రెడ్డి, నల్లా రాజేందర్‌రెడ్డి, చాడ శ్రీధర్‌రెడ్డి, చాడ మహిపాల్‌రెడ్డి, మెర రాజేశం, వల్లెపు సంపత్, చాడ వేణు, పిట్టల రజనీకాంత్ హర్షం వ్యక్తం చేశారు.

పూడికతీత పనుల పరిశీలన

గన్నేరువరం: మండల కేంద్రంలోని బర్రెం కల కుంటలో జరుగుతున్న పూడికతీత పను లను ఎంపీటీసీ కాంతాల విక్రంరెడ్డి, గిద్దవార్ గడ్డం శంకర్ శనివారం పరిశీలించారు. కుంట పక్కనే ఉన్న అంజయ్య అనే రైతు తన పట్టా భూమిలో మట్టి తీస్తున్నారని పనులు అడ్డుకు న్నారు. దీంతో ఎంపీటీసీ విక్రంరెడ్డి, గిద్దవార్ గడ్డం శంకర్ వెళ్లి రైతుకు తన భూమి హద్దులు చూపించారు. అనంతరం పనులు యథావి ధిగా జరిగాయి. వారి వెంట ఇన్‌చార్జి వీఆర్వో రాణి, వీఆర్ఏ కూన రవి, రైతులు ఉన్నారు.

10న మండల సమావేశం

మానకొండూర్: మండల పరిషత్ కార్యాల యంలో ఈనెల 10న ఎంపీపీ మాతంగి లింగయ్య ఆదేశాల మేరకు అత్యవసర సర్వ సభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కె.వెంకట్రామ్‌రెడ్డి తెలిపారు. సభ్యులు, అధి కారులు హాజరు కావాలని కోరారు.

ఏఎస్ఐ బాధ్యతల స్వీకరణ

శంకరపట్నం: కేశవపట్నం పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా ఎండీ అమ్జద్‌అలీ శనివారం బాధ్య తలు చేపట్టారు. ఈయన ఇంతకు ముందు కరీంనగర్ మహిళా పోలీస్ స్టేషన్‌లో పని చేశారు. అమ్జద్ అలీ గతంలో ఇక్కడ ఏఎస్ ఐగా పని చేసిన లియాఖత్ అలీకి సోదరుడు.

వేలం పాట

శంకరపట్నం: కేశవపట్నంలో ఈనెల 31 నుంచి ఫిబ్రవరి 3వ తేదీ వరకు నిర్వహించే శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతరలో దుకాణాల ఏర్పాటుకు శనివారం ఉదయం గ్రామ పంచా యతీ కార్యాలయంలో వేలం పాట నిర్వహిం చారు. తలనీలాల కోసం రూ. 47,500, బెల్లం విక్రయ దుకాణం 25,700, కొబ్బరి కాయల విక్రయానికి రూ. 17100 ఆదాయం వచ్చినట్లు ఈఓ శ్రీనివాస్ తెలిపారు.



నృత్యం చేస్తున్న విద్యార్థులు



ప్రతిభ చూపిన విద్యార్థికి బహుమతి అందజేస్తున్న కళాశాల చైర్మన్ లక్ష్మారెడ్డి

ఉల్లాసంగా.. ఉత్సాహంగా

- అలరించిన స్వాగతోత్సవం
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

తిమ్మాపూర్ రూరల్: జీవితంలో కృషిని నమ్ము కున్న వారికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని శ్రీ చైతన్య కళాశాలల చైర్మన్ ముద్దసాని లక్ష్మారెడ్డి అన్నారు. ఎల్ఎండీ కాలనీలోని శ్రీ చైతన్య ఇంజి నీరింగ్ కళాశాలలో శనివారం ఎలక్ట్రానిక్స్, మెకా నికల్ విభాగం విద్యార్థులు వేర్వేరుగా క్వాంటం-2018, గైరేషన్-2018 పేరిట స్వాగతోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. డైరెక్టర్ డాక్టర్ బుర్ర మధుసూదన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఘంటా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యా ర్థులు మేధోసంపత్తిని పెంచుకోవడంతో సమా జంలో గౌరవం పెరుగుతుందన్నారు. తల్లిదం డ్రులు పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా కుటుంబ గౌరవం పెరిగే స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు చేసిన నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. హెచ్ఓడీలు సీతారం, శశి కాంత్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్కండ్లలో గ్రామసభ

శంకరపట్నం: మండలంలోని అర్కండ్లలో శని వారం గ్రామసభ నిర్వహించారు. ఇన్‌చార్జి పంచా యతీ కార్యదర్శి రాజు గత 3 నెలల ఆదాయ, వ్యయాలను చదివి వినిపించారు. తాగునీరు, శ్మశాన వాటిక, ఐఎస్ఎల్ పెండింగ్ బిల్లులు, తది తర అంశాలపై చర్చించారు. సర్పంచ్ యాంసూరి సారమ్మ, ఉప సర్పంచ్ చెర్ల శ్రీనివాస్, వార్డు సభ్యులు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, అంగన్ వాడీ టీచర్లు, వీసీఓలు, తదితరులు పాల్గొన్నారు.

'భవనాలు నిర్మించాలి'

గన్నేరువరం: మండల కేంద్రంలో రెవెన్యూ, వ్యవసాయ కార్యాలయం, ఎమ్మార్సీ, ప్రభుత్వ దవాఖాన అద్దె భవనాల్లో నిర్వహిస్తుండడంతో సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నగునూరి శంకర్, నాయకులు మీసం రాములు, బుర్ర సత్య నారాయణగౌడ్, మునిగంటి సత్తయ్య, జాలి శ్రీని వాస్‌రెడ్డి, రాజు, బోయిని మల్లయ్య, కరుణాకర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. త్వరగా స్థలం సేకరించి సొంత భవనాలు నిర్మిం చాలని ప్రభుత్వాన్ని కోరారు.

తహసీల్దార్‌కు వినతి

శంకరపట్నం: తమ పట్టా భూమిలో శ్మశాన వాటిక నిర్మించవద్దని కోరుతూ కన్నాపూర్ గ్రామా నికి చెందిన దేవునూరి ఏసయ్య కుటుంబం శని వారం తహసీల్దార్ రాజేశ్వరికి వినతిపత్రం అంద జేశారు. గత కొన్నేళ్ల క్రితం తమకు ప్రభుత్వం జీవ నోపాధి కోసం ఇచ్చిన భూమిలో ప్రస్తుతం శ్మశాన వాటిక నిర్మించడానికి ప్రజాప్రతినిధులు, అధికా రులు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్టు చెప్పారు. ప్రస్తుతం 10 గుంటల స్థలాన్ని చదును కూడా చేస్తున్నారని ఆరోపించారు. తమకు ప్రభుత్వం ఇచ్చిన భూమిలో శ్మశాన వాటిక నిర్మించడాన్ని విరమించుకోవాలని కోరారు. ఈవిషయమై తహ సీల్దార్ రాజేశ్వరిని వివరణ కోరగా స్థలం ఏసయ్య పేరిట ఉన్నా పూర్వం నుంచి దానిని సాగు చేయ లేదని తెలిపారు. ప్రస్తుతం ఆ కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారనీ, ఇప్పటికే గ్రామ స్తులు ఆ స్థలాన్ని శ్మశాన వాటిక కోసం ఉపయోగి స్తున్నారని తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో దేవునూరి రాజయ్య, దేవునూరి పర్శరాములు, దేవునూరి ఎల్లయ్య, దేవునూరి మల్లయ్య, తదిత రులున్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న దళితులు

రికార్డులు నిర్వహించాలి

గన్నేరువరం: మండల కేంద్రంలో లక్ష్మీనర్సిం హస్వామి మండల సమాఖ్య ఆధ్వర్యంలో శని వారం సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతి థిగా ఐకేపీ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటరమణ హాజరై మాట్లాడారు. సంఘం సభ్యులు రికార్డులు సక్రమంగా నిర్వహించాలన్నారు. అర్హులను సంఘంలో చేర్పించాలని అధ్యక్షులకు, వీఓలకు సూచించారు. అర్హత గల అన్ని సంఘాలకు బ్యాంక్‌ల ద్వారా రుణాలు ఇప్పించాలన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం లింగం గౌడ్, రాజేశం, సీసీలు యాదయ్య, వసంత, మండల సమాఖ్య అధ్యక్షురాలు, తదిత రులు పాల్గొన్నారు.



సంఘ సభ్యులతో మాట్లాడుతున్న వెంకటరమణ

నేరాల నియంత్రణకు కృషి చేయాలి

చిగురుమామిడి: నేరాల నియం త్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయా లని కరీంనగర్ రూరల్ ఏసీపీ ఉషారాణి పిలుపు నిచ్చారు. మండలంలోని సుందరగిరిలో శని వారం ఆమె విలేకరులతో మాట్లా డారు. యువత సన్మార్గంలో నడిచి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచిం చారు. యువతులు ప్రేమ పేరుతో జీవితాలను నాశనం చేసుకోవద్ద న్నారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే కేసు నమోదు చేస్తామని హెచ్చరిం చారు. నేరాల నియంత్రణకు గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవా లని గ్రామస్తులను కోరారు. పలు గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామస్తులు స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయమన్నారు. అపరిచిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.



ఆలయంలో పూజలు చేస్తున్న ఏసీపీ

వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను పెంపొందించు కోవాలని కరీంనగర్ రూరల్ ఏసీపీ ఉషారాణి పిలుపు నిచ్చారు. సుందరగిరిలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఆమె పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టత గురించి చైర్మన్ జంగ రమణారెడ్డి, క్లర్క్ భూట్ల కవితను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆలయ చైర్మన్, సిబ్బంది ఏసీపీకి తీర్థ ప్రసాదం అందజేసి స్వామి వారి చిత్రపటం, శాలువాతో సత్కరించారు. ఆమె వెంట ఎంపీపీ తాడూరి కిష్టయ్య, సర్పంచ్ వెంక టస్వామి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రామోజు కృష్ణమాచారి, పాలకవర్గ సభ్యులు చిట్టంపల్లి శ్రీనివాస్, సంపత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సర్వర్‌పాషా, ఉప సర్పంచ్ జీల సంపత్, టీఆర్ఎస్ నాయకులు మంకు శ్రీనివాస్‌రెడ్డి, మావురాజు రాజు, ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, తదితరులున్నారు.

Endowment policy

- It runs only for a limited period or up to a particular is the policy money becomes due at the end of the period ossified in the policy any case however the accused dies before the specified time the policy money is paid at the time of death the Premium have to be paid till the date of maturity the timer time when the policy becomes payable this type of life policy convince the advantages of investment for old age with that of protection for the accused family in the event of his premature death under pure endowment policy the policy money becomes payable only if I should services the endowment terms if he died before the endowment I'm nothing is payable.

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

What are the merits of road transport?





K. NARESH GOUD
COMMERCE
Sr. FACULTY
HYDERABAD
9542564256

INTER SPECIAL
Sr. COMMERCE

Powers and functions of IRDA

1. Protection of interest of policyholders in matters concerning assigning a policy nomination by policyholders insurable interest settlement of Insurance claim surrender value of policy and other terms and conditions of contract of insurance.
2. Specifying the request qualifications and practical training for insurance intermediate or agents.
3. Specifying the code of conduct for surveyors and loss assessors.
4. Promoting efficient in the conduct of insurance business.

- **From the following recipes and payments accounts prepare income and expenditure account of a sports club Naziabad.**

RECEIPTS AND PAYMENTS A/C

RECEIPTS	AMT	PAYMENTS	AMT
To Subscriptions	15000	By Land	10000
To Donations	50000	By Building	40000
To Legacies	10000	By Furniture	10000
To Entrance Fee	5000	By Sports material	5000
To Life membership fee	3000	By Sports expenditure	6000
To Sports income	17000	By General expenses and maintenance	4000
To Sundries	5000	By Balance c/d	28000
To Sale of old newspapers	500		
	105000		105000

Additional information:

1. Capitalize 50% of the donations, legacies, entrance fee and life membership fee.
2. Subscriptions still outstanding amount to 5000.
3. Depreciate sports material by 10%.

Income and expenditure a/c

Expenditure	AMT	income	AMT
To General expenses	1000	By Subscriptions	20000
	6000	(15000+5000)	25000
To Sports expenditure	4000	By Donations 50%	5000
To Ground expenses and maintenance	500	To Legacies 50%	1500
			2500
To Sports material depreciation	63500	To Life membership fee50%	17000
5000X10/100		To Entrance fee 50%	5000
To Surplus		By Sports income	500
		By Sundries	
	76500	By Sale of old newspapers	76500

5. Promoting and regulating professional organisations connected with the insurance free insurance business leveling fee and other charges for carrying out the purposes of IRDA Act.
6. Calling for information from undertaking inspection of conducting enquiries and litigations including audit of Insurers, insurance intermediates and other organisations connected with the insurance business.
7. Regulating investment of funds by insurance companies regulating maintenance of margin of solvency.
8. Adjudication of disputes between insurers and intermediaries or insurance intermediaries.
9. Supervising The functioning of the trash advisory committee.
10. Exercising search other powers as may be prescribed.

- **What are the merits and demerits of road transport?**
  This is the ancient form of transport event today it remains the commonest form of transport

Merits

1. **Cheapness**
   - All forms of animal driven and man and motor driven transport are cheaper compared to the other forms on account of less maintenance expenses of the way the lying and maintenance expenses roads are the responsibility of the state.
2. **Safety**
   - Damage due to the handling of goods to lessen this form of transport.
3. **Flexibility**
   - Disadvantages could be climate only by road transport it may go near to near place of loading and delivery the goods at the place of use that to do services is one of the most attractive feature of road transport.

Demerits

1. **Irregular operation**
   - Most of the transporting System Operating on road or not coordinated therefore they play according to their convenience.
2. **Limited carrying capacity**
   - Limited load carrying capacity is one of the drawbacks of road transport there is a limit beyond which they cannot carry.
3. **Slow speed**
   - Speech is an Essential elements in marketing of goods and services especially in the present day comparative market the rule of first come first succeed applies.
4. **Rates**
   - The rate structure is obtained oscillating in character hence it creates problems for companies that consider permanency of physical distribution cost a Prestige.

Mixed policy

- It is also known as time and voyage policy is Dev sheets to ensure the object matter on a particular voyage for a specific period of time is it may be insured for you voyage between Chennai to Tokyo for a period of 6 months under a mixed policy.

- **From the following recipes and payments accounts prepare income and expenditure account of a Sri kala nilayam medak as on 31/03/2015**

RECEIPTS AND PAYMENTS A/C

RECEIPTS	AMT	PAYMENTS	AMT
To Subscriptions	4000	By Salaries	3000
To Entertainment receipts	2080	By Entertainment expenses	1600
To Sale of old furniture (Book value : 200)	120	By General expenses	600
To Donations	3000	By Investments	2000
		By Printing	1400
		By Furniture	600
		By Balance c/d	600
	9800		9800

Additional information:

1. Outstanding salaries 500.
2. Subscriptions still outstanding amount to 500.
3. Depreciate Furniture by 10%.

Income and expenditure a/c

Expenditure	amt	income	amt
To Salaries (3000+500)	3500	By Subscriptions (4000+1000)	5000
To Entertainment expenses	1600		2080
		By Entertainment receipts	160
To General expenses	600	By Deficit	
To printing	1400		
To DEP on furniture (600X10/100)	60		
To loss of old furniture sold(200-120)	80		
	7240		7240

49. ప్రపంచ మానవాభివృద్ధి సూచీలో చివరి స్థానంలో ఉన్న దేశం?
1) సియెర్రాలియోన్ 2) లిబియా
3) ఇథియోపియా 4) సూడాన్

50. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ఎన్నో అంతర్జాతీయ సమావేశం నిర్వహించనున్నారు?
1) 40 2) 42 3) 43 4) 48

51. వరల్డ్ బుక్‌ఫెయిర్ జనవరి 6 నుంచి 14 వరకు ఏ నగరంలో జరుగుతున్నది?
1) హైదరాబాద్ 2) కోల్‌కతా 3) న్యూఢిల్లీ 4) పాట్నా

52. దేశంలో పౌష్టికాహారలోపాన్ని నియంత్రించేందుకు జాతీయ పౌష్టికాహార మిషన్ (ఎన్ఎన్ఎం)ను ఏర్పాటుచేయాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించి మూడేండ్లకు రూ. 9046.17 కోట్లు కేటాయించింది. అయితే ఎన్ఎన్ఎం ఏర్పాటు నిర్ణయాన్ని కేంద్రం ఎప్పుడు తీసుకుంది?
1) 2017, డిసెంబర్ 1 2) 2017, నవంబర్ 1
3) 2017, సెప్టెంబర్ 1 4) 2017, అక్టోబర్ 1

53. 2022లో 39వ జాతీయ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వనున్న రాష్ట్రం?
1) పశ్చిమబెంగాల్ 2) కేరళ 3) బీహార్ 4) మేఘాలయ

54. నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ ముసాయిదాను విడుదల చేసిన రాష్ట్రం?
1) అరుణాచల్‌ప్రదేశ్ 2) అసోం
3) హిమాచల్‌ప్రదేశ్ 4) బీహార్

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

రామాయణాన్ని ఉర్దూలోకి అనువదించినవారు?

కరెంట్ అఫైర్స్ & జీకే

వేముల సైదులు
జీకే & కరెంట్ అఫైర్స్ నిపుణులు
ఆర్‌సీ రెడ్డి స్టడీ సర్కిల్
హైదరాబాద్



1. రాష్ట్ర ఆర్థిక సంఘం తొలి చైర్మన్?
1) నిరంజన్‌రెడ్డి 2) రాజేశంగౌడ్
3) ఎం చెన్నయ్య 4) శ్రీనివాస్

2. 84వ రంజీ ట్రోఫీ విజేత విదర్భ, రన్నరప్ ఢిల్లీ. అయితే ఢిల్లీ జట్టు ఎన్నిసార్లు రంజీ ట్రోఫీ విజేతగా నిలిచింది?
1) ఆరు 2) 7 3) 8 4) 9

3. కింది వాటిలో 1934-35 మధ్య ఏ టోర్నీ ప్రారంభమైంది?
1) సంతోష్ 2) రంజీ
3) విజయ్‌హజారే 4) దులీప్

4. సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో 2018, జనవరి 1 నుంచి వ్యాట్ అమలులోకి వచ్చింది. మన దేశంలోని హర్యానా రాష్ట్రంలో వ్యాట్ ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?
1) 2003 2) 2004 3) 2005 4) 2006

5. స్వచ్ఛ భారత్ మిషన్ బహిరంగ మల విసర్జన రహిత నగరంగా హైదరాబాద్‌ను ప్రకటించింది. గతంలో ఈ హోదా ఏయే నగరాలకు దక్కింది?
1) విశాఖపట్నం, ముంబై 2) ముంబై, చెన్నై
3) చెన్నై, కోల్‌కతా 4) ఢిల్లీ, కోల్‌కతా

6. ప్రముఖ గాయని రాధా విశ్వనాథన్ 2018, జనవరి 3న ఏ నగరంలో మృతిచెందారు?
1) బెంగళూరు 2) చెన్నై
3) హైదరాబాద్ 4) కోల్‌కతా

7. 35 ఏండ్ల తర్వాత సౌదీ అరేబియాలో ఏ సినిమా విడుదల కానున్నది?
1) రోబో 2.0 2) రోబో
3) పద్మావతీ 4) న్యూటన్



8. ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా ఎర్రోళ్ల శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ కమిషన్‌లో సభ్యులు కాని వారు?
1) బీ విద్యాసాగర్ 2) కే నీలాదేవి
3) రాంపాల్‌నాయక్ 4) పైడి నర్సింహ

9. భారత విదేశాంగ శాఖ కార్యదర్శిగా విజయ్ కేశవ్ గోఖలే ఎంపికయ్యారు. గతంలో ఆయన ఏ దేశంలో భారత రాయబారిగా పనిచేశారు?
1) హాంకాంగ్ 2) చైనా
3) జర్మనీ 4) జపాన్

10. భారత్, చైనాల మధ్య 'డోక్లామ్' వివాదం ఎన్ని రోజుల పాటు కొనసాగింది?
1) 55 2) 56 3) 57 4) 58

11. కింది వాటిలో 2018, ఫిబ్రవరి 14 నుంచి 19 వరకు ఏ సదస్సు జరుగనున్నది?
1) ఐటీ కాంగ్రెస్ 2) బయో ఏషియన్
3) ఖనిజ సంపద 4) పర్యావరణం

12. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏ రోజు నుంచి సరఫరా చేస్తున్నది?
1) 2018, జనవరి 1 2) 2018, జనవరి 2
3) 2018, జనవరి 3 4) 2018, జనవరి 4



13. కింది వాటిలో భీమా కోరెగావ్ అల్లర్లతో సంబంధం ఉన్న రాష్ట్రం?
1) మహారాష్ట్ర 2) ఉత్తరప్రదేశ్
3) మధ్యప్రదేశ్ 4) రాజస్థాన్

14. భరిపా బహుజన్ మహాసంఘ్ ర్యాలీ కారణంగా కింది వాటిలో ఏ రాష్ట్రంలో అల్లర్లు జరిగాయి?
1) మహారాష్ట్ర 2) కర్ణాటక
3) ఉత్తరప్రదేశ్ 4) తమిళనాడు

15. కింది వాటిలో దేశంలో అత్యంత వేగంగా (గంటకు 160 కి.మీ.) నడిచే రైలు ఏది?
1) గతిమాన్ ఎక్స్‌ప్రెస్ 2) తేజస్ ఎక్స్‌ప్రెస్
3) శతాబ్ది ఎక్స్‌ప్రెస్ 4) బంధన్ ఎక్స్‌ప్రెస్

16. కింది వాటిలో కోల్‌కతా- ఢాకా మధ్య నడిచే రైలు ఏది?
1) శతాబ్ది ఎక్స్‌ప్రెస్ 2) బంధన్ ఎక్స్‌ప్రెస్
3) మాతృభూమి 4) కర్మభూమి

17. పీఎస్ఎల్వీ సీ-40 రాకెట్ ద్వారా ఎన్ని ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపించనున్నారు?
1) 21 2) 31 3) 41 4) 28

18. 105వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ ఏ రాష్ట్రంలో నిర్వహించనున్నారు?
1) కర్ణాటక 2) తమిళనాడు
3) తెలంగాణ 4) మణిపూర్

19. అమెరికా బయట గూగుల్ ఎక్స్‌ప్రెస్ తొలి కేంద్రం ఎక్కడ ప్రారంభించనున్నారు?
1) హైదరాబాద్ 2) విశాఖపట్నం
3) బెంగళూరు 4) మైసూరు

20. సర్కారు దవాఖానలో జన్మించే ఆడపిల్లల సంరక్షణ కోసం 'అదృష్టలక్ష్మి' కార్యక్రమాన్ని ఏ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 1న ప్రారంభించింది?
1) తెలంగాణ 2) ఆంధ్రప్రదేశ్
3) కర్ణాటక 4) తమిళనాడు

21. బొగ్గు కుంభకోణం కేసులో తాత్కాలిక బెయిల్ పొందిన మధుకోడా ఏ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారు?
1) తమిళనాడు 2) ఉత్తరప్రదేశ్
3) జార్ఖండ్ 4) ఛత్తీస్‌గఢ్

22. కింది వారిలో రాష్ట్ర ఆర్థిక సంఘం కార్యదర్శి?
1) సురేష్ చందా 2) అరవింద్‌కుమార్
3) ఒమర్ జలీల్ 4) దానకిశోర్

23. యునిసెఫ్ ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా జనవరి 1న ఎంత మంది శిశువులు జన్మించారు?
1) 3.86 లక్షలు 2) 2.86 లక్షలు
3) 2.70 లక్షలు 4) 2.45 లక్షలు

24. కింది వాటిలో ఏ సంస్థ రాయబారి అడ్రయ్ అజావులా?
1) యునిసెఫ్ 2) యునెస్కో
3) యూఎన్‌డీపీ 4) డబ్ల్యూహెచ్‌వో

25. కింది ఏ సంస్థకు 1965లో నోబెల్ బహుమతి లభించింది?
1) యునిసెఫ్ 2) యునెస్కో
3) యూఎన్‌డీపీ 4) డబ్ల్యూహెచ్‌వో

26. ప్రపంచంలోనే అత్యంత రద్దీ గల ఎయిర్‌పోర్టు?
1) జాన్ ఎఫ్ కెన్నడీ ఎయిర్‌పోర్టు
2) ఇందిరాగాంధీ ఎయిర్‌పోర్టు
3) రాజీవ్‌గాంధీ ఎయిర్‌పోర్టు
4) షార్జా ఎయిర్‌పోర్టు

27. క్రికెట్ మ్యాచ్‌ను ఒకేసారి 50 వేల మంది ప్రేక్షకులు వీక్షించే సామర్థ్యం ఉన్న స్టేడియం ఏది?
1) వడోదర 2) దుబాయ్
3) షార్జా 4) వాంఖడే

28. రాష్ట్ర ప్రభుత్వం ఏ జాతరను జాతీయ జాతరగా గుర్తించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది?
1) నాగోబా 2) మేడారం
3) గొల్లగట్టు 4) ఏడుపాయలు

29. చంద్రుడి ఉపరితలంపైకి ఏ దేశం రోవర్‌ను పంపనున్నది?
1) అమెరికా 2) జపాన్
3) జర్మనీ 4) చైనా

30. కేంద్ర ప్రెస్ అకాడమీ చైర్మన్?
1) ఆర్కే మాథుర్ 2) చంద్రకుమార్ మురళీప్రసాద్
3) విశ్వాస్‌కుమార్ 4) అరవింద్‌కుమార్

31. కింది వాటిలో ఏ రెండు దేశాలు 70 ఏండ్ల స్వాతంత్ర్య వేడుకలు జరుపుకోనున్నాయి?
1) దక్షిణకొరియా, ఉత్తరకొరియా
2) ఉత్తర వియత్నాం, దక్షిణ వియత్నాం
3) నమీబియా, అంగోలా
4) జపాన్, దక్షిణకొరియా


32. 2018లో 23వ వింటర్ ఒలింపిక్స్‌ను ప్యాంగ్‌చాంగ్ పట్టణంలో నిర్వహించనున్నారు. ఇందులో మొత్తం క్రీడాంశాలు ఎన్ని?
1) ఆరు 2) ఏడు 3) ఎనిమిది 4) తొమ్మిది

33. కింది వాటిలో కోకాపేటలో ఏ సామాజికవర్గానికి ప్రత్యేక భవన నిర్మాణం కోసం సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు?
1) గొల్లకురుమ 2) గౌడ
3) బ్రాహ్మణ 4) పద్మశాలి

34. బేటీ బచావో బేటీ పడావో రాష్ట్ర ప్రచారకర్తగా ఎవరు నియమితులయ్యారు?
1) సమంత 2) రకుల్‌ప్రీత్‌సింగ్
3) సానియామీర్జా 4) మిథాలీరాజ్

35. నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లిలో ఏ సంస్థ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది?
1) రైల్వేజోన్ 2) సైనిక్ స్కూల్
3) ఎయిర్‌పోర్టు 4) సాంస్కృతిక పరిషత్

36. రామాయణాన్ని ఉర్దూలోకి అనువదించిన అన్వర్ జలాల్‌పూర్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
1) మధ్యప్రదేశ్ 2) తమిళనాడు
3) ఉత్తరప్రదేశ్ 4) రాజస్థాన్



37. కింది వాటిలో సాహిత్యరంగంతో సంబంధం లేని బహుమతి?
1) వ్యాస్ సమ్మాన్ 2) కబీర్ సమ్మాన్
3) కాళిదాసు సమ్మాన్ 4) సుధాకర్ సమ్మాన్

38. కింది వారిలో 2017కు వైద్యరంగంలో నోబెల్ బహుమతి గ్రహీతలతో సంబంధం లేనివారు?
1) జఫ్రిన్ సి ఆల్
2) మైఖేల్ డబ్ల్యూ యంగ్
3) మైఖేల్ రోష్ బాస్ 4) మైఖేల్ బరోస్

39. 2018 ఏప్రిల్ 5 - మే 4 వరకు ఆస్ట్రేలియాలో 21వ కామన్‌వెల్త్ క్రీడలు జరుగనున్నాయి. ఈ టోర్నీలో మొత్తం క్రీడాంశాలు?
1) 19 2) 18 3) 20 4) 21

40. కింది వాటిలో ఏ రాష్ట్ర శాసనసభలో సభ్యుల సంఖ్య 60 కాదు?
1) అరుణాచల్‌ప్రదేశ్ 2) త్రిపుర
3) నాగాలాండ్ 4) గోవా

41. సమాచార హక్కు చట్టం రాష్ట్ర ప్రధాన కమిషనర్ డాక్టర్ రాజా సదారాం ఏ జిల్లాకు చెందినవారు?
1) మహబూబ్‌నగర్ 2) జనగామ
3) వరంగల్ 4) భువనగిరి

42. మిస్ వరల్డ్ కిరీటం ఎన్నేండ్ల తర్వాత 2017లో భారత్‌ను వరించింది?
1) 16 2) 17 3) 18 4) 19

43. మానేరు డ్యాం ప్రాజెక్టు ఏ జిల్లాలో ఉన్నది?
1) పెద్దపల్లి 2) కరీంనగర్
3) జగిత్యాల 4) సిరిసిల్ల

44. ప్రపంచంలో తొలిసారి గూడ్స్ సర్వీస్ ట్యాక్స్(జీఎస్టీ)ని అమలు చేసిన దేశం?
1) జపాన్ 2) జర్మనీ
3) ఫ్రాన్స్ 4) అమెరికా

45. ఏ దేశ అంతరిక్ష పరిశోధన సంస్థ ఏర్పడి 60 ఏండ్లు పూర్తికావస్తున్నాయి?
1) అమెరికా 2) జపాన్
3) ఫ్రాన్స్ 4) యురోపియన్ యూనియన్

46. ట్రిపుల్ తలాక్ బిల్లుకు లోక్‌సభ ఏ తేదీన ఆమోదం తెలిపింది?
1) డిసెంబర్ 28 2) డిసెంబర్ 30
3) డిసెంబర్ 29 4) డిసెంబర్ 27

47. కింది వాటిలో జర్మనీతో సంబంధం లేని సంస్థ?
1) వోక్స్ వ్యాగన్ 2) ఫోర్డ్
3) హీరో 4) టయోటా

48. కేంద్ర ప్రభుత్వంలో క్యాబినెట్ మంత్రుల సంఖ్య?
1) 76 2) 86 3) 73 4) 78

సమాధానాలు

1-2,	2-2,	3-2,	4-1,	5-1,	6-1,
7-2,	8-4,	9-4,	10-4,	11-3,	12-1,
13-1,	14-1,	15-1,	16-2,	17-2,	18-4,
19-2,	20-3,	21-3,	22-1,	23-1,	24-2,
25-3,	26-4,	27-2,	28-2,	29-4,	30-2,
31-1,	32-2,	33-1,	34-2,	35-3,	36-3,
37-4,	38-4,	39-2,	40-4,	41-3,	42-2,
43-2,	44-3,	45-1,	46-1,	47-4,	48-1,
49-1,	50-4.	51-3	52-1	53-4	54-2

నమస్తే తెలంగాణ సండే క్లాసిఫైడ్స్

WANTED / HEALTH CARE / REAL ESTATE / TO-LET / BUSINESS OFFER / EDUCATION / CLASSIFIED

WANTED

★మా పుల్లెల హాస్పిటల్‌లో పనిచేయుటకు అనుభవం గల Marketing Boys (Degree &Two Wheelar) రిసెప్షనిస్ట్ (Female,Degree & కంప్యూటర్ నాలెడ్జ్) అనుభవం గల ల్యాబ్ టెక్నీషియన్ (MLT) స్వయంగా సంప్రదించండి: సుభాష్‌నగర్ , కరీంనగర్.
NTK-191487

★ఆరోగ్యం మరియు ఆదాయం కావాలనుకొనే వారికి నేచురల్ & కెమికల్ ఫ్రీ అలొవెర (కలబంద) ప్రొడక్ట్స్ కంపెనీలో డిస్ట్రిబ్యూటర్‌గా గొప్ప అవకాశం. (నో ఇన్‌వెస్ట్‌మెంట్) Ph: 9010680555.
NT-197081

★సొంత కంప్యూటర్ గల వారికి గొప్ప అవకాశం. ఇంటి దగ్గరే వుంటూ Vehicle Insu., form filling (Part/Full time) Work చేస్తూ నె।। 9000 నుండి 19000/- వరకు సంపాదన. Cont: Prime Tech. 9502174920.
NT-195244

★KCR Jana Chitfund Pvt. Limited, Hyderabad మా కొత్త బ్రాంచ్‌లు మెయింటెన్ చేయడానికి బ్రాంచ్ మేనేజర్లు, చిట్, రియల్ ఎస్టేట్ ఏజెంట్లు కావాలి. Ph: 9000919675.
NT-195426

★ఫైనాన్స్ కంపెనీలలో సీనియర్/జూనియర్ అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, సూపర్‌వైజర్స్, డేటా ఎంట్రీ, కలక్షన్ బాయ్స్ కావలెను. జీతం: 17,500/- to 24000/- రూం+భోజనం ఫ్రీ, Q:10th to Degree, బైక్ సౌకర్యం, M/F కావలెను. ఫోన్:7901537201, 7901537128.
NLG-10622

అర్జెంటుగా కావలెను

★మీ జిల్లాలలో మాకు ఉన్న కంపెనీలలో పని చేయుటకు సూ।।వైజర్స్, హెల్పర్స్, ప్యాకింగ్ బాయ్స్, టీం లీడర్స్, Q: 5th నుండి 10th, ITI, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, స్త్రీ/పు, జీ: 18K to 24K, రూం+భో।। ఫ్రీ. అనుభవం అవసరం లేదు. Ph : 9502428163/ 7793973822.
NT-189831




WANTED

★To work in pan India e-Govt and private projects. Please join hands with us to fill your dreams in right, way. For future details Contact Naresh. Ph: 830-912-9133.
NT-195601

సత్యలక్ష్మి రైస్‌డిపో

★ మావద్ద: HMT, BPT, జైశ్రీరాం, బాస్మతి బియ్యం లభించును. మావద్ద:అన్ని రకాల శుభకార్యములకు సూపర్ ఫైన్ రైస్ లభించును. డోర్ డెలివరీ సౌకర్యం కలదు. మావద్ద:కొత్త బియ్యం సరసమైన రేట్లకే అమ్మబడును. సం।। చొప్పదండి రోడ్, కరీంనగర్. జి.అశోక్ సెల్: 9133606622,7989258773
NTK- 191265

PLOT FOR SALE



★KNR కొత్తపల్లి నుండి రామడుగు పోవు దారిలో మోతె గ్రామంలో కమర్షియల్ ప్లాటింగ్ చేసి ఉన్న భూమి ప్లాట్‌ల వారిగా గాని/గుంటల వారిగా గాని/ఏక మొత్తంగా అమ్మబడును. సెల్: 7732013929.
NTK-180297

★ "ప్రత్యేక ఆఫర్" క్రిస్టమస్, న్యూ ఇయర్, సంక్రాంతి సందర్భంగా కేవలం రూ।। 1 లక్షా 50 వేలకే యాదాద్రి టెంపుల్‌కు అతి చేరువలో ప్లాట్లు కలవు. ఆ ఆఫర్ నెల రోజులు మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్. 9390189907.
NT-195427

FARM LAND FOR PLOTS

★భువనగిరి 10km దూరంలో, ఫామ్ ల్యాండ్‌లో మామిడి చెట్లు, గంధం చెట్లతో గ।। 1800 మాత్రమే, 24 నె।। EMI సౌకర్యం కలదు. Ph: 9542988848.
NT-197205

టెలికాలర్స్ కావలెను

★Idea Office లో జాబ్ చేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. Near భద్రకాళి హాస్పిటల్ BeSide హుస్సేన్ చికెన్ సెంటర్, కరీంనగర్. సంప్ర।। సెల్:8074156114
NTK-196158

JOB'S APPLY NOW

★JSR Group Sun City యాదగిరిగుట్ట WGL హైవేలోని వెంచర్‌లలో ఎగ్జిక్యూటివ్స్ & టీం లీడర్స్ M/F కావలెను. Age 25 above జీతం+ కమీషన్+ఇన్‌సెంటివ్స్. సం।। 7794003727.
NTK-180399

ASTROLOTY



★ఓంశక్తి జ్యోతిష్యాలయం: వ్యాపారం, ఉద్యోగం, వ్యవసాయం, ప్రేమపెళ్లి సమస్యలు, సంతానం లేనివారికి, మనశ్శాంతి లక్ష్మిశాంతి, ఏ చెడు ప్రయోగాలకైన పరిష్కారం చూపబడును. Ph: 9848455863
NT-195332

SERVICES




★తక్కువ పెట్టుబడితో ట్యూబ్‌లైట్ చౌక్ తయారుచేస్తూ అధిక ఆదాయం పొందండి. రా మెటీరియల్ మేమే ఇస్తాము, తయారీ సరుకు మేము కొంటాము. Ph: 8978517836/ 40021822
NT-189822

WEDDING SERVICES

★SV EVENTS: ఎంగేజ్‌మెంట్, సంగీత్ మహెంది, మ్యారేజ్, రెసెప్షన్ మొ।। అన్ని ఫంక్షన్స్ Package పద్ధతిలో చేయబడును. మావద్ద: మంగళ స్నానం ,పల్లకి, గుర్రపు బగ్గి, జూమర్ లైటింగ్,జాలనా బ్యాండ్, ఆర్కెస్ట్రా, Spl Couple Entry Themes, candid Photography, LED Walls, DanceFloor, Catering Services. సెల్ : 8106768655, KNR.
NTK-196161

REAL ESTATE



★A1 రియల్ ఎస్టేట్: 20 సంవత్సరములు అనుభవం కలిగిన సంస్థ ప్లాట్లు,ఇండ్లు, అపార్ట్‌మెంట్స్, Flats, వ్యవసాయ భూములు అమ్మేవారు/కొనేవారు సంప్రదించగలరు: సెల్: 9849112007
NTK-191327

★హనుమాన్ నగర్‌లో వినాయక టవర్ దగ్గర ఉత్తరం ఫేస్ గల 30X49 160 చ।।గ।।ల ప్లాటు అమ్మబడును. సంప్రదించగలరు: సెల్: 9866846050.
NTK-191328


HOUSE FOR RENT

★శాతవాహన యూనివర్సిటీ 1st Gate ఎదురుగా ఉన్న ఇండిపెండెంట్ హౌజ్ కిరాయికి ఇవ్వబడును. విద్యానగర్, కరీంనగర్. సంప్ర।। సెల్ : 9701717676
NTK-196160

ఇల్లు అమ్మబడును


★కరీంనగర్ కోతిరాంపూర్ ఇండియన్ గ్యాస్ గోదాం దగ్గర 2అంతస్థుల బిల్డింగ్ (G+1) అమ్మబడును. సంప్ర।। సెల్:7337437679
NTK-191264

ASTROLOGY



★కాల సర్ప, కుజ ఇతర గ్రహ దోషాలు మీజాతకంలో ఉన్నట్లయితే తెలియజేస్తూ ఉచితంగా గ్రహ కుండలి పంపగలను. మీపేరు పుట్టిన తేది సమయం తెలుపగలరు. సంప్ర।। సెల్ : 9247131753, 9110726586 watsapp
NTK-191326

LOANS



★సులభమైన డాక్యుమెంటేషన్‌తో గృహ రుణాలు, మార్ట్‌గేజ్ లోన్లు తక్కువ సమయంలో ఇప్పించబడును. FIVE STAR HOUSING LOANS, Karimnagar. Y. LINGAREDDY. Cell: 9542574981.
NTK-196162

TO-LET



★మాచర్ల గార్డెన్ దగ్గర శ్రీనగర్ కాలనీ లోని H.No.9-4-94/2, ఇంటి యందు 1st Floorలో 2BHK family పోర్షన్ అద్దెకు ఇవ్వబడును. సం.ప్ర।। సెల్: 9848526865
NTK-4259

EDUCATION TRAINING

★కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థ HIHM ఆధ్వర్యంలో హోటల్ మేనేజ్‌మెంట్ కోర్స్ 2/3/6 నెలలలో నేర్చుకుంటూ ఉద్యోగం. 10th/ఇంటర్/డిగ్రీ(పాస్/ఫెయిల్). Ph: 8179389986.
NT-197203

DISTRIBUTORS WANTED

★Distributors wanted for Patanjali Products, Respond with Valid Drug License to chak.gadde@otify.in or Call: 040-33462433
NT-51336

DISTANCE EDUCATION

★Direct 10th, Inter, Degree (All), P.G (All), MBA, MCA, B.Ed, D.Ed, B.Tech ITI, LLB, Ph.D for Discontinue March Exams. Ph: 9160081597/ 7093266087.
NT-51583

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

చొప్పదండి

ntnews.com ntkarimnagar.com

అన్ని వర్గాలకు ప్రాధాన్యం

■ అర్హులందరికీ సంక్షేమ ఫలాలు ■ ఎమ్మెల్యే బొడిగ శోభ
■ ఎస్సీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన



చొప్పదండి: భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే శోభ

చొప్పదండి,నమస్తేతెలంగాణ: స్వరాష్ట్ర పాలనలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి ప్రాధాన్యం లభిస్తుందని ఎమ్మెల్యే బొడిగ శోభ పేర్కొన్నారు. గత పాలకులకు భిన్నంగా నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని చెప్పారు. సర్కారు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. మండలంలోని మంగళపల్లిలో ఎస్సీ కమ్యూనిటీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని కులాల భవన నిర్మాణాలకు విరివిగా నిధులు మంజూరు చేస్తున్నామని పేర్కొన్నారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ బంగారు తెలంగాణ నిర్మాణం లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎంపీపీ గుర్రం భూమారెడ్డి, రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు వెల్మమల్లారెడ్డి, సర్పంచ్ గుండేటి అంజమ్మ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బత్తిని బుచ్చయ్య, డైరెక్టర్లు గంగారెడ్డి, సాంబమూర్తి, రఫీక్, మల్లికార్జున్‌రెడ్డి, టీఆర్‌ఎస్ రాష్ట్ర నేత గాలన్న, మండలాధ్యక్షుడు మంద నర్సయ్య, అంబేద్కర్ యూత్ మండలాధ్యక్షుడు కొత్తూరి మహేశ్, నాయకులు ఏను గు స్వామిరెడ్డి, ఎడవెల్లి రాజారాం, మాచర్ల వినయ్, వెల్మ శ్రీనివాస్‌రెడ్డి, గాండ్ల లక్ష్మ ణ్, ఏనుగు మల్లారెడ్డి, గడ్డం మోహన్‌రెడ్డి, వెల్మ జగన్‌రెడ్డి, జిల్లాల రవి, కళ్లెం సంతో ష్‌రెడ్డి, పెద్దెల్లి ప్రభాకర్, బడుగు గంగయ్య, గుండేటి లక్ష్మిరాజం, పెద్దెల్లి రాజనర్సు, కమలాకర్, శ్రీధర్, సురేశ్ పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం..

రామడుగు: ఆరోగ్యమే మహాభాగ్యమని ఎమ్మెల్యే బొడిగ శోభ అన్నారు. మండలంలోని రామడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత వైద్య శిబిరాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దీర్ఘ కాలిక వ్యాధులను గుర్తించేందుకు ఈ శిబిరాలను నిర్వహిస్తున్నారని చెప్పారు. వ్యాధి నిర్ధారణ కాగానే అందుకు అనుగుణంగా చికిత్స నందించనున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని కొన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పైలట్ ప్రాజెక్టు కింద ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని రామడుగు పీహెచ్‌సీలో శనివారం కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. 30 ఏళ్లు పైబడ్డ వాళ్లు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. రాష్ట్ర నేత గాలన్న, జిల్లా వైద్యాధికారి రాజేశం, ఎంపీపీ మార్కొండ కిష్టారెడ్డి, జడ్పీటీసీ వీర్ల కవిత, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు జూపాక కరుణాకర్, ఎంపీటీసీ కటుకం రవీందర్ ఉన్నారు.

నిరంతర శ్రమతోనే ఉన్నతస్థానం

■ బల్దియా కమిషనర్ శశాంక ■ ఘనంగా 'ఆదర్శ' వార్షికోత్సవం



మాట్లాడుతున్న శశాంక



ప్రదర్శనలిస్తున్న విద్యార్థులు

గంగాధర: నిరంతర శ్రమ, పట్టుదలతోనే విజయం సాధ్యమని కరీంనగర్ బల్ది యా కమిషనర్ శశాంక విద్యార్థులకు ఉద్బోధించారు.. కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని సూచించారు. శనివారం గంగాధర ఆదర్శ పాఠశాల వార్షికోత్సవాన్ని ప్రిన్సిపాల్ గోల్డీ బల్బీర్‌కౌర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మోడల్‌స్కూల్ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, కళారంగాల్లోనూ రాణించడం అభినందనీయమన్నారు. లక్ష్యాలను నిర్దేశించుకొని చిత్తశుద్ధితో కృషి చేస్తేనే అనుకున్న ఫలితాలు వస్తాయన్నారు. ఈ స్కూల్‌కు స్వచ్ఛ పురస్కారం లభించడం గర్వకారణమన్నారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. కొండన్నపల్లి సర్పంచ్ ఉప్పుల అంజలీ, విద్యాకమిటీ అధ్యక్షురాలు పద్మ, నాయకులు ఉప్పుల గంగాధర్ పాల్గొన్నారు. కాగా గంగాధర నుంచి ఆదర్శ పాఠశాల వరకు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే బొడిగ శోభకు ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

నమస్తే తెలంగాణ సండే క్లాసిఫైడ్స్

WANTED / HEALTH CARE / REAL ESTATE / TO-LET / BUSINESS OFFER / EDUCATION / CLASSIFIED

WANTED

★మా పుల్లెల హాస్పిటల్‌లో పనిచేయుటకు అనుభవం గల Marketing Boys (Degree &Two Wheelar) రిసెప్షనిస్ట్ (Female,Degree & కంప్యూటర్ నాలెడ్జ్) అనుభవం గల ల్యాబ్ టెక్నీషియన్ (MLT) స్వయంగా సంప్రదించండి: సుభాష్‌నగర్ , కరీంనగర్. NTK-191487

★ఆరోగ్యం మరియు ఆదాయం కావాలనుకొనే వారికి నేచురల్ & కెమికల్ ఫ్రీ అలోవెర (కలబంద) ప్రొడక్ట్స్ కంపెనీలో డిస్ట్రిబ్యూటర్‌గా గొప్ప అవకాశం. (నో ఇన్‌వెస్ట్‌మెంట్) Ph: 9010680555. NT-197081

★సొంత కంప్యూటర్ గల వారికి గొప్ప అవకాశం. ఇంటి దగ్గరే వుంటూ Vehicle Insu., form filling (Part/Full time) Work చేస్తూ నె|| 9000 నుండి 19000/- వరకు సంపాదన. Cont: Prime Tech. 9502174920. NT-195244

★KCR Jana Chitfund Pvt. Limited, Hyderabad మా కొత్త బ్రాంచ్‌లు మెయింటెన్ చేయడానికి బ్రాంచ్ మేనేజర్లు, చిట్, రియల్ ఎస్టేట్ ఏజెంట్లు కావాలి. Ph: 9000919675. NT-195426

★ఫైనాన్స్ కంపెనీలలో సీనియర్/జూనియర్ అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, సూపర్‌వైజర్స్, డేటా ఎంట్రీ, కలక్షన్ బాయ్స్ కావలెను. జీతం: 17,500/- to 24000/- రూం+భోజనం ఫ్రీ, Q:10th to Degree, బైక్ సౌకర్యం, M/F కావలెను. ఫోన్:7901537201, 7901537128. NLG-10622

అర్జెంటుగా కావలెను

★మీ జిల్లాలలో మాకు ఉన్న కంపెనీలలో పని చేయుటకు సూ||వైజర్స్, హెల్పర్స్, ప్యాకింగ్ బాయ్స్, టీం లీడర్స్, Q: 5th నుండి 10th, ITI, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, స్త్రీ/పు, జీ: 18K to 24K, రూం+భో|| ఫ్రీ. అనుభవం అవసరం లేదు. Ph : 9502428163/ 7793973822. NT-189831

WANTED

★To work in pan India e-Govt and private projects. Please join hands with us to fill your dreams in right, way. For future details Contact Naresh. Ph: 830-912-9133. NT-195601

సత్యలక్ష్మి రైస్‌డిపో

★ మావద్ద: HMT, BPT, జైశ్రీరాం, బాస్మతి బియ్యం లభించును. మావద్ద:అన్ని రకాల శుభకార్యములకు సూపర్ ఫైన్ రైస్ లభించును. డోర్ డెలివరీ సౌకర్యం కలదు. మావద్ద:కొత్త బియ్యం సరసమైన రేట్లకే అమ్మబడును. సంప్ర|| చొప్పదండి రోడ్, కరీంనగర్. జి.అశోక్ సెల్: 9133606622,7989258773 NTK- 191265

PLOT FOR SALE

★KNR కొత్తపల్లి నుండి రామడుగు పోవు దారిలో మోతె గ్రామంలో కమర్షియల్ ప్లాటింగ్ చేసి ఉన్న భూమి ప్లాట్‌ల వారిగా గాని/గుంటల వారిగా గాని/ ఏక మొత్తంగా అమ్మబడును. సెల్: 7732013929. NTK-180297

★ "ప్రత్యేక ఆఫర్" క్రిస్టమస్, న్యూ ఇయర్, సంక్రాంతి సందర్భంగా కేవలం రూ|| 1 లక్షా 50 వేలకే యాదాద్రి టెంపుల్‌కు అతి చేరువులో ప్లాట్లు కలవు. ఆ ఆఫర్ నెల రోజులు మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్. 9390189907. NT-195427

FARM LAND FOR PLOTS

★భువనగిరి 10km దూరంలో, ఫామ్ ల్యాండ్‌లో మామిడి చెట్లు, గంధం చెట్లతో గ|| 1800 మాత్రమే, 24 నె|| EMI సౌకర్యం కలదు. Ph: 9542988848. NT-197205

టెలికాలర్స్ కావలెను

★Idea Office లో జాబ్ చేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. Near భద్రకాళి హాస్పిటల్ BeSide హుస్సేన్ చికెన్ సెంటర్, కరీంనగర్. సంప్ర|| సెల్:8074156114 NTK-196158

JOB'S APPLY NOW

★JSR Group Sun City యాదగిరిగుట్ట WGL హైవేలోని వెంచర్‌లలో ఎగ్జిక్యూటివ్స్ & టీం లీడర్స్ M/F కావలెను. Age 25 above జీతం+ కమీషన్+ఇన్‌సెంటివ్స్. సం|| 7794003727. NTK-180399

ASTROLOTY

★ఓంశక్తి జ్యోతిష్యాలయం: వ్యాపారం, ఉద్యోగం, వ్యవసాయం, ప్రేమపెళ్లి సమస్యలు, సంతానం లేనివారికి, మనశ్శాంతి లక్ష్మిశాంతి, ఏ చెడు ప్రయోగాలకైన పరిష్కారం చూపబడును. Ph: 9848455863 NT-195332

SERVICES

★తక్కువ పెట్టుబడితో ట్యూబ్‌లైట్ చౌక్ తయారుచేస్తూ అధిక ఆదాయం పొందండి. రా మెటీరియల్ మేమే ఇస్తాము, తయారీ సరుకు మేము కొంటాము. Ph: 8978517836/ 40021822 NT-189822

WEDDING SERVICES

★SV EVENTS: ఎంగేజ్‌మెంట్, సంగీత్ మెహెంది, మ్యారేజ్, రెసెప్షన్ మొ|| అన్ని ఫంక్షన్స్ Package పద్ధతిలో చేయబడును. మావద్ద: మంగళ స్నానం ,పల్లకి, గుర్రపు బగ్గి, జూమర్ లైటింగ్,జాలనా బ్యాండ్, ఆర్కెస్ట్రా, Spl Couple Entry Themes, candid Photography, LED Walls, DanceFloor, Catering Services. సెల్ : 8106768655, KNR. NTK-196161

REAL ESTATE

★A1 రియల్ ఎస్టేట్: 20 సంవత్సరములు అనుభవం కలిగిన సంస్థ ప్లాట్లు,ఇండ్లు, అపార్ట్‌మెంట్స్, Flats, వ్యవసాయ భూములు అమ్మేవారు/కొనేవారు సంప్రదించగలరు: సెల్: 9849112007 NTK-191327

★హనుమాన్ నగర్‌లో వినాయక టవర్ దగ్గర ఉత్తరం ఫేస్ గల 30X49 160 చ||గ||ల ప్లాటు అమ్మబడును. సంప్రదించగలరు: సెల్: 9866846050. NTK-191328

HOUSE FOR RENT

★శాతవాహన యూనివర్సిటీ 1st Gate ఎదురుగా ఉన్న ఇండిపెండెంట్ హౌజ్ కిరాయికి ఇవ్వబడును. విద్యానగర్, కరీంనగర్. సంప్ర|| సెల్ : 9701717676 NTK-196160

ఇల్లు అమ్మబడును

★కరీంనగర్ కోతిరాంపూర్ ఇండియన్ గ్యాస్ గోదాం దగ్గర 2అంతస్థుల బిల్డింగ్ (G+1) అమ్మబడును. సంప్ర|| సెల్:7337437679 NTK-191264

ASTROLOGY

★కాల సర్ప, కుజ ఇతర గ్రహ దోషాలు మీజాతకంలో ఉన్నట్లయితే తెలియజేస్తూ ఉచితంగా గ్రహ కుండలి పంపగలను. మీపేరు పుట్టిన తేది సమయం తెలుపగలరు. సంప్ర|| సెల్ : 9247131753, 9110726586 watsapp NTK-191326

LOANS

★సులభమైన డాక్యుమెంటేషన్‌తో గృహ రుణాలు, మార్ట్‌గేజ్ లోన్లు తక్కువ సమయంలో ఇప్పించబడును. FIVE STAR HOUSING LOANS, Karimnagar. Y. LINGAREDDY. Cell: 9542574981. NTK-196162

TO-LET

★మాచర్ల గార్డెన్ దగ్గర శ్రీనగర్ కాలనీ లోని H.No.9-4-94/2, ఇంటి యందు 1st Floorలో 2BHK family పోర్షన్ అద్దెకు ఇవ్వబడును. సం.ప్ర|| సెల్: 9848526865 NTK-4259

EDUCATION TRAINING

★కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థ HIHM ఆధ్వర్యంలో హోటల్ మేనేజ్‌మెంట్ కోర్స్ 2/3/6 నెలలలో నేర్చుకుంటూ ఉద్యోగం. 10th/ఇంటర్/డిగ్రీ(పాస్/ఫెయిల్). Ph: 8179389986. NT-197203

DISTRIBUTORS WANTED

★Distributors wanted for Patanjali Products, Respond with Valid Drug License to chak.gadde@otify.in or Call: 040-33462433 NT-51336

DISTANCE EDUCATION

★Direct 10th, Inter, Degree (All), P.G (All), MBA, MCA, B.Ed, D.Ed, B.Tech ITI, LLB, Ph.D for Discontinue March Exams. Ph: 9160081597/ 7093266087. NT-51583

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

చొప్పదండి

ntnews.com ntkarimnagar.com

అన్ని వర్గాలకు ప్రాధాన్యం

■ అర్హులందరికీ సంక్షేమ ఫలాలు ■ ఎమ్మెల్యే బొడిగ శోభ
■ ఎస్సీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన



చొప్పదండి: భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే శోభ

చొప్పదండి,నమస్తేతెలంగాణ: స్వరాష్ట్ర పాలనలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి ప్రాధాన్యం లభిస్తుందని ఎమ్మెల్యే బొడిగ శోభ పేర్కొన్నారు. గత పాలకులకు భిన్నంగా నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని చెప్పారు. సర్కారు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. మండలంలోని మంగళపల్లిలో ఎస్సీ కమ్యూనిటీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని కులాల భవన నిర్మాణాలకు విరివిగా నిధులు మంజూరు చేస్తున్నామని పేర్కొన్నారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ బంగారు తెలంగాణ నిర్మాణం లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎంపీపీ గుర్రం భూమారెడ్డి, రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు వెల్మమల్లారెడ్డి, సర్పంచ్ గుండేటి అంజమ్మ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బత్తిని బుచ్చయ్య, డైరెక్టర్లు గంగారెడ్డి, సాంబమూర్తి, రఫీక్, మల్లికార్జున్‌రెడ్డి, టీఆర్‌ఎస్ రాష్ట్ర నేత గాలన్న, మండలాధ్యక్షుడు మంద నర్సయ్య, అంబేద్కర్ యూత్ మండలాధ్యక్షుడు కొత్తూరి మహేశ్, నాయకులు ఏను గు స్వామిరెడ్డి, ఎడవెల్లి రాజారాం, మాచర్ల వినయ్, వెల్మ శ్రీనివాస్‌రెడ్డి, గాండ్ల లక్ష్మ ణ్, ఏనుగు మల్లారెడ్డి, గడ్డం మోహన్‌రెడ్డి, వెల్మ జగన్‌రెడ్డి, జిల్లాల రవి, కళ్లెం సంతో ష్‌రెడ్డి, పెద్దెల్లి ప్రభాకర్, బడుగు గంగయ్య, గుండేటి లక్ష్మిరాజం, పెద్దెల్లి రాజనర్సు, కమలాకర్, శ్రీధర్, సురేశ్ పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం..

రామడుగు: ఆరోగ్యమే మహాభాగ్యమని ఎమ్మెల్యే బొడిగ శోభ అన్నారు. మండలంలోని రామడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత వైద్య శిబిరాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధీర్ఘ కాలిక వ్యాధులను గుర్తించేందుకు ఈ శిబిరాలను నిర్వహిస్తున్నారని చెప్పారు. వ్యాధి నిర్ధారణ కాగానే అందుకు అనుగుణంగా చికిత్స నందించనున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని కొన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పైలట్ ప్రాజెక్టు కింద ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని రామడుగు పీహెచ్‌సీలో శనివారం కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. 30 ఏళ్లు పైబడ్డ వాళ్లు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. రాష్ట్ర నేత గాలన్న, జిల్లా వైద్యాధికారి రాజేశం, ఎంపీపీ మార్కొండ కిష్టారెడ్డి, జడ్పీటీసీ వీర్ల కవిత, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు జూపాక కరుణాకర్, ఎంపీటీసీ కటుకం రవీందర్ ఉన్నారు.

నిరంతర శ్రమతోనే ఉన్నతస్థానం

■ బల్దియా కమిషనర్ శశాంక ■ ఘనంగా 'ఆదర్శ' వార్షికోత్సవం



మాట్లాడుతున్న శశాంక



ప్రదర్శనలిస్తున్న విద్యార్థులు

గంగాధర: నిరంతర శ్రమ, పట్టుదలతోనే విజయం సాధ్యమని కరీంనగర్ బల్ది యా కమిషనర్ శశాంక విద్యార్థులకు ఉద్బోధించారు.. కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని సూచించారు. శనివారం గంగాధర ఆదర్శ పాఠశాల వార్షికోత్సవాన్ని ప్రిన్సిపాల్ గోల్డీ బల్బీర్‌కౌర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మోడల్‌స్కూల్ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, కళారంగాల్లోనూ రాణించడం అభినందనీయమన్నారు. లక్ష్యాలను నిర్దేశించుకొని చిత్తశుద్ధితో కృషి చేస్తేనే అనుకున్న ఫలితాలు వస్తాయన్నారు. ఈ స్కూల్‌కు స్వచ్ఛ పురస్కారం లభించడం గర్వకారణమన్నారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. కొండన్నపల్లి సర్పంచ్ ఉప్పుల అంజలీ, విద్యాకమిటీ అధ్యక్షురాలు పద్మ, నాయకులు ఉప్పుల గంగాధర్ పాల్గొన్నారు. కాగా గంగాధర నుంచి ఆదర్శ పాఠశాల వరకు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే బొడిగ శోభకు ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

ఏడాదిలోగా రోడ్లన్నింటినీ పూర్తి చేస్తాం

- ప్రతి పల్లెకూ రూ.40 లక్షల ఈజీఎస్ నిధులు
- పలు గ్రామాల్లో ఫోర్‌లేన్ రహదారులు
- ఎమ్మెల్యే గంగుల కమలాకర్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్

కరీంనగర్ రూరల్: ఈ ఏడాదిలోగా గ్రామాల్లో చేపట్టిన రోడ్ల నిర్మాణాలను పూర్తి చేస్తామని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రకటించారు. 2018 అభివృద్ధి నామ సంవత్సరంగా నిలిచిపోనున్నదని ఉద్ఘాటించారు. శనివారం కరీంనగర్ మండల పరిషత్ సమావేశ మందిరంలో ఉపాధీ హామీ పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా రహదారుల నిర్మాణ ప్రగతిని వివరించారు. పీఆర్, ఆర్ అండ్ బీ రోడ్లను ఇప్పటికే 90 శాతం పూర్తి చేశామనీ, మిగిలిన 10 శాతం పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేస్తామని చెప్పారు. ఈ యేడు లింక్ రోడ్ల నిర్మాణాలు చేపట్టి గడువులోగా పూర్తి చేస్తామన్నారు. ఎలబోతారం నుంచి చామనపల్లి, ఇరుకుల్ల వరకు, చామనపల్లి నుంచి వెదురుగట్ల వరకు రోడ్లను నిర్మిస్తామన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు సీఎం రూ. 20 కోట్లు మంజూరు చేయనున్నారనే ఆశాభావం వ్యక్తం చేశారు.

నాలుగులేన్ల రహదారులకు ప్రణాళికలు..

కరీంనగర్ నుంచి నగునూర్ ప్రతిమ వైద్యశాల వరకు, కరీంనగర్ నుంచి మొగ్దుంపూర్ వరకు, కొత్తపల్లి మండలంలోని ఆసీఫ్ నగర్ నుంచి కరీంనగర్ వరకు, కొత్తపల్లి నుంచి కరీంనగర్ వరకు నాలుగులేన్ల రోడ్లు నిర్మిస్తామన్నారు. ఇందుకు పక్కా ప్రణాళికలు రూపొందించామని చెప్పారు.

ప్రతీ గ్రామానికి రూ. 40 లక్షలు..

ఈజీఎస్ కింద చేపట్టనున్న అభివృద్ధి పనులకు ప్రతి ఊరికి రూ. 40 లక్షలు మంజూరు చేయిస్తానని చెప్పారు. రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించామని పేర్కొన్నారు. రూ. 2.40 కోట్లతో పంచాయతీ, కుల సంఘాలు, మహిళా భవనాలు నిర్మిస్తామన్నారు. మందులపల్లి నుంచి మొగ్దుంపూర్ రోడ్డును జనవరి చివరి వారంలో ప్రారంభించి, మార్చి నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. కొత్తపల్లి, కరీంనగర్ మండలాల్లోని రోడ్ల నిర్వహణకు స్వీపింగ్ మిషన్లను కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. ఇందుకు ప్రత్యేక ఏజెన్సీని ఏర్పాటు చేయ నున్నామని చెప్పారు. ఎస్సారార్ కళాశాల నుంచి చేగుర్తి వరకు, నగునూర్ నుంచి తీగలగుటపల్లి వరకు రోడ్డు నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభిస్తామని వెల్లడించారు. ఇప్పటి వరకు మం జూరు చేసిన పనులు జనవరిలోగా పూర్తి చేయాలని, మార్చి కొత్త బడ్జెట్‌లో గ్రామాల్లో మిగిలిన అంతర్గతరోడ్లు, మురుగు కాలువల నిర్మాణానికి నిధులు మంజూరయ్యే అవకాశమున్నదన్నారు. వచ్చే పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పనులపై శ్రద్ధ పెట్టాలన్నారు. ఎంపీపీ వాసాల రమేశ్, జడ్పీటిసి ఏడ్ల శ్రీనివాస్, జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు జమీల్లోద్దిన్, మండల ఉపాధ్యక్షుడు నిమ్మల అంజయ్య ఎంపీడీఓ బీ దేవేందర్ రాజు తదతరులు ఉన్నారు.

సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి



మక్కను పరిశీలిస్తున్న అరుణశ్రీ, ప్రణీత

కరీంనగర్ రూరల్: యాసంగిలో మక్కజొన్న, వరి తదితర పంటల రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని డాట్ సెంటర్ శాస్త్రవేత్త డాక్టర్ ఆరుణ శ్రీ రైతులకు సూచించారు. శనివారం మండలంలోని చామనపల్లి, చెర్లభూత్కూర్, ఇరుకుల్ల, మొగ్దుంపూర్ గ్రామాల్లో మక్కజొన్న, వరి పంటలను ఏఓ ప్రణీతతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. జల్లు, మొలక దశ, కాండం తోలుచు పురుగు, పోగాకు లద్దె పురుగు, జింకు లోప నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. కాండం తోలుచు పురుగు నివారణకు వరి నారుమడి పద్ధతులు అవలంభించాలన్నారు. ఉపసర్పంచులు పబ్బతి రంగారెడ్డి, పెండ్యాల శ్యాంసుందర్‌రెడ్డి, తొగరు మల్లారెడ్డి, బుర్ర రమేశ్ గౌడ్, ఏఈవో బాలయ్య ఉన్నారు.

పట్టు పరిశ్రమపై రైతులకు అవగాహన



రైతులకు సూచనలిస్తున్న సెరీకల్చర్ అధికారులు

గన్నేరువరం రూరల్: మండలంలోని ఖాసింపేటలో పట్టు పరిశ్రమ, మల్బరితోటల పెంపకంపై సెరీకల్చర్ అధికారి కార్తిక్ శనివారం పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులకు అవగాహన కల్పించారు. పట్టు పురుగుల షెడ్ల నిర్మాణానికి రూ. 4.50 లక్షల ఖర్చవుతుందన్నారు. ఉపాధి హామీ పథకం కింద రూ. లక్ష, సిల్కు బోర్డు ద్వారా రూ. 50వేల రుణాన్ని పొందవచ్చని చెప్పారు. 50 మీటర్ల పోడవు, 20 మీటర్ల వెడల్పుతో షెడ్డును నిర్మించుకొన్నట్లయితే సుమారు 300 గుడ్లను పెంచవచ్చన్నారు. ఇందుకు రెండెకరాల్లో మల్బరీని సాగుచేయాలన్నారు. ఏడాదికి 8 పంటలను తీయవచ్చనీ, ప్రతి పంటకూ రూ. 70 వేల నుంచి 80 వేల లాభాన్ని పొందవచ్చని పేర్కొన్నారు. గ్రామంలో 12 మంది రైతులు ఈ పట్టు పరిశ్రమ స్థాపనకు ముందుకు వచ్చారని వీరికి త్వరలోనే శిక్షణ ఇస్తామని చెప్పారు. ఇక్కడ ఏలేటి చంద్రారెడ్డి, రైతులు ఉన్నారు.

స్వరాష్ట్రంలోనే సమ్మక్క జాతరకు ఆదరణ

■ ఎమ్మెల్యే బొడిగ శోభ ■ స్వాగత తోరణం ప్రారంభం



స్వాగత తోరణాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శోభ

చొప్పదండి,నమస్తేతెలంగాణ: సమ్మక్క- సారలమ్మ తెలంగాణ ప్రజల ఇలవేల్పులని ఎమ్మెల్యే బొడిగ శోభ పేర్కొన్నారు. మండలంలోని గుమ్లాపూర్‌లో సమ్మక్క-సారలమ్మ గద్దెలకు వెళ్లే మార్గంలో నిర్మించిన స్వాగత తోరణాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీమాంధ్ర పాలనలో సమ్మక్క జాతర ఏర్పాట్లపై నిర్లక్ష్యం వహించారని విమర్శించారు. స్వరాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. కాగా జాతర ఉత్సవ కమిటీ ఛైర్మన్ బత్తుల లక్ష్మీనారాయణ స్వాగత తోరణం నుంచి సమ్మక్క-సారలమ్మ గద్దెల వరకు కరెంట్ సౌకర్యం కల్పించాలనీ, నీళ్ల వసతి ఏర్పాటు చేయాలనీ, స్నానాల గదులు నిర్మించాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ఇందుకు ఆమె సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో ఎంపీపీ గుర్రం భూమారెడ్డి, సర్పంచులు ముసికె వెంకటరెడ్డి, గన్ను శ్రీనివాస్‌రెడ్డి, నెరుమట్ల మల్లేశం, పంతంగి ప్రభాకర్, ఎంపీటీసీలు బీసవేని విజయ, మాజీ ఎంపీపీ వెల్మ మల్లారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు జహీర్, మార్కెట్ వైస్ ఛైర్మన్ బత్తిని బుచ్చయ్య, డైరెక్టర్లు గంగారెడ్డి, రఫీక్, మల్లికార్జున్‌రెడ్డి, టీఆర్‌ఎస్ నేత లు గాలన్న, మందనర్సయ్య, మునిగాల చందు, మాచర్ల వినయ్, సీపెల్లి గంగయ్య, బాపురెడ్డి, పెరుమండ్ల కనుకయ్య, మండల లక్ష్మయ్య, కోలపూరి లక్ష్మణ్, మండల తిరుపతి, ప్రవీణ్, కోట శ్రీనివాస్, చంద్రయ్య, సాగర్ పాల్గొన్నారు.

విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి



రూరల్ : అభ్యసనస్థాయిని పరిశీలిస్తున్న రాజయ్య



శంకరపట్నం: విద్యార్థితో మాట్లాడుతున్న పరిశీలకుడు

గంగాధర రూరల్: విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని అభ్యసనా భివృద్ధి రాష్ట్ర పరిశీలకులు మంకు రాజయ్య ఉపాధ్యాయులకు సూచించారు. మండలంలోని ఒద్యారం ప్రభుత్వ పాఠశాలను శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో త్రీఆర్‌ఎస్ ప్రగతి, సీసీఈ అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. వి ద్యార్థుల జవాబు పత్రాలు, మార్కుల పట్టికను పరిశీలించారు. గణితం, తెలుగు, ఆంగ్ల పాఠ్యాంశాలకు సంబంధించిన ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. అనంతరం హరితహారంలో భాగంగా పాఠశాల అవరణలో నాటిన మొక్కలను పరిశీలించారు. విద్యార్థులచే మొక్కలు దత్తత తీసుకోవడం, మొక్కలు పెంచిన వారికి మార్కులు కేటాయించడం, బాల సభను నిర్వహించడం లాంటి కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమన్నారు. పధానోపాధ్యాయులు ప్రభాకర్‌రావు, సీఆర్పీ మధు పాల్గొన్నారు.

మానకొండూర్ రూరల్: మండలంలోని చెంజర్ల జడ్పీ , శ్రీనివాస్‌నగర్‌లోని కేజీబీవీ పాఠశాలలను శనివారం రాష్ట్ర పరిశీలకుల బృందం సభ్యులు ఏ ముకుందం, సురేందర్, ఎంఈఓ మధుసూధనాచారి సందర్శించారు. పాఠశాలల్లో సీసీఈ అమలు తీరును పరిశీలించారు. ఎల్ఈపీ అమలుపై ఆరా తీశారు. విద్యార్థులను ప్రశ్నలు అడిగారు.

శంకరపట్నం: రాష్ట్ర మానిటరింగ్ బృందం సభ్యుడు ప్రద్యుమ్నకుమార్ ఆధ్వర్యంలో శనివా రం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, కేజీబీవీని సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఆయా పాఠశాలల్లో సీసీఈ విధానం అమలు, విద్యార్థి స్కూల్ బ్యాగ్ బరువు, ఎల్ఈపీ త్రీ ఆర్స్ పై ముందు, చివర నిర్వహించిన పరీక్షల ఫలితా లు, ఉపాధ్యాయుల అభిప్రాయాలు సేకరించారు. మధ్యాహ్న భోజన పథకం అమలవుతున్న తీరు, రికార్డుల పరిశీలన జరిపారు. పుస్తకాలు, నోట్ బుక్కులతో కూడిన విద్యార్థుల స్కూల్ బ్యాగులను తూకం వేశారు. ఇక్కడ ఎంఈఓ ఆర్ శ్రీనివాస్, హెచ్ఎం మమతా గౌతమి పాల్గొన్నారు.

పోటాపోటీగా ఉప ఎన్నికల ప్రచారం



వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న టీఆర్ఎస్ నాయకులు

గంగాధర: గంగాధరలో ఎంపీటీసీ ఉప ఎన్నికల ప్రచారం పోటాపోటీగా సాగుతున్నది.. టీఆర్ఎస్ అభ్యర్తి మడ్లపల్లి శ్రీనివాస్ పత్తికుంటపల్లి, గంగాధర బ్లాక్, చౌరస్తాలో ప్రచారం చేసి ఓట్లను అభ్యర్థించారు. బీజేపీ అభ్యర్థి పెరుక శ్రవణ్ మంగపేట, గంగాధరలో ప్రచారం చేశారు. టీఆర్ఎస్ తరుపున సర్పంచులు సిరిమల్ల చంద్రమోమాన్, గుడి లింగారెడ్డి, ఎంపీటీసీ రావుల లక్ష్మణ్‌గౌడ్, రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు పుల్కం గంగయ్య, ఆత్మ ఛైర్మన్ బొల్లాడి శ్రీనివాస్‌రెడ్డి, నేతలు రేండ్ల రాజిరెడ్డి, తూం మల్లారెడ్డి, కనుకయ్య, మడ్లపల్లి గంగాధర్, నరుకుల్ల గంగాధర్, పొత్తూరి రమేశ్, ఎల్లారెడ్డి తదితరులు ప్రచారం చేశారు.

గంగాధర రూరల్: మండలంలోని ఆచంపల్లి ఎంపీటీసీ ఉప ఎన్నికల ప్రచార హోరు మొదలైంది. శనివారం మండలంలోని ఆచంపల్లి, ఒద్యారం గ్రామాల్లో టీఆర్ఎస్ అభ్యర్థి పర్నె రాంరెడ్డి తరపున పార్టీ నాయకులు ఓట్లను అభ్యర్థించారు. ఎంపీపీ దూలం బాలగౌడ్, సర్పంచులు గంగాధర శంకర్, చింతల మల్లేశం, నాయకులు ఆకుల మధుసూదన్, ఉప్పుల గంగాధర్, నర్సయ్య, రాజగోపాల్‌రెడ్డి, కర్ర విద్యాసాగర్‌రెడ్డి, నాగారపు సత్యానారాయణ, గుండ శంకర్, సుముద్రాల అజేయ్, న్యాతరి శివశంకర్, పోశయ్య ప్రచారం చేశారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



హాజరైన కాంగ్రెస్ నాయకులు

మానకొండూర్ రూరల్: కాంగ్రెస్ పార్టీ పటిష్టానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలని డీసీసీ అధ్యక్షుడు కటుకం మృత్యుంజయం పిలుపునిచ్చారు. ముంజంపల్లిలోని కేఎస్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో శనివారం ఎల్‌డీఎంఆర్‌సీలో భాగంగా బూత్ కమిటీ అధ్యక్షులు, ఏరియా బూత్ కో ఆర్డినేటర్స్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్లకు అసెంబ్లీ నియోజక వర్గ స్థాయిలో శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ తరగతుల్లో కాంగ్రెస్ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ సరిల్లా ప్రసాద్ కార్యకర్తలకు పలు అంశాలపై పలు సూచనలు చేశారు. ఓటరు మ్యా పింగ్ యాప్‌ను ఏలా వాడాలో వివరిం చారు. ఈ శిక్షణా తరగతులకు మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, బొమ్మ వెంకటేశ్వర్లు, వేణుగోపాల రావు, ప్యాట రమేష్, కల్పన, మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొన్నారు.

బాధితులకు పరామర్శ

శంకరపట్నం: మృతుల కుటుంబాలను శనివారం కాంగ్రెస్ నేత కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించారు. కేశవపట్నంకు చెందిన గుర్రం మచ్చయ్య, మొలంగూర్‌కు చెందిన చీకట్ల కుమారస్వామి మృతి చెందగా వారి కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఎంపీటీసీ వావిలాల రాజు, ఊకంటి మధూకర్, గాజుల మహేశ్, రాయిని రమేశ్, కుంట తిరుపతిరెడ్డి ఉన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

తిమ్మాపూర్ రూరల్: వివేకానందుడి జయంత్యుత్సవాల్లో భాగంగా ఈనెల 9న నిర్వహించనున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వివేకానంద ఉత్సవ సమితి మండల సభ్యులు, దళితమోర్చా మండలాధ్యక్షుడు కిన్నెర అనిల్ ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్లను ఎల్ ఎండీ కాలనీలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉత్సవ సమితి జిల్లా సభ్యుడు అశోక్ మాట్లాడుతూ కార్య క్రమా నికి రామకృష్ణ మఠానికి చెందిన కంఠానంద స్వామి వస్తున్నారని తెలిపారు. ఉత్సవ సమితి జిల్లా టెక్నికల్ ఇన్‌చార్జి మార్క హరికృష్ణగౌడ్, నేతలు తమ్మ నవేణిరాజు, జగదీశ్వరాచారి, శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉత్సవ సమితి సభ్యులు

సండే స్పెషల్


లోగిళ్లలో హరివిల్లు!

అతివల మునివేళ్లలోంచి జాలువారే ముత్యాల ముగ్గులు

- సప్తవర్ణాలతో శోభిల్లే వాకిళ్లు
- తెలుగింట ముచ్చటగొలిపే రంగవల్లులు
- ముగ్గు శాస్త్రం కొత్త పుంతలు
- ఆధునికత రంగరించుకొని నయా డిజైన్లు
- సంక్రాంతి సంబురాల్లో ప్రత్యేకం
- ప్రత్యేక పోటీలు.. అతివల ఉత్సాహం











తెలుగిళ్లలో ముగ్గుకు ఎనలేని ప్రాధాన్యత ఉన్నది. కోడికూతలతో నిద్రలేచి, వాకిలూడ్చి, కల్లాపి చల్లి వాకిట్లో రంగవల్లులు వేయడం అనాదిగా వస్తున్నది. ముగ్గుకు పల్లే పట్నం అనే తేడా లేదు. పేదా ధనికా బేధం అంతకన్నా లేదు. మగువల మునివేళ్ల నుంచి జాలువారి అవనిపై హరివిల్లు ఆవిష్కృతమవుతుంది. ఆ ఇంటికి కొత్త అందం తెస్తుంది. సంక్రాంతి వచ్చిందంటే ప్రతి ఇల్లూ ఓ ముగ్గుల పూదోటను తలపిస్తుంది. నిజం చెప్పాలంటే.. నాటికి నేటికి ముగ్గు ప్రాధాన్యత మరింత పెరిగింది. ఒకప్పుడు సుద్దతో మాత్రమే వేసుకునే ముగ్గు ఇపుడు రకరకాల రంగులతో శోభిల్లుతున్నది.

దేశమంతటా సంప్రదాయం..

మన ప్రాచీన కళ అయిన ముగ్గు హిందూ ఆచార వ్యవహారాల్లో మమేకమై పోయింది. దాదాపు దేశంలోని అన్ని ప్రాంతాల్లో దర్శనమిస్తుంది. ఒక్కో చోట ఒక్కో రకంగా కనిపిస్తుంది. కొన్ని ప్రాంతాల్లో ఇంటి గోడలను ఎర్రమట్టితో అలికి వాటి మీద చక్కటి పువ్వులు, ఆకుల ఆకారంలో ముగ్గులు పెడతారు. కొన్ని ఆటవిక తెగల వారైతే రకరకాల ఆకులను ఎండగట్టి తయారు చేసిన పొడులను రాయి ముగ్గులో కలిపి పరిసరాల్లో ముగ్గులు పెట్టుకుంటారు. ఈ విధంగా చేయడం వల్ల విష కీటకాలు, పాములు, తేళ్ల వంటివి ఆ పరిసరాల్లోకి రావని వారు నమ్ముతారు. ఛత్తీస్‌గఢ్‌లో ముగ్గును చావోక అని పిలుస్తారు. ముగ్గులతో అలంకరించిన ఇంటిని అదృష్టం వరిస్తుందనీ, ముగ్గులు వేసినవారికి శుభాలు కలుగుతాయని వీరు విశ్వసిస్తారు. వీరు బియ్యపు పిండితో లేదా తెలుపు రంగు దుమ్ముపొడితో తమ ఇళ్లల్లో ముగ్గులు వేస్తారు. ఇక మహారాష్ట్రలో ఇండ్ల ద్వారాల మీద ముగ్గులతో అలంకరిస్తారు. కేరళలో ఓనం పండుగ సమయంలో పది రోజుల పాటు ఇండ్లలో తప్పని సరిగా రంగవల్లులు వేస్తారు. బియ్యం పిండి, సుద్ద ముక్కలతో ఇంటి అరుగుల మీద కూడా వేసుకుంటారు. ముగ్గులు వేసేటప్పుడు అందులో శంఖపు ఆకారం, చక్రం ఆకారం ఉండేలా చూస్తారు. రాజస్థాన్, గుజరాత్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో కూడా ముగ్గును ఒక కళగా భావిస్తారు. మన తెలుగు రాష్ట్రాలతోపాటు తమిళనాడు, కేరళ, కర్నాటక వంటి దక్షిణాది రాష్ట్రాల్లో కూడా ప్రాధాన్యత ఇస్తారు.

ఇదీ చరిత్ర..

హిందూ సంప్రదాయంలో ముగ్గులకు ఎంతో ప్రాధాన్యత ఉన్నది. పూజలు, శుభకార్యాలు జరిగినప్పుడు రంగవల్లులు వేయడం మన పూర్వీకుల నుంచి వస్తున్నది. ఆర్యభట్ట ఖగోళ శాస్త్రాన్ని అధ్యయనం చేసి వాటిని ముగ్గుల రూపంలో నేల మీద చిత్రీకరించినట్లు ఆధారాల ద్వారా తెలుస్తున్నది. తర్వాత వచ్చిన మరి కొందరు ఖగోళ శాస్త్రజ్ఞులు కూడా ఇదే పద్ధతిలో ఆనాటి ప్రజలకు వివరించే ప్రయత్నం చేశారట! హరప్పా, మొహంజోదారో, సింధు నాగరికత కాలంలో ముగ్గులు ఉన్నట్లు, ఈ కాలంలో జీవించిన వాళ్లు గుహల్లో ఉన్న రంగురాళ్లను సున్నం పిండి రూపంలో కొట్టి, పనిముట్లు, పాత్రలు, ఆయుధాలు తయారు చేసుకున్నట్లు చరిత్రకారులు చెబుతున్నారు. ఇదే సందర్భంలో మిగిలిన రాళ్లపిండితో తాము నివసించే గుహల్లో గోడలపై చిత్రాలను, జంతువుల బొమ్మలను గీశారనీ, నలుపు, తెలుపు, ఎరుపు, పసుపు రంగులతో చిత్రించిన చిత్రాలు చారిత్రక ఆధారాలుగా లభించాయని పేర్కొంటున్నారు. యజ్ఞయాగాదుల్లో ముగ్గులకు ప్రత్యేక స్థానం కనిపిస్తుంది. పూర్వం పురోహితులు రంగవల్లి వ్రతం నిర్వహించే వారట! ముగ్గులో తాంత్రిక శక్తి దాగి ఉందని కొందరంటే, ముగ్గుల అల్లికలో రహస్య భాష కూడా ఉందని మరి కొందరు భావిస్తుంటారు. గృహ, ఆలయ వాస్తు, ఖగోళ రహస్యాలు కూడా అందులో దాగి ఉన్నట్లు ముగ్గును లోతుగా అధ్యయనం చేసిన ఇంకొందరు వాదిస్తుంటారు.

శుభాలకు సూచిక..

ఇపుడంటే అన్నీ గ్యాస్ పొయ్యిలే వాడుకలోకి వచ్చాయిగానీ, మట్టి పొయ్యిల కాలంలో వాటిని అలికి ముగ్గు పెట్టనిదే వంట చేసేవారు కాదు. మట్టిపొయ్యిలపై వంట చేసుకునే వారు ఇప్పటికీ ఇంతే. వాకిళ్లు ఊడ్చి, అలుకు చల్లిందంటే అక్కడ ముగ్గు వేయాల్సిందే. ఇపుడు వాకిళ్లన్నీ గ్రానైట్ రాళ్లతో నిండినా నీళ్ల చల్లి ముగ్గులు వేసే ఆనవాయితీ మాత్రం మహిళలు మరువలేదు. అది పల్లె అయినా, పట్టణమైనా ప్రతి హిందూ ఇంటి లోగిళ్లలో పొద్దు పొడుపునకు ముందే ముగ్గులు వేస్తారు. ఇంటి ఎదుట ముగ్గు వేయడం అంటే తమ ఇంటికి దేవతలను ఆహ్వానించడమని విశ్వసిస్తారు. ముగ్గుల వెనక సామాజిక, మానసిక, ఆరోగ్య, ఆధ్యాత్మికమైన అనేక రహస్యాలు, అర్థాలు, పరమార్థాలు, నమ్మకాలు, మూఢనమ్మకాలు కనిపిస్తాయి. దృష్టి దోషం తొలగడానికి, భూత ప్రేతాత్మలు ఇంటివైపు రాకుండా ఉండడానికి కూడా రకరకాల ముగ్గులను ఇంటి ఆవరణలో చెరిగి పోకుండా వేసుకునే వారు ఉన్నారు. ఇంట్లో ఏదైనా అశుభం జరిగినపుడు తప్పితే ప్రతి రోజూ ఇంటి ముందు ముగ్గులు వేసేవారు. ఇంకా సందర్భాలను బట్టి లతలు, పువ్వులు, తీగలు, ఓం, స్వస్తిక్, పీట, రథం, ఇలా రకరకాల ముగ్గులు వేసుకోవడం మన భారతీయులు తమ సంప్రదాయంగా కొనసాగిస్తున్నారు. దేవాలయాల్లో కొలువైన దేవుళ్లను ప్రసన్నం చేసుకునేందుకు కూడా రకరకాల ముగ్గులు వేస్తుంటారు. గ్రామీణ ప్రాంతాల్లో కొన్ని వర్గాలకు సంబంధించిన వారంతా దేవుని పట్నాలు వేసుకోవడం ఆచారంగా వస్తున్నది. ఈ సందర్భంలో పసుపు, కుంకుమ కలిపిన బియ్యంతో వేసే ముగ్గులు చూడముచ్చటగా ఉంటాయి. శ్రీ మహాలక్ష్మికి ప్రతి రూపంగా భావించే శ్రీచక్రం కూడా ముగ్గే! పెండ్లిలో బియ్యంతోపోసే పోలు కూడా ఒక ముగ్గే! కొత్త ఇల్లు కట్టుకోవాలన్నా వాస్తు శాస్త్రం ప్రకారం ముగ్గు పోసుకునే ప్రారంభిస్తారు. గృహ ప్రవేశంలో ఖగోళ శాస్త్రానికి అనుగుణంగా కడపలకు పసుపు, కుంకుమతో బొట్లు పెట్టుకుంటారు. ఇలా చెప్పుకుంటూ పోతే ముగ్గు అనేది హిందూ సంస్కృతిలో భాగమై ఇప్పటికీ సజీవంగా నిలుస్తున్నది.







సంక్రాంతి స్పెషల్..

ముగ్గు దేశవ్యాప్తంగా ఆయా ప్రాంతాల ఆచార వ్యవహారాలను బట్టి కొనసాగుతున్నా, తెలుగురాష్ట్రాల్లో సంక్రాంతి పండుగ వచ్చిందంటే దాని ప్రత్యేకతే వేరు. కార్తీక మాసం నుంచి సంక్రాంతి వరకు అతివలు తమ లోగిళ్లను రకరకాల ముగ్గులతో నింపేస్తుంటారు. సంక్రాంతి నెల ప్రారంభమైన తర్వాత సాధారణ రోజుల కంటే ముగ్గులు వేయడంలో ప్రత్యేకత చూపుతారు. పల్లె, పట్నం అనే తేడా లేకుండా మహిళలు, యువతులు ముగ్గులు వేసేందుకు ఆరాటపడుతుంటారు. సంక్రాంతి జరిగే మూడు రోజులైతే తెలుగు లోగిళ్లలో హరివిల్లుల్లాంటి ఆకర్షణీయమైన ముగ్గులను ఆవిష్కరిస్తారు. కోడికూయకముందే లేచి, వాకిళ్లు ఊడ్చి, కల్లాపి చల్లి, వాకిళ్లను సప్తవర్ణాలతో ముంచేస్తారు. పిల్లలు, పెద్దలనే తేడా లేకుండా ఇష్టంతో ముగ్గులు వేస్తారు. పూర్తయ్యాక వాటిని చూసి, ఇతరులకు చూపి మురిసి పోతారు. సంక్రాంతి ముగ్గుల్లో ఆవు పేడతో తయారు చేసే గొబ్బెమ్మలను పసుపు, కుంకుమతో అలంకరించి నవ ధాన్యాలను ముగ్గు మధ్యన ఉంచుతారు. ఇది ఒక్క మన తెలుగు సంప్రదాయంలో మాత్రమే కనిపిస్తుంది. సంక్రాంతి పర్వదినాల్లో మాత్రమే ఈ సందడి నెలకొంటుంది.

కొత్త కళ..

ఒకప్పుడైతే ప్రతి పల్లెలో ఎన్నో పూల చెట్లు కనిపించేవి. ముఖ్యంగా ఇంటి ఆవరణలో గోరింట, గన్నేరు, పోకబంతి, చామంతి, బంతి, రుద్రాక్ష, మల్లే, మందారం, నంది వర్ధనం లాంటి రకరకాల మొక్కలుండేవి. వీటి మధ్య ఉండే వాకిలి ప్రతి రోజూ ఊడ్చి, అలుకు చల్లి, అందమైన ముగ్గులు పెడితే ఆ లోగిల్లో అందమే వేరుగా ఉండేది. అంతలా ఆ ఇంటికి కళ వచ్చేది. అందుకే ఒకప్పుడు పల్లెల్లో కనిపించే ఇంటి మట్టిగోడలపై ఎర్రమట్టి అలికి, సున్నంతో ముచ్చటైన ముగ్గులు వేసుకోవడం కనిపించేంది. ఇంటి ముందర ఉండే అరుగులకు జాజుపూసి తెల్లటి సున్నంతో ముగ్గు పెడితే కొన్ని ఏండ్ల వరకు ఉండేవి.

మోడ్రన్ మస్తు మస్తు..

అనేక సంప్రదాయాలు, సంస్కృతులు కనుమరుగవుతున్నా, ముగ్గుకు మాత్రం ప్రాధాన్యత తగ్గడంలేదు. ఈ ముగ్గు శాస్త్రం దినదినం మగువల చేతుల్లో మరింత మెరుగుపడుతూనే ఉన్నది. ఒకప్పుడు నక్షత్రాలు పోలినట్లు సుద్దపిండితో పురుడు పోసుకున్న ముగ్గు, ఇపుడు కొత్త పుంతలు తొక్కుతున్నది. ఒకదానికి మించి మరొకటి, వేటికవే గొప్పగా కనిపిస్తున్నాయి. చుక్కల ముగ్గులు, రకరకాల డిజైన్ల రూపంలో ఆకట్టుకుంటున్నాయి. ఒక్కో ముగ్గు, ఒక్కో రకమైన కాన్సెప్ట్‌తో ఆవిష్కృతమై ఆధునికతకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. నేటి యువతుల సృజనాత్మకతకు అద్దం పడుతున్నాయి. సంప్రదాయ ముగ్గులను కొనసాగిస్తూనే కొత్త రకం ముగ్గులను సృష్టిస్తున్నారు నేటి తరం మగువలు. దేవుళ్లు, స్వాతంత్ర్యోద్యమకారుల రూపాలను, సంస్కృతీ సంప్రదాయాలను ముగ్ధ మనోహరమైన ముగ్గుల్లో ప్రతిబింబిస్తున్నారు. సంక్రాంతి వచ్చిందంటే వివిధ సంస్థలు రకరకాల ముగ్గులు, డిజైన్లను డెవలప్ చేసి, ప్రత్యేక సైట్లలో అందుబాటులో ఉంచుతున్నాయి. సంప్రదాయ ముగ్గును ప్రోత్సహించేందుకు పోటీలు కూడా నిర్వహిస్తున్నాయి. విజేతలకు మంచి బహుమతులు అందిస్తూ మన ప్రాచీన సంస్కృతిని, కళను పరిరక్షిస్తున్నాయి. వీటిస్ఫూర్తితో నేటి ఆధునిక మహిళలు వారి అభిరుచులు, ఆలోచనలకనుగుణంగా కొత్త కొత్త రంగవల్లులకు రూపం పోస్తున్నారు. ఎక్కడ పోటీలు నిర్వహించినా పెద్ద సంఖ్యలో పాల్గొని, తమకున్న ఇష్టాన్ని చాటుతున్నారు.

చెరగని హరివిల్లు..

పాతికేళ్లలో పట్టణీకరణ, నగరీకరణ పెరిగింది. అపార్ట్‌మెంట్ కల్చర్ వచ్చింది. జనారణ్యంలో ఇరుకిరుకుగా బతకాల్సి వస్తున్నది. నాడు ఎవరింటి ముందు చూసినా విశాలంగా వాకిలి కనిపించినా, నేడు బైక్ పార్కింగ్‌కే చోటు కష్టమవుతున్నది. అద్దెకుండే వారికైతే అదీ గగనమే అవుతున్నది. నగరాల్లోనే కాదు, పల్లెటూళ్లలోనూ ఇదే పరిస్థితి. ముగ్గులకు జానెడు స్థలం కూడా దొరకడం లేదు. అయినా ముగ్గు చెదరడం లేదు. ఇంటి ముందు ఉండే గచ్చుపై పశువుల పేడతో కల్లాపి చల్లేందుకు కుదరకపోయినా, నీళ్లతో శుభ్రం చేసి, చాక్‌పీస్‌లతో ముగ్గులు వేస్తున్నారు. కొందరైతే చెరిగిపోని విధంగా రంగులతో రంగవల్లులు వేయిస్తున్నారు. ఇంటిలోపల ముగ్గురాళ్లతోగానీ, సుద్దరాళ్లతో గానీ వేస్తున్నారు. కొందరైతే కొంతకాలం పాటు ఉండేలా పెయింట్‌తో ముగ్గుల డిజైన్లు వేయిస్తున్నారు. కానీ, ఆ ముగ్గు సంస్కృతిని మాత్రం మరిచిపోవడం లేదు.

అనేక ప్రయోజనాలు..

ముగ్గు వల్ల అనేక ప్రయోజనాలుంటాయని మన పెద్దలు చెబుతుంటారు. హేమంత రుతువులో సూర్యుడు భూమికి దూరంగా ఉండడం వల్ల వాతావరణం చల్లగా ఉండి క్రిమికీటకాలు, వ్యాధులు ప్రబలే ప్రమాదముంటుంది. ఇంటి ముంగిళ్లలో ఆవు పేడతో అలుకుచల్లి, సుద్ద లేదా తెల్లపిండితో ముగ్గులు వేయడం వల్ల, ఒక రసాయనిక ప్రక్రియ జరిగి ఆరోగ్యానికి మేలు చేసే ఒకరకమైన వాయువు వెలువడుతుంది. దీని ద్వారా క్రిమికీటకాలు దరిచేరవు. ఇంకా ముగ్గులు వేయడం వెనుక శాస్త్రీయ, ఆరోగ్య, ఆధ్యాత్మిక రహస్యాలు కనిపిస్తాయి.


ఆరోగ్య 'యోగ'ం..

మహిళలు వంగి ముగ్గులు వేయడం వల్ల శరీరానికి వ్యాయామం అవుతుంది. తామెప్పుడో విన్న, చూసిన ముగ్గును గుర్తుకు తెచ్చుకుని వేయడం వలన ధారణ శక్తి పెరుగుతుంది. ముగ్గుల గురించి ఒకరితో ఒకరు చర్చించుకోవడం వల్ల ఇరుగు పొరుగుతో స్నేహం బలపడుతుంది. ప్రశాంత వాతావరణంలో ఏకాగ్రతతో శ్వాసను నియంత్రిస్తూ, వివిధ భంగిమల్లో కూర్చుని ముగ్గులు వేయడం యోగా సాధనే అని యోగా గురువులు చెబుతున్నారు. త్రికోణాసనం, పాదహస్తాసనం, మూలాసనం, పాశాసనం లాంటి భంగిమల్లో కూర్చొని రంగవల్లులు వేయడం ద్వారా యోగా చేసినట్లేనని పేర్కొంటున్నారు.

మనస్తత్వాలు..

వేసే ముగ్గులను బట్టి మహిళల మనస్తత్వాలు తెలుసుకోవచ్చని చెబుతున్నారు మానసిక శాస్త్రవేత్తలు! ముగ్గు గీతలు సన్నగా ఉంటే వారు పొదుపరులనీ, అందానికి ప్రాధాన్యత ఇస్తారనీ, గీతలు దొడ్డుగా ఉంటే వారు నిష్కల్మశ మనస్తత్వం ఉంటుందని అంటున్నారు. లతలు, తీగలు, పూలు, జంతువుల ముగ్గులు వేసే వారు స్నేహ శీలురనీ, ప్రకృతి ప్రేమికులనీ, హాస్య చతురులని చెబుతారు. సూర్యుడు, చంద్రుడు, తామరపూలు తదితర ముగ్గులు వేసే వారు సంప్రదాయాన్ని ఇష్టపడుతారని అంటున్నారు.





ముగ్గు.. ఆడపడుచుల మునివేళ్లలోంచి జాలువారుతుంది! వాకిళ్లలో వర్ణరంజితమవుతుంది! తెలుగింట రంగుల పూదోటను తలపిస్తుంది! ముఖ్యంగా సంకాంత్రి పండుగకు సరికొత్త శోభను తెస్తుంది! అందుకే ఈ ముగ్గు నేటికీ ముచ్చట గొలుపుతున్నది! నేడు ఆధునికతతో జత కలిసి కొత్త పుంతలు తొక్కుతున్నది! ఒక్క వాకిళ్లకే పరిమితం కాకుండా మరెన్నో వస్తువులకు డిజైన్లుగా మారి ఆకర్షిస్తున్నది!

- కరీంనగర్ ప్రతినిధి, నమస్తే తెలంగాణ

మహిళలకు ప్రత్యేకం..



సంక్రాంతి అంటేనే ముగ్గుల పండుగే. పండుగ రోజుతో పాటు మరో రెండు రోజులు ఇంటి పరిసరాలంతా ముగ్గులతో నింపివేస్తాం. మిగతా పండుగల కంటే సంక్రాంతి మహిళలకు ప్రత్యేకం. విద్యార్థులు, యువతులు ఈ పండుగ కోసం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తారు.

-ప్రతిభ, కరీంనగర్

వారం ముందు నుంచే..



సంక్రాంతి పండుగ దగ్గరకు వస్తుందంటే ముగ్గులపై ఆసక్తి పెరుగుతుంది. పేపర్లో వచ్చే ముగ్గులతో పాటు ముగ్గుల పుస్తకాల నుంచి సేకరిస్తాం. వాకిలికి సరిపడే ముగ్గులను ఎంచుకొని వేస్తాం. సంక్రాంతి పండుగ విశిష్టతను తెలిపే ముగ్గులను ఎక్కువగా వేస్తుంటాం.

- స్వర్ణ, కరీంనగర్

సంక్రాంతి గుర్తు చేస్తుంది..



ముగ్గులతో మన సంస్కృతీ సంప్రదాయాలను ముందు తరాలకు చెప్పొచ్చు. ఇప్పటి తరం మహిళలు ప్రతిరోజూ ముగ్గులు వేసేందుకు ఎక్కువగా ఆసక్తి చూపడం లేదు. అమ్మమ్మలు, తాతయ్యలు పండుగల విశిష్టతపై నేటి తరం వారికి అవగాహన కల్పించాలి. సంవత్సరంలో మూడు రోజులైనా మన సంప్రదాయాలను సంక్రాంతి పండుగ గుర్తు చేస్తుంది.

- భూలక్ష్మి, కరీంనగర్

పండుగల విశిష్టత చెప్పాలి..



పండుగల విశిష్టతను నేటితరం వారికి అవగాహన కల్పించాలి. భారతదేశం అంటే సంస్కృతీ సంప్రదాయాలకు నిలయం. పండుగల సందర్భంలోనైనా యువతరానికి వాటి ప్రాముఖ్యత వివరించాలి.

- మంజుల,కరీంనగర్



ముగ్గులతో వ్యాయామం..



ముగ్గులు వేయడం వల్ల ఇంటికి శోభ రావడమే కాకుండా మహిళలకు, యువతులకు మంచి వ్యాయామం అవుతుంది. చేతులను అటూ, ఇటూ కదుపుతూ వేస్తుండడం వల్ల శారీరక శ్రమ అవుతుంది. ఇది ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

- రేణుక, కరీంనగర్

ఇళ్లంతా అందమే..



ప్రతి రోజూ ముగ్గులు వేస్తే ఇంటి ఆవరణ అంతా అందంగా కనబడుతుంది. ఇక సంక్రాతి పండుగ రోజుల్లో ప్రతి రోజూ తీరొక్క రంగులతో ముగ్గులు వేసి వాకిళ్లను నింపేస్తాం. ముగ్గులతోనే పండుగ వాతావరణం కనబడుతుంది.

- శ్రీలత, కరీంనగర్

అనాథలను ఆదుకోవాలి

■ ప్రతి ఒక్కరూ మానవత్వాన్ని చాటాలి
■ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ సతీమణి జమున



హాజరైన మహిళలు



బాలుడికి కేక్ తినిపిస్తున్న మంత్రి సతీమణి జమున

జమ్మికుంట: అనాథలను ఆదుకోవాలనీ, అందుకు ప్రతి ఒక్కరూ మానవత్వాన్ని చాటాలని రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ సతీమణి జమున పిలుపునిచ్చారు. పట్టణంలోని కాటన్ మార్కెట్ యార్డు ఆవరణలో బాల వికాస ఆధ్వర్యంలో అనాథ పిల్లలకు జన్మ దిన వేడుకల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి మంత్రి సతీమణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జమున అనాథ పిల్లలతో మాట్లాడారు. వారి జీవితం గురించి తెలుసుకున్నారు. అనాథలుగా మారిన తీరును చిన్నారుల మాటల్లో విని పలువురు కంటనీరు పెట్టుకున్నారు. తర్వాత పిల్లలతో జమున కేక్ కట్ చేయించారు. అందరికీ కేక్ తినిపించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. తల్లిదండ్రులు క్షణికావేశంతో తీసుకున్న నిర్ణయాల వల్ల పిల్లలు అనాథలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీవితంలో కష్టాలు- సుఖాలు వస్తూ పోతుంటాయనీ, కష్టాలను ఎదుర్కొని నిలబడాలని పిలుపునిచ్చారు. అనాథలను అన్ని రకాలుగా ఆదుకునే ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. అనాథ పిల్లలకు అన్ని రకాలుగా అండనిస్తున్న బాల వికాస నిర్వాహకులను అభినందించారు. అంతకు ముందు జమునకు బాల వికాస నిర్వాహకులు, సభ్యులు స్వాగతం పలికారు. సన్మానించారు. సభ్యులతో జమున కోలాటం ఆడారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పింగిళి రమేశ్, వైస్ చైర్మన్ రాజేశ్వర్‌రావు, ప్రజాప్రతినిధులు, నాయకులు, నిర్వాహకులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో కూలి పనులు చేయిస్తే చర్యలు

■ మండల విద్యాధికారి అశోక్

వీణవంక: బడి ఈడు పిల్లలతో కూలి పనులు చేయిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని మండల విద్యాధికారి అశోక్ హెచ్చరించారు. మండలంలోని వివిధ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు తల్లిదండ్రులు పంపించడం వల్ల వరి నాట్లకు వెళ్తున్నారనీ, దీని ద్వారా పాఠశాలల్లో హాజరు శాతం తగ్గుతున్నదన్నారు. ప్రభుత్వం పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణతా శాతం పెంచేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తుండగా, విద్యార్థుల గైర్హాజరుతో ఇవి వృథా అవుతున్నాయని పేర్కొన్నారు. తల్లిదండ్రుల ఇంటికి వెళ్ళి అడిగితే విద్యార్థులు వరి నాట్లకు వెళ్తున్నారని చెబుతున్నారనీ, పనికి పంపించినందుకు తల్లిదండ్రులపై, పనిలోకి తీసుకున్నందుకు పొలం యజమానిపై, సంబంధిత సీడ్ సంస్థపై కూడా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.విద్యార్థులను బాల కార్మికులుగా గుర్తించి, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

తుమ్మనపల్లిలో మక్క చేను పరిశీలన

హుజూరాబాద్ రూరల్: మండలంలోని తుమ్మనపల్లి గ్రామంలో రైతులు సాగు చేస్తున్న మక్క పంటలను ఏఈవో ఉజ్మనిషాత్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మక్కను గులాబీ రంగు కండం తొలుచు పరుగు ఆశిస్తున్నదనీ, దాని నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. లింగాకర్షక బుట్టలు ఎకరాకు 8 పెట్టాలనీ, అనంతరం ఒక లీటర్ నీటిలో వేపనూనే 5 మిల్లీ లీటర్, 2ఎంఎల్ మోనోక్రోటోపాస్, లేదా కోరాజిన్ 0.3మిల్లీ లీటర్‌ను కలిపి 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలని సూచించారు. అలాగే 3జీ గుళికలను సుడులలో వేసుకోవాలని సూచించారు. ఏఈవో వెంట రైతులు తీగల శ్రీనివాస్, గోపగోని రాజు, పూరెల్లి లింగమూర్తి, గొడిశాల వీరస్వామి, అరెల్లి పెద్దన్న, తీగల చంద్రమౌళి తదితరులు ఉన్నారు.



మక్క పంటను పరిశీలిస్తున్న ఏఈవో ఉజ్మా

ఉచిత వైద్య శిబిరానికి స్పందన



రోగులకు మందులు అందజేస్తున్న మార్కెట్ చైర్మన్ కొండాల్‌రెడ్డి

హుజూరాబాద్ రూరల్: మండలంలోని ఇప్పల నర్సింగాపూర్‌లో ఝాన్సీ రాణీ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హన్మకొండలోని లక్ష్మీనరసింహ హాస్పిటల్ నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన వచ్చింది. శిబిరాన్ని హుజూరాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఎడవెల్లి కొండాల్‌రెడ్డి ప్రారంభించారు. ఆయన చేతుల మీదుగా రోగులకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దండ విక్రమ్‌రెడ్డి, వైద్యులు సంధ్యారాణి, సునీతరాణి, నిఖత్, లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు విజయలక్ష్మి, మెంబర్ ఉషానందిని, డీసీజీ పద్మరావు, డీసీ పద్మజ పాల్గొన్నారు.

బీఎస్పీ కోశాధికారిగా జన్ను రమేశ్ నియామకం



రమేశ్

జమ్మికుంట: బీఎస్పీ హుజూరాబాద్ నియోజకవర్గ కోశాధికారిగా పట్టణానికి చెందిన జన్ను రమేశ్‌ను నియమిస్తూ ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల మల్లేష్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ.. తనను నియమించిన, నియామకానికి సహకరించిన నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి పనిచేస్తానని పేర్కొన్నారు.

నేడు ముగ్గుల పోటీలు

సైదాపూర్: మండల కేంద్రంలోని సైదాపూర్ గ్రామంలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు సర్పంచ్ కనుకుంట్ల విజయకుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

10న ఆదర్శ పాఠశాల వార్షికోత్సవం

సైదాపూర్: మండలంలోని సోమారం ఆదర్శ పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమం ఈ నెల 10న నిర్వహిస్తున్నట్లు స్కూల్ ప్రిన్సిపాల్ ఫర్హానా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లితండ్రులు, గ్రామస్తులు హాజరుకావాలని కోరారు.

'అసత్య ప్రచారం మానుకోవాలి'

జమ్మికుంట: పాఠశాలలో చదువుకునే విద్యార్థి ఆత్మహత్యాయత్నానికి తమకు ఎలాంటి సంబంధం లేదని లోటస్‌పాండ్ పాఠశాల యాజమాన్యం శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. పాఠశాలపై కొందరు చేస్తున్న అసత్య ప్రచారం మానుకోవాలని పేర్కొంది. శివప్రసాద్ అనే పదో తరగతి విద్యార్థి గత నవంబర్ 2నుంచి పాఠశాలకు రాలేదనీ, ఇంటి వద్ద తల్లిదండ్రులతో గొడవ పడి ఇక్కడు వచ్చాడని తెలిపింది. పాఠశాలలో విద్యార్థికి సంబంధించిన ఆధారాలన్నీ తమ వద్ద ఉన్నాయనీ, కొన్ని విద్యార్థి సంఘాల ప్రోద్భలంతో కేసును తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించింది.

'తాగునీటి సమస్య పరిష్కరించాలి'



మహిళలతో మాట్లాడుతున్న కమిషనర్

జమ్మికుంట: కొద్ది రోజులుగా తమకు తాగునీరు రావడం లేదంటూ పట్టణంలోని పలు వార్డులకు చెందిన మహిళలు నగర పంచాయతీ కార్యాలయం ముందు శనివారం ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. స్పందించిన కమిషనర్ అనిసూర్ రషీద్ మహిళలతో మాట్లాడేందుకు వచ్చారు. తాగునీటి సరఫరాలో కలుగుతున్న అంతరాయాన్ని వివరించారు. పైప్‌లైన్ పగిలిపోవడం, మోటార్లు కాలిపోవడం, తదితర విషయాలను తెలిపారు. 10-20రోజులకు కూడా నీరు రాకుంటే ఎలా ఉండగలమని ప్రశ్నించారు. తాగునీటికి ఇబ్బందుల్లేకుండా సరఫరా చేస్తామని కమిషనర్ హామీ ఇవ్వడంతో మహిళలు శాంతించారు. నిరసన విరమించారు.

జంగమ అర్చక సమాఖ్య అడ్‌హక్ కమిటీ ఎన్నిక



జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన శంకరయ్యను సన్మానిస్తున్న సమాఖ్య నాయకులు

హుజూరాబాద్ టౌన్: పట్టణంలోని పద్మనాయక గార్డెన్స్‌లో శనివారం జరిగిన జంగమ అర్చక సమాఖ్య జిల్లా కమిటీ సమావేశంలో అడ్‌హక్ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా మండలంలోని చెల్పూర్‌కు చెందిన భస్మాంగిమఠం శంకరయ్య ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులుగా భంగిమఠం నాగయ్య, బొమ్మకంటి రాజవీరయ్య, కార్యదర్శిగా చౌదరిమఠం వినోద్, కోశాధికారిగా భంగిమఠం ఫణిదర్, ఉపాధ్యక్షులుగా గొల్యాల గంగాధర్, సీమలదారి రాజశేఖర్, సంయుక్త కార్యదర్శులుగా దమ్మరిమఠం విజయ్‌కుమార్, కాయికంటి రాజేశ్, ప్రచార కార్యదర్శిగా నిరుమామిడిమఠం శంకరయ్య, కార్యవర్గ సభ్యులుగా చీమలదారి చంద్రశేఖర్, బస్మాంగి అనిల్‌కుమార్, భంగిమఠం శివప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర జంగమ సమాజ కోశాధికారి గుంటిమఠం జగదీశ్వర్, కార్యదర్శి కాపర్తి లింగమూర్తి తెలిపారు. సమావేశంలో రాష్ట్ర జంగమ అర్చక సమాఖ్య అడ్‌హక్ కమిటీ అధ్యక్షుడు ఆకావరపుమఠం శివప్రసాద్, కార్యదర్శి గణాచారిమఠం సాంబశివ, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ఆనందయ్య, జనగాం జిల్లా అధ్యక్షుడు శివకుమార్, రాజన్నసిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు గొంగళ్ల రవికుమార్, కోశాధికారి మఠం మృత్యుంజయం పాల్గొన్నారు.

'నగారే నాటి పాట' వాయిదా

హుజూరాబాద్ రూరల్: పట్టణంలోని ఈ నెల 10,11,12 తేదీల్లో నిర్వహించతలపెట్టిన 'నగారే నాటి పాట' కార్యక్రమం వాయిదా పడినట్లు నగారే కళాబృందం అధ్యక్షుడు చొల్లేటి రాజన్న, ప్రధాన కార్యదర్శి పిట్టల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి కొలిపాక చంద్రశేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనివార్య కారణాల వల్ల ఈ నిర్ణయం తీసుకున్నామనీ, తిరిగి ఎప్పుడు నిర్వహించేది కళాకారులకు, కళాభిమానులకు తెలియజేస్తామని పేర్కొన్నారు.

శబరిమలకు తరలిన భక్తులు

సైదాపూర్: మండల కేంద్రంతో పాటు, దుద్దనపల్లి గ్రామం నుంచి అయ్యప్పభక్తులు శనివారం శబరిమలకు బయలుదేరి వెళ్లారు. అయ్యప్పస్వాములు ప్రత్యేక పూజలు చేసుకుని ఇరుముళ్ళతో స్వామి దర్శనానికి తరలివెళ్లారు. గురుస్వామి నార్ల అనిల్‌కుమార్, స్వాములు గుండారపు ప్రశాంత్, రాజు, శ్రీనివాస్, శ్రీధర్ తదితరులు ఇందులో ఉన్నారు.



శబరిమలకు వెళ్తున్న భక్తులు

గాలికుంటు నివారణ టీకాలు



టేకుర్తిలో పశువుకు టీకాలు వేస్తున్న వైద్యుడు భగవాన్‌రెడ్డి

ఇల్లందకుంట: మండలంలోని టేకుర్తి గ్రామంలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో 450 పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా పశు వైద్యుడు భగవాన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ సీజన్‌లో ఎక్కువగా పాడి పశువులకు గాలికుంటు వ్యాధి సోకుతుందన్నారు. వ్యాధి నివారణకు ప్రభుత్వం ఉచితంగా టీకాలు వేయిస్తున్నదని చెప్పారు. ఈ అవకాశాన్ని పాడి రైతులు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహిపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

హుజూరాబాద్

ntnews.com ntkarimnagar.com

పట్టణ పరిశుభ్రత.. అందరి బాధ్యత

- ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డి వినియోగించుకోవాలి
- ఇళ్లు, కార్యాలయాల్లో చెత్తబుట్టలు వాడాలి
- నగర చైర్మన్ విజయ్‌కుమార్, కమిషనర్ సమ్మయ్య
- 'స్వచ్ఛ సర్వేక్షన్‌పై' అవగాహన మహార్యాలీ


చౌరస్తాలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

హుజూరాబాద్ టౌన్: పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ, ఇది ప్రజలందరి బాధ్యతగా గుర్తించాలని నగర పంచాయతీ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్, కమిషనర్ వెల్దండి సమ్మయ్య అన్నారు. శనివారం పట్టణంలో వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు, అధికారులు, ప్రజాప్రతినిధులతో 'స్వచ్ఛ సర్వేక్షన్‌పై' అవగాహన మహార్యాలీ నిర్వహించారు. నగర పంచాయతీ వద్ద ప్రారంభమైన మహార్యాలీ అంబేద్కర్ చౌరస్తాకు చేరుకోగా, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డిని ఉపయోగించుకోవాలనీ, బహిరంగ మల మూత్ర విసర్జన మంచిది కాదని పేర్కొన్నారు. నగర పంచాయతీ పౌరసేవలపై రూపొందించిన సిటిజన్ బడ్డీ యాప్‌ను స్మార్ట్‌ఫోన్‌లలో డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. దీని ద్వారా కార్యాలయానికి రాకుండానే ప్రజలు సత్వర సేవలు పొందవచ్చన్నారు. పట్టణానికి చెందిన ప్రతి ఒక్కరూ స్వచ్ఛ సర్వేక్షన్-2018లో భాగస్వాములు కావాలని కోరారు. తడి పొడి చెత్తపై ప్రతి ఇంట్లో, కార్యాలయంలో చెత్త బుట్టలు ఉపయోగించుకోవాలన్నారు. పరిసరాల పరిశుభ్రత పాటించి మురుగు వాడలు లేకుండా చేయాలని కోరారు. కమిషనర్ సమ్మయ్య మాట్లాడుతూ కేంద్ర బృందం నేటి నుంచి పట్టణంలోని ప్రతి పాఠశాల, కళాశాలలను తిరిగి చూసి ర్యాంకులు ప్రకటిస్తుందని చెప్పారు. నగర పంచాయతీకి కేంద్రం నిర్దేశించిన మెరిట్ 4000 మార్కులు పొందేలా అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సాయంత్రం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కళాశాల, పాఠశాలల విద్యార్థులకు స్వచ్ఛ సర్వేక్షన్‌పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ నెల 26న విజేతలకు బహుమతులు అందజేస్తామని చెప్పారు. మహార్యాలీలో నగర పంచాయతీ వైస్ చైర్‌పర్సన్ తాళ్లపల్లి రజిత-శ్రీనివాస్ గౌడ్, ఎస్‌ఐ వెంకట్‌రెడ్డి, మేనేజర్ వేమనరెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, టెక్నికల్ ఆఫీసర్ సాంబరాజు, జూనియర్ అసిస్టెంట్లు భూమానందం, మధుసూదన్, సానిటరి ఇన్‌స్పెక్టర్ అనిల్, ప్రతాప రాజు, ఆరెల్లి రమేశ్ తదితరులతో పాటు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల, కళాశాల నిర్వాహకులు, యజమానులు పాల్గొన్నారు.


పట్టణంలో ర్యాలీ తీస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

పాఠశాలలను సందర్శించిన రాష్ట్ర పరిశీలకులు


కస్తూర్బా ప్రిన్సిపాల్‌తో మాట్లాడుతున్న రాష్ట్ర అబ్జర్వర్ స్వామి

జమ్మికుంట: ప్రభుత్వ ఆదేశాల మేరకు 3ఆర్ఎస్ రాష్ట్ర అబ్జర్వర్ ఎన్ఎంఎం స్వామి, బృందం శనివారం మండలంలోని కొత్తపల్లి, పట్టణంలోని కస్తూర్బా పాఠశాలలను సందర్శించింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కస్తూర్బా ప్రిన్సిపాల్‌తో మాట్లాడారు. 3ఆర్ఎస్‌కు సంబంధించిన ప్రీ టెస్టు, ప్రో టెస్టుకు గల వ్యత్యాసాలను పరిశీలించారు. విద్యార్థుల స్థాయిని అంచనా వేశారు. నిరంతర సమగ్ర మూల్యాంకనం పనితీరుపై పరీక్షలు చేశారు. వాటి లక్ష్యాలను గురించి మాట్లాడారు. మార్పులు, చేర్పులు కోరుతున్నారా.. అని ఉపాధ్యాయుల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఇటీవల పిల్లలకు బ్యాగుల బరువు తగ్గిస్తూ ఇచ్చిన జీవో అమలుపై ఆరా తీశారు. అన్ని అంశాలకు సంబంధించిన విషయాలను ఉపాధ్యాయుల నుంచి రాత పూర్వకంగా నివేదికను తీసుకున్నారు. అనంతరం అబ్జర్వర్ స్వామి మాట్లాడుతూ.. నివేదికలను ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు. రాష్ట్ర అబ్జర్వర్‌తో పాటు సభ్యుడు శ్రీనివాస్, మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్, ఆయా పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ఉన్నారు.

విజ్ఞాన యాత్రలో ఆదర్శ పాఠశాల విద్యార్థులు


కాకతీయ కళాతోరణం వద్ద విద్యార్థులు

వీణవంక: మండలంలోని ఘన్ముక్ల ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఆర్ఎంఎస్ఏ సౌజన్యంతో విద్యావిజ్ఞాన యాత్రలో భాగంగా శనివారం ఒక రోజు పర్యటన కోసం వరంగల్ వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా ప్రాంతీయ సైన్స్ కేంద్రం, వన విజ్ఞాన్, వరంగల్ కోట, వెయ్యి స్తంభాల దేవాలయాన్ని విద్యార్థులు సందర్శించారని పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. కాకతీయుల కాలం నాటి శిల్పకళా నైపుణ్యం, చారిత్రక కట్టడాలు, వన విజ్ఞాన్ మినీ జూలో పక్షులు, జంతువులు, వృక్షాలను విద్యార్థులు ఆసక్తిగా తిలకించారని పేర్కొన్నారు. విద్యా విజ్ఞాన యాత్రలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హఫీజుద్దీన్, శ్రీదేవి, డాక్టర్ శేషయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.

పట్టుగూళ్ల పెంపకంతో అధిక లాభాలు

- హార్టికల్చర్, పట్టుపరిశ్రమ డీఈ శ్రీనివాస్
- తుమ్మనపల్లి గ్రామంలో షెడ్‌ల పరిశీలన


తుమ్మనపల్లిలో పటుగూళ్ల పెంపకాన్ని పరిశీలిస్తున్న డీఈ

హుజూరాబాద్ రూరల్: రైతులు పట్టుగూళ్ల పెంపకంతో అధిక లాభాలు సాధించవచ్చని హార్టికల్చర్, పట్టుపరిశ్రమ డీఈ శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని తుమ్మనపల్లి గ్రామంలో పట్టుగూళ్ల పెంపకం రేరింగ్ షెడ్‌లను ఆయన పరిశీలించారు. రైతులకు పలు సలహాలు సూచనలు అందజేశారు. పట్టుగూళ్ల పెంపకంతో నెల నెలా సాఫ్ట్‌వేర్ ఉద్యోగి వేతనంతో సమానంగా సంపాదించవచ్చన్నారు. రైతులు అన్ని పంటల కన్నా ఎక్కువ ప్రతిఫలం పొందవచ్చన్నారు. మల్బరీ సాగుకు ప్రభుత్వం సబ్సిడీపై పనిముట్లు అందిస్తున్నదనీ, పురుగుల పెంపకం కోసం షెడ్ నిర్మించుకునే అవకాశం కల్పిస్తున్నదని చెప్పారు. తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో మల్బరీ సాగు చేయవచ్చన్నారు. ఉపాధి హామీ కింద మల్బరి నర్సరీని పెంచడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వం పట్టుపరిశ్రమపై ప్రత్యేక దృష్టి సారించిందనీ, పట్టుపురుగుల పెంపకం చేస్తున్న రైతుల సమస్యలు వెంటనే పరిష్కరిస్తామన్నారు. అనంతరం ఉపాధి హామీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టు పరిశ్రమ టెక్నికల్ అసిస్టెంట్ వెంకట్‌రెడ్డి, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ సౌజన్య, స్థానిక సర్పంచ్ సమ్మయ్య, రైతులు నిమ్మల స్వామిరెడ్డి, నర్ర స్వామిరెడ్డి, సామ రాజు, సామల ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఈటల జన సేన ఆవిర్భావ వేడుకలు


మానసిక వికలాంగులకు పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

జమ్మికుంట: ఈటల జనసేన 7వ ఆవిర్భావ వేడుకలు టీఆర్ఎస్వీ నాయకుల ఆధ్వర్యంలో శనివారం స్థానిక సత్యసాయి మానసిక వికలాంగుల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేశారు. విద్యార్థులకు తినిపించారు. నాయకులు ఒకరికొకరు తినిపించుకున్నారు. తర్వాత విద్యార్థులకు కేక్, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. ఈటల జనసేన వ్యవస్థాపక అధ్యక్షుడు నరేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి రాజేందర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై హర్షం వ్యక్తం చేశారు. మంత్రికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొమ్ము అశోక్, జువ్వాజి కుమార్, కోడం రాజు, వెంకటేశ్, అఖిల్, ప్రశాంత్, సందీప్, ధనుంజయ్, అరవింద్, రాజేందర్ పాల్గొన్నారు.

పట్టణంలో గ్యార్వీ షరీఫ్ ఉత్సవం

జమ్మికుంట: పట్టణంలోని రజా యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్యార్వీ షరీఫ్ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హజ్రత్ గౌసీఆజమ్ జెండాను భక్తి శ్రద్ధలతో డప్పు చప్పుళ్ల మధ్య, ఆటాపాటలతో ఊరేగించారు. జెండాను స్థానిక గుల్జార్ మసీద్ ఆవరణలో ఏర్పాటు చేశారు. అన్నదానం చేశారు. మత గురువులు ఖురాన్ సూక్తులు బోధించారు. కార్యక్రమంలో గుల్జార్ మసీద్ అధ్యక్షుడు ఎంఏ హుస్సేన్, అక్బర్ జానీ, పర్వేజ్, షబ్బీర్, చాంద్, ఆబిద్, పాషా పాల్గొన్నారు.


గ్యార్వీ షరీఫ్ ఉత్సవంలో యువకులు



పాఠశాల ఆవరణలో గడ్డి మొక్కలు తొలగిస్తున్న విద్యార్థులు

విద్యార్థుల శ్రమదానం

సైదాపూర్: మండలంలోని జాగీర్‌పల్లి ప్రాథమిక పాఠశాల పరిసరాల్లో సైదాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు శనివారం శ్రమదానం చేశారు. పాఠశాల పరిసర ప్రాంతాల్లోని ముళ్లచెట్లను, చెత్తను తొలగించి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తొంట రవీందర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ శంకర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్రాంతి శుభాకాంక్షలతో...

ఈ నెల 10న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 MM A/C ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

దేవి 70 MM A/C ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

సంధ్య 35 MM A/C ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ (2 DAYS)

SVC మహాలక్ష్మి 70 ఎంఎం - కొత్తపేట్ | శాంతి 70 ఎంఎం - నారాయణగూడ | SVC మహాలక్ష్మి 35 ఎంఎం - కొత్తపేట్

SVC సంగీత - ఆర్.సి.పురం | SVC ఈశ్వర్ - అత్తాపూర్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ
PVR పివిఆర్ - బంజారాహిల్స్
PVR పివిఆర్ ఇన్ఆర్బిట్‌మాల్-మాదాపూర్
PVR పివిఆర్ - పంజాగుట్ట
PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
Cinépolis సినీపోలిస్-కూకట్‌పల్లి
Cinépolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ -అత్తాపూర్
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
సినీప్లానెట్ - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్
ASIAN రాధిక - కాప్రా
ASIAN M CUBE - అత్తాపూర్
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
లక్ష్మీకళ - మూసాపేట్
షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్
సినీటౌన్ - మియాపూర్
టివోళి - సికింద్రాబాద్

తారకరామ - కాచిగూడ
పద్మావతి - కాచిగూడ
రామకృష్ణ - అబిడ్స్
మంజు - సికింద్రాబాద్
అంజలి - సికింద్రాబాద్
భ్రమరాంబ - కూకట్‌పల్లి
మల్లిఖార్జున - కూకట్‌పల్లి
శివపార్వతి - కూకట్‌పల్లి
అర్జున్ - కూకట్‌పల్లి
విశ్వనాథ్ - కూకట్‌పల్లి
రాజధాని కాంప్లెక్స్ 70 ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్
వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్
మెగా - దిల్‌సుఖ్‌నగర్
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్
శ్రీరాములు 70 - మూసాపేట్
రాఘవేంద్ర 70 - మల్కాజ్‌గిరి
రాఘవేంద్ర 35 - మల్కాజ్‌గిరి
రాఘవేంద్ర డీలక్స్ - మల్కాజ్‌గిరి
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి
శారద - కాప్రా
SVR'S శివశక్తి - కాప్రా
భుజంగ - జీడిమెట్ల
రంగ - జీడిమెట్ల

శ్రీసాయిరాజ - ముషీరాబాద్
గోకుల్ - ఎర్రగడ్డ
నాగేంద్ర - కర్మన్‌ఘాట్
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్
ఇంద్ర - కర్మన్‌ఘాట్
జ్యోతి - ఆర్.సి.పురం
శ్రీలత - ఆర్.సి.పురం
శ్రీదేవి - ఆర్.సి.పురం
శ్రీకృష్ణ - ఉప్పల్
శ్రీనివాస - ఉప్పల్
రాజ్యలక్ష్మి - ఉప్పల్
లక్ష్మీకళామందిర్ - అల్వాల్
నర్తకి - అల్వాల్
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్
సెన్సేషన్ ఇన్సోమ్నియా - ఖైరతాబాద్
శ్రీరమణ 35 - అంబర్‌పేట్
శ్రీరమణ 70 - అంబర్‌పేట్
సుష్మ - వనస్థలిపురం
సంపూర్ణ - వనస్థలిపురం
విష్ణు - వనస్థలిపురం


రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
వైజయంతి - నాచారం
సాయిరంగ - మియాపూర్
అంబ - మెహదీపట్నం
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌజ్
విజేత - బోరబండ
సత్యం - అమీర్‌పేట్
BR హైటెక్ - మాదాపూర్
సూపర్ - బాలాపూర్
ఆరాధన - తార్నాక
విమల్ - బాలానగర్
కళ్యాణి మూవీమ్యాక్స్ - బోయిన్‌పల్లి
యాకుత్ మహల్ - యాకుత్‌పుర
విజయలక్ష్మి - మహేశ్వరం
SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు
రుక్మిణి - పటాన్‌చెరు
వెంకట్రామ - కాచిగూడ
శ్రీరామ - బహదూర్‌పుర

గెలాక్సీ - టోలిచౌకి
యాదగిరి - సంతోష్‌నగర్
ప్రియా - మల్లేపల్లి
శ్రీదేవి - చిలకలగూడ
శ్రీప్రేమ - తుక్కుగూడ
కృష్ణ సినిమా - నాగారం
స్వప్న 70 - కాటేదాన్
స్వప్న 35 - కాటేదాన్
సంతోష్ - ఇబ్రహీంపట్నం
జగదాంబ - ఘట్‌కేసర్
జ్యోతి - ఐడిఏ బొల్లారం
కృష్ణ సినిమా - అలియాబాద్
సెలక్ట్ - మచ్చబొల్లారం
వెంకటసాయి - కీసర
లక్ష్మి - శంషాబాద్
గణేష్ - శంషాబాద్
వెంకటేశ్వర - మేడ్చల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

సంక్రాంతి శుభాకాంక్షలతో...

ఈ నెల 12న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 MM A/C ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

భ్రమరాంబ 70 ఎంఎం - కూకట్‌పల్లి | కోణార్క్ 70 ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్

ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ సినీప్రైడ్ -మూసాపేట్ | ASIAN LAXMIKALA CINEPRIDE శశికళ సినీప్రైడ్ -మూసాపేట్

సత్యం 70 ఎంఎం - అమీర్‌పేట్ | ప్రశాంత్ 70 ఎంఎం - సికింద్రాబాద్ | స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్

ASIAN GPR MULTIPLEX జిపిఆర్-కూకట్‌పల్లి	ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ - ఉప్పల్	ASIAN RADHIKA MOVIEPLEX రాధిక- కాప్రా	ASIAN CINEMAS ATTAPUR M CUBE - అత్తాపూర్
ASIAN SHIVA GANGA CINEPLEX శివగంగ - దిల్‌సుఖ్‌నగర్	INOX LIVE THE MOVIE BANJARA HILLS ఐనాక్స్ - బంజారాహిల్స్	BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్	MULTIPLEX VIJAYA LAKSHMI L.B.NAGAR విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
Cine Planet Multiplex సినీప్లానెట్ - కొంపల్లి	INOX LIVE THE MOVIE M.P.MALL - KACHIGUDA ఐనాక్స్ MP MALL - కాచిగూడ	BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్	Cinetown MIYAPUR సినీటౌన్ - మియాపూర్
PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్	PVR CINEMAS పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్	Cinépolis సినీపోలిస్-కూకట్‌పల్లి	T² తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్
PVR CINEMAS పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి	PVR CINEMAS పివిఆర్ -పంజాగుట్ట	Cinépolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి	ASIAN SHAH SHAHENSHAH షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
PVR CINEMAS పివిఆర్ - బంజారాహిల్స్	MIRAJ CINEMAS మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	Cinépolis మంత్రామాల్ -అత్తాపూర్	ASIAN CINEMAS శ్రీదేవి మాల్ - హన్మకొండ
			GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్	అంబ - మెహదీపట్నం	సెన్సేషన్ ఇన్సోమ్నియా - ఖైరతాబాద్
రంగ - జీడిమెట్ల	శ్రీదేవి - ఆర్.సి.పురం	ఆరాధన - తార్నాక	SVC మహాలక్ష్మి - కొత్తపేట్
	రాజ్యలక్ష్మి - ఉప్పల్	నాగేంద్ర - కర్మన్‌ఘాట్	కుమార్ 70- కాచిగూడ
విమల్ - బాలానగర్	సంతోష్ 70- అబిడ్స్	మెట్రో - బహదూర్‌పుర	రుక్మిణి - పటాన్‌చెరు
విష్ణు - వనస్థలిపురం	శివరంజని - ఇస్నాపూర్	శ్రీ సాయిపూజ - సూరారం	లక్ష్మి 70- శంషాబాద్

మరియు మీ అభిమాన థియేటర్లలో... GLOBAL CINEMAS **GLOBAL CINEMAS LLP**

బాధిత కుటుంబానికి బియ్యం పంపిణీ


బియ్యం బస్తాను అందజేస్తున్న క్లబ్ సభ్యులు

గంగాధర రూరల్: ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న సర్వారెడ్డిపల్లికి చెందిన తాటి ఆంజయ్య కుటుంబానికి జనవాహినీ యూత్‌క్లబ్ సభ్యులు శనివారం 50 కిలోల బియ్యం పంపిణీ చేశారు. టీఆర్‌ఎస్ మైనార్టీ సెల్ మండలాధ్యక్షులు ఎండీ జకీర్, ఉపసర్పంచ్ ముద్దం రమేశ్, యూత్ అధ్యక్షుడు చంద్రశేఖర్, సభ్యులు శ్రీ నివాస్, తిరుపతి, జనార్దన్, వెంకటేశ్, మహేశ్, రఘు, షబ్బీర్, కిరణ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ ఎదుట ఒకరి బైండోవర్

శంకరపట్నం: అంబాల్‌పూర్‌కు చెందిన ఒకరిని పోలీసులు శనివారం బైండోవర్ చేశారు. ఎస్‌ఐ ఎల్లయ్య గౌడ్ వివరాల ప్రకారం బోదాసు వెంకటి అనే వ్యక్తి ఓ బైక్ నుంచి పెట్రోల్ తీస్తుండగా గ్రామంలో ఉన్న సీసీ కెమెరాలో రికార్డయింది. ఇలాంటివి తిరిగి చేయకుండా ఇతనిపై నిఘా పెట్టేందుకు ఆయన్ను తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి, పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, సీఎంవో కార్యదర్శి స్మితా సబర్వాల్, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, రసమయి బాలకిషన్, పుట్ట మధు, దాసరి మనోహర్ రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ, జేసీ బద్రి శ్రీనివాస్, అధికారులు

30లోగా 'భగీరథ' బల్క్ వాటర్ ఇవ్వాలి


ఎల్ఎండీ వద్ద నిర్మించిన వాటర్ ట్యాంక్


ఎల్ఎండీ వద్ద నిర్మించిన వాటర్ ట్యాంక్


రా వాటర్ కలెక్షన్ వెల్‌ను పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు


ఫొటో ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న మంత్రులు, ప్రజాప్రతినిధులు

- ఉమ్మడి జిల్లా అధికారులకు మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి ఆదేశం
- మంత్రులు తుమ్మల, ఈటలతో కలిసి ఎల్ఎండీకాలనీలో సమీక్ష
- హాజరైన సీఎం కార్యాలయ కార్యదర్శి స్మితా సబర్వాల్, ఎమ్మెల్యేలు
- యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి : మంత్రి ఈటల రాజేందర్

(కరీంనగర్ ప్రతినిధి, నమస్తే తెలంగాణ)

మిషన్ భగీరథ ద్వారా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అన్ని గ్రామాలకు ఈ నెల 30లోగా బల్క్ వాటర్ అందించాలని మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం ఆయన రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, రాష్ట్ర సాంస్కృతిక సారథి రసమయి బాలకిషన్, ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి స్మితా సబర్వాల్, మిషన్ భగీరథ ఇంజినీర్లతో కలిసి ఎల్ఎండీ వద్ద నిర్మించిన మిషన్ భగీరథ రా వాటర్ కలెక్షన్ వెల్‌ను పరిశీలించారు. అనంతరం తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీకాలనీలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా మిషన్ భగీరథ పనుల ప్రగతిపై సంబంధిత ఇంజనీర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎవరూ ఊహించని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు మిషన్ భగీరథ పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టారని తెలిపారు. తాగునీటి కోసం ప్రతిరోజూ కష్టాలు అనుభవిస్తున్న మహిళలకు ఇచ్చిన మాటను త్వరలోనే నిలబెట్టుకోబోతున్నారని చెప్పారు. రూ 21 వేల కోట్ల ఖర్చుతో రాష్ట్రంలోని 24 వేల ఆవాసాలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఈ పథకాన్ని చేపట్టినట్లు వివరించారు. ఈ నెల 12 నుంచి అన్ని సెగ్మెంట్లలో ట్రయల్‌రన్ కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిధిలోని అన్ని సెగ్మెంట్ల వారీగా ఆయన సమీక్ష నిర్వహించారు. ఎల్ఎండీ నుంచి 664 హ్యాబిటేషన్లకు నీరు అందిస్తున్నామన్నారు. ఎల్ఎండీ వద్ద గల వాటర్ కలెక్షన్ వెల్‌లో ఈ నెల 15లోగా మోటారు పంపుల బిగింపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందులో మానకొండూర్ నియోజకవర్గ పరిధిలోని 230 హ్యాబిటేషన్లకు జనవరి 22న బల్క్ వాటర్ ట్రయల్ రన్ నిర్వహిస్తామని చెప్పారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని 291 హ్యాబిటేషన్లకు ఎల్ఎండీ నుంచి సరఫరా జరుగుతుందనీ, ఈ సెగ్మెంట్‌లో పెండింగ్‌లో ఉన్న 7-8 కిలో మీటర్ల పైప్‌లైన్ పనులు సత్వరమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు అదనపు టీంలు ఏర్పాటు చేసి పనులు పూర్తి చేయాలన్నారు. ఈ నెల 25 న ట్రయల్ రన్ నిర్వహించాలని సూచించారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని 133 హ్యాబిటేషన్లకు ఈ నెల 25న ట్రయల్ రన్ నిర్వహించాలన్నారు. కరీంనగర్ నియోజకవర్గంలోని 56 హ్యాబిటేసన్లలో పనులు పూర్తయ్యాయనీ, ట్రయల్ రన్ కూడా నిర్వహించినట్లు తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని 108 గ్రామాలకు తాగునీరు అందించేందుకు 8 కిలోమీటర్ల పైపులైన్ మిగిలి ఉందనీ, దానిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ఈ నెల 25న ట్రయల్‌రన్ నిర్వహించాలని ఆదేశించారు. రామగుండం నియోజకవర్గంలోని 50 హ్యాబిటేషన్లకు నీరు అందించేందుకు 20న ట్రయల్ రన్ నిర్వహిస్తామన్నారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలో పైపులైన్ నిర్మాణ పనులు పూర్తయినట్లు తెలిపారు. మంథని నియోజకవర్గంలో 151 హ్యాబిటేషన్లకు 25న ట్రయల్‌రన్ నిర్వహించాలని ఆదేశించారు. సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లో 468 హ్యాబిటేషన్లలో పనులు పూర్తయ్యాయనీ, 15న ట్రయల్ రన్ నిర్వహించాలని సూచించారు. చొప్పదండి నియోజకవర్గంలోని 163 హ్యాబిటేషన్లలో 25న ట్రయల్‌రన్ నిర్వహించాలన్నారు. డబ్బా సెగ్మెంట్లలో జనవరి 20 వరకు పనులు పూర్తి చేసి 22న ట్రయల్ రన్ నిర్వహించాలని ఆదేశించారు. ట్రయల్ రన్‌లు నిర్వహించినపుడు సంబంధిత శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని సూచించారు. గ్రామాలకు మిషన్ భగీరథ నీరు చేరిన తర్వాత ఇంట్రావిలేజ్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. కొత్త పైపులైన్ల నిర్మాణం ఓహెచ్ఎస్ఆర్‌లు కొత్త ఎస్ఎస్ఆర్ రేట్ల ప్రకారం మంజూరు ఇవ్వాలని సూచించారు. రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ కొత్తగా జిల్లాలో మంజూరైన జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూమి కొత్త చట్టం ప్రకారం సేకరించాలని కలెక్టర్లకు సూచించారు. అనంతరం ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, ఈటల రాజేందర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్, ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ, ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి, జడ్పీ అధ్యక్షురాలు తుల ఉమ, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పుట్ట మధు, దాసరి మనోహర్‌రెడ్డి, విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, కరీంనగర్ ఇన్‌చార్జి కలెక్టర్ శరత్, సిద్దిపేట కలెక్టర్ వెంకట్రాంరెడ్డి, కరీంనగర్ జేసీ బద్రి శ్రీనివాస్, ట్రైనీ కలెక్టర్ ప్రావీణ్య, డీఆర్వో అయేషా మస్రత్‌ఖానం, ఆర్డీవో రాజాగౌడ్, మిషన్ భగీరథ ఈఎన్సీ సురేందర్‌రెడ్డి, సీఈ జగన్‌మోహన్‌రెడ్డి, ఎస్ఈలు శ్రీనివాసరావు, అమరేంద్ర, ఉమ్మడి జిల్లాల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


సమీక్షా సమావేశంలో హాజరైన అధికారులు


మిషన్ భగీరథ పనులను పరిశీలిస్తున్న మంత్రి తుమ్మల, వేముల ప్రశాంత్‌రెడ్డి, స్మితా సబర్వాల్, రసమయి

యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

- మంత్రి ఈటల రాజేందర్


మిషన్ భగీరథ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ అధికారులను ఆదేశించారు. సమీక్ష తర్వాత వచ్చిన ఆయన మిషన్ భగీరథ పనుల ప్రగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఈ నెలాఖరులోగా అన్ని సెగ్మెంట్లలో ట్రయల్ రన్స్ నిర్వహించి బల్క్ వాటర్ సరఫరా చేస్తామని స్పష్టం చేశారు. పథకం రెండో దశలో చేపట్టిన అంతర్గత పైప్‌లైన్ల నిర్మాణం కూడా త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. వచ్చే వానా కాలంలోగా అన్ని గ్రామాలకు శుద్ధ జలాలను సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. అంతర్గత పనులు చేపట్టిన ఏజెన్సీలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తక్షణమే పరిష్కరించాలని


చర్చిస్తున్న మంత్రులు తుమ్మల , ఈటల

ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలకు మంత్రి సూచించారు. నిరంతరం పనిచేసి అన్ని గ్రామాలకు తాగునీరు అందించాలని అధికారులను కోరారు. సిద్దిపేటను ఆదర్శంగా తీసుకుని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. ఇంటింటికీ శుద్ధ జలం అందిస్తేనే వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడుగుతామని సీఎం కేసీఆర్ చెప్పిన మాటలను మంత్రి గుర్తు చేశారు. ఈ కార్యక్రమాల్లో చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్, రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్, ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ, ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి, జడ్పీ అధ్యక్షురాలు తుల ఉమ, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పుట్ట మధు, దాసరి మనోహర్‌రెడ్డి, కే విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, కరీంనగర్ ఇన్‌చార్జి కలెక్టర్ శరత్, సీపీ కమలాసన్‌రెడ్డి, మిషన్ భగీరథ ఈఎన్సీ సురేందర్ రెడ్డి, ఎస్ఈ జగన్మోహన్‌రెడ్డి, ఎస్ఈలు అమరేంద్ర, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు వరం ఐటీ టవర్

- రేపే మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా శంకుస్థాపన
- ఎమ్మెల్యే గంగుల కమలాకర్



పైలాన్ నమూనా చిత్రం


ఐటీ టవర్ నిర్మాణ స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్

టవర్‌సర్కిల్ : కరీంనగర్‌లో నిర్మించబోయే ఐటీ టవర్ నిరుద్యోగులకు వరంగా మారనున్నదనీ, చదువుకున్న ప్రాంతంలోనే గొప్పగా ఉద్యోగం చేసుకోనే అవకాశం రానున్నదని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తెలిపారు. ఈ నెల 8న నగర శివారులోని ఉజ్వల పార్కు సమీపంలో రాష్ట్ర మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ఐటీ టవర్‌కు శంకుస్థాపన చేయనున్న సందర్భంగా శనివారం నిర్మాణ స్థలాన్ని నగర మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్‌తో కలిసి ఆయన పరిశీలించారు. శంకుస్థాపన అనంతరం జరిగే బహిరంగసభకు అన్ని ఏర్పాట్లూ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కేటీఆర్ ఐటీ శాఖ బాధ్యతలు చేపట్టాక తక్కువ మాట్లాడుతూ ఎక్కువ అభివృద్ధి పనులు చేస్తున్నారని చెప్పారు. ఇక్కడి విద్యార్థులంతా ఇంజినీరింగ్, ఎంబీఏ పూర్తిచేసి ఇతర నగరాలకు వెళ్లి ఉద్యోగాలు చేస్తున్నారనీ, ఎక్కడ చదివితే అక్కడే ఉద్యోగాలు చేయాలనే ఉద్దేశంతో మంత్రి కేటీఆర్ కరీంనగర్‌లో ఐటీ టవర్ ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రం మొత్తంలో జీ ప్లస్ 2తో రూ.12.5 కోట్లు మంజూరు చేస్తే, కరీంనగర్‌లో మాత్రం జీ ప్లస్ 4తో రూ.25 కోట్లతో ఐటీ టవర్ మంజూరు చేసినట్లు వివరించారు. ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఈ ప్రాజెక్టును సోమవారం మంత్రులు కేటీఆర్, ఈటల రాజేందర్, ఎంపీ వినోద్‌కుమార్ శంకుస్థాపన చేస్తారనీ, అనంతరం బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. ఇప్పటికే కాంట్రాక్ట్ ఏజెన్సీ పనులు మొదలుపెట్టి మట్టి పరీక్షలు చేస్తున్నదనీ, 9 నెలల్లోపే ఐటీ టవర్ పనులు పూర్తి చేసి, సుమారు వెయ్యి మందికి ఉద్యోగ అవకాశం కల్పిస్తామని చెప్పారు. ఇక్కడికి 8 నుంచి 9 పెద్ద కంపెనీలు వచ్చేందుకు ఆసక్తి చూపుతున్నాయని తెలిపారు.

చరిత్రలో గుర్తుండిపోయేలా పైలాన్: ఎమ్మెల్యే

రాష్ట్రంలో ఒక నగరానికి రూ.250 కోట్లు రెండు విడతల్లో కేటాయించడం చరిత్రాత్మకమనీ, దానికనుగుణంగా చరిత్రలో నిలిచిపోయేలా నగరంలో పైలాన్‌ను నిర్మిస్తామని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడత రూ.100 కోట్లు, రెండో విడత రూ.147 కోట్లు, స్పెషల్ జీవో ద్వారా రూ.3 కోట్లు కేటాయించిన సందర్భంగా నగరంలోని వన్‌టౌన్ చౌరస్తాలో ఏర్పాటు చేస్తున్న పైలాన్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐటీ టవర్ శంకుస్థాపన అనంతరం 12.30 గంటలకు ఈ పైలాన్‌ను ప్రారంభిస్తారని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కరీంనగర్‌పై ఉన్న ప్రేమతో మొట్టమొదటిసారి కరీంనగర్ సిటీ రెనోవేషన్ రూపేణా ప్రధాన రహదారులకు రూ.105 కోట్లు ఇచ్చారని తెలిపారు. ప్రతియేటా ప్రభుత్వం నుంచి వచ్చే నిధుల్లో మొదటి విడత రూ.100 కోట్లు ఇస్తున్నదని చెప్పారు. రెండో విడతలో రూ.147 కోట్లు కోరగా వెనుకాడకకుండా మంజూరు చేశారని గుర్తు చేశారు. 2019 ఎన్నికలకు ముందే నగర అభివృద్ధి పనులతో పాటు ఐటీ టవర్, కేబుల్ స్టెయిడ్ బ్రిడ్జి, మానేరు రివర్‌ఫ్రంట్, ఆర్‌అండ్‌బీ రహదారులు అన్నీ పూర్తి చేసి ప్రజల నుంచి శభాష్ అనిపించుకుంటామని స్పష్టం చేశారు. మేయర్ రవీందర్‌సింగ్, డిప్యూటీ మేయర్ రమేశ్, కార్పొరేటర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు మహిపాల్ పాల్గొన్నారు.

ఎస్సారార్ అధ్యాపకుడికి అవార్డు


డాక్టర్ వీ శ్రీనివాస్

కలెక్టరేట్: స్థానిక ఎస్సారార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుడు డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్‌కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నానికి చెందిన 'మదర్‌థెరిస్సా సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్' రాష్ట్ర స్థాయిలో గురుబ్రహ్మ అవార్డును ప్రకటించింది. శ్రీనివాస్ జిల్లాలో విద్యారంగం, సామాజికసేవా కార్యక్రమాలకు గుర్తింపుగా అవార్డును ఇచ్చినట్లు సంస్థ అధ్యక్షుడు కే కృష్ణమూర్తి పంపిన లేఖలో తెలిపారు. డాక్టర్ శ్రీనివాస్‌ను కళాశాల ప్రిన్సిపాల్ నితిన్, అధ్యాపకులు శనివారం అభినందించారు.

ఎస్ఐకి అభినందనలు


ఎస్ఐకి పుష్పగుచ్ఛం ఇస్తున్న నాయకులు

శంకరపట్నం: కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ ఎల్లయ్యగౌడ్‌కు స్థానిక వైసీపీ నాయకులు శనివారం పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. శాంతి భద్రతల నియంత్రణలో నూతన ఎస్ఐ తనదైన ముద్ర వేయాలని వారు ఆకాంక్షించారు. ఎస్ఐని కలిసిన వారిలో వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పావురాల కనుకయ్య, మండలాధ్యక్షుడు సురేశ్, నాయకులు గుర్రం కార్తీక్‌గౌడ్, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

సభను జయప్రదం చేయాలి

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి

హౌసింగ్‌బోర్డుకాలనీ: జిల్లా కేంద్రంలో ఐటీ టవర్‌కు ఈ నెల 8న రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ భూమి పూజ చేయనున్న సందర్భంగా నిర్వహించే బహిరంగ సభకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరై జయప్రదం చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. నగరంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఐటీ హబ్ ఏర్పాటుకు ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్, ఎంపీ వినోద్‌కుమార్, జడ్పీ అధ్యక్షురాలు తుల ఉమ, స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు తీవ్ర కృషి చేశారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రవీందర్‌రెడ్డి వెంట జిల్లా ప్రణాళికా కమిటీ సభ్యుడు తిరుపతినాయక్, టీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ పొన్నం అనిల్‌గౌడ్, నాయకులు మధుసూదన్‌రెడ్డి, ఫహాద్, నోముల హహేందర్‌రెడ్డి, రాజు, ఆంజనేయులు, వేణుమాధవ్, సాయి, మణిదీప్, తేజ, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో రాష్ట్ర బృందం తనిఖీ


రికార్డులు పరిశీలిస్తున్న బృంద సభ్యులు

చిగురుమామిడి: మండలంలోని ములుకనూర్, నవాబ్‌పేట్, చిగురుమామిడిలోని ప్రభుత్వ, కేజీబీవీ పాఠశాలలను రాష్ట్ర పరిశీలకుల బృందం శనివారం తనిఖీ చేసింది. పాఠశాలల్లో రికార్డులు, విద్యార్థులకు బోధిస్తున్న పాఠాలు, విద్యార్థుల నోట్‌బుక్స్, పాఠశాలల్లో అమలవుతున్న వివిధ కార్యక్రమాలను బృందం సభ్యులు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడారు. ఈ బృందంలో రాష్ట్ర పరిశీలకుడు ఉమామహేశ్వర్, జిల్లా మానిటరింగ్ సభ్యుడు ఏనుగు ప్రభాకర్, ఎంఈఓ విజయలక్ష్మి, హెచ్ఎంలు చీల పద్మ, రఘుపతిరెడ్డి, ప్రత్యేకాధికారి సుమతి, సీఆర్పీలు ఆంజనేయులు, శ్రీనివాస్, తదితరులున్నారు.

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం : ఆర్థికంగా బాగుంటుంది. రావలసిన బకాయిలు వసూలవుతాయి. వివాదాల్లో కానీ, కోర్టు కేసుల్లో కానీ విజయం సాధిస్తారు. ఉద్యోగంలో అభివృద్ధి సాధిస్తారు. అలాగే స్నేహితుల నుంచి అనుకోని సాయం అందుతుంది. లోన్ కోసం లేదా ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్న వారికి ఈ రోజు అనుకూల ఫలితం ఉంటుంది. ఆరోగ్య సమస్యలు తగ్గుముఖం పడతాయి.

వృషభం : మీరు ఇష్టపడిన వారికి మీ ప్రేమను వ్యక్తం చేయటానికి, స్నేహితులతో ఉన్న వివాదాలను తొలగించుకోవటానికి అనుకూల దినం. అలాగే మిత్రుల నుంచి సహాయం ఆశిస్తున్నవారికి వారు అనుకున్న సాయం అందుతుంది. మీ పిల్లలకు సంబంధించి ఉన్నత విద్యావకాశాలు మెరుగవుతాయి.

మిథునం : ఈ రోజు పని మీద ఎక్కువగా ధ్యాస ఉండదు. ఇంట్లో విశ్రాంతి తీసుకోవాలి, కుటుంబ సభ్యులతో గడపాలి అనే ఆలోచన అధికంగా ఉంటుంది. విద్యా సంబంధ వ్యవహారాలకు, భూ, గృహ సంబంధ వ్యవహారాలకు అనుకూల దినం. భూమి లేదా వాహనం కొనుగోలు చేయదలచిన వారు ఈ రోజు తీసుకోవచ్చు.

కర్కాటకం : ఈ రోజు వ్యాపార వ్యవహారాలకు, ముఖ్యమైన ఒప్పందాలకు అనుకూలంగా ఉంటుంది. ప్రయాణం చేసే అవకాసం ఉంది. అలాగే విదేశం నుంచి ఒక ముఖ్యమైన సమాచారం అందుకుంటారు. కొత్త పరిచయాలు, స్నేహాలు ఏర్పడతాయి. మీ భావోద్వేగాలను అదుపులో పెట్టుకోవడం మంచిది. ఉద్యోగంలో మార్పుకానీ, ట్రాన్స్ఫర్ కానీ ఉంటుంది.

సింహం : ఈ రోజు ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. పనులు అనుకున్న విధంగా కాకపోయే సరికి కొంత నిరాశకు లోనవుతారు. ఇతరులతో వ్యవహరించేప్పుడు కొంత జాగ్రత్త అవసరం. లేనిచో అవమానాల పాలవుతారు. ఇంటికి సంబంధించి ఏదైనా వస్తువు కొనడం కానీ, బాగు చేయించడం కానీ చేస్తారు.

కన్య : ఈ రోజు మీకు అనుకూలంగా ఉంటుంది. మానసికంగా ఉత్సాహంగా గడుపుతారు. మంచి ఆహారం తీసుకోవడం కానీ, నూతన వస్త్రాలు కొనుగోలు చేయడం కానీ చేస్తారు. కొన్ని విషయాల్లో అత్యుత్సాహానికి పోకుండా ఉండటం మంచిది. మీ జీవిత భాగస్వామి నుంచి అనుకోని సహాయం లభిస్తుంది.

తుల : కొంత బద్ధకంగా ఉంటుంది. చిన్న పనికి అయినా ఇతరులపై ఆధారపడటం కానీ, ఇతరుల సాయం తీసుకోవటం కానీ చేస్తారు. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. ఉద్యోగంలో అనుకోని సమస్య కారణంగా ఆందోళనకు గురవుతారు. అలాగే మిత్రులతో అభిప్రాయ భేదాలు ఏర్పడే అవకాశముంటుంది.

వృశ్చికం : ఈ రోజు ఆర్థిక లావాదేవీలకు, పెట్టుబడులకు అనుకూలంగా ఉంటుంది. గతంలో పెట్టిన పెట్టుబడులకు మంచి లాభాలు గడిస్తారు. మీ సంతానం కారణంగా ఆనందం పొందుతారు. స్నేహితులతో ఎక్కువ సమయం గడుపుతారు అలాగే కొత్త స్నేహాలు, పరిచయాలు ఏర్పడతాయి.

ధనుస్సు : ఈ రోజు మీరు చాలా కాలం నుంచి ఎదురుచూస్తున్న పనులు ఒక కొలిక్కి వస్తాయి. ఉద్యోగంలో అనుకూల మార్పు ఉంటుంది. మీ పనికి గుర్తింపు లభిస్తుంది. మీ పై అధికారులనుంచి అనుకోని బహుమతి అందుకుంటారు. మానసికంగా ఉత్సాహంగా ఉంటారు. మీ సంతానం కారణంగా మీరు ఆనందం పొందుతారు.

మకరం : ఈ రోజు మీరు రోజువారీ కార్యక్రమాల నుంచి విశ్రాంతిని కోరుకుంటారు. ఒకే రకమైన జీవన విధానంలో కొంత మార్పు సాధించాలన్న ఆలోచన కలిగి ఉంటారు. అనుకోని ప్రయాణం కానీ, కొత్త వ్యక్తులను కలుసుకోవడం కానీ జరుగుతుంది. మానసికంగా ఏదో తెలియని అలజడిని, వెలితిని కలిగి ఉంటారు.

కుంభం : ఈ రోజు మానసికంగా కొంత అశాంతితో ఉంటారు. అనుకోని అవమానం కానీ, భయం కానీ ఎదురవుతుంది. ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోవటానికి అనువైన రోజు కాదు. కుటుంబ సభ్యుల అనారోగ్యం కూడా మీ ఆందోళనకు కారణం అవొచ్చు. ఖర్చుల విషయంలో జాగ్రత్త అవసరం.

మీనం : ఈ రోజు చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి చేయగలుగుతారు. మీ కుటుంబ సభ్యులతో కలిసి విందు వినోదాల్లో పాల్గొంటారు. వివాదాల్లో, పోటీల్లో విజయం సాధిస్తారు. కుటుంబ సభ్యులతో సంబంధ, బాంధవ్యాలు మెరుగవుతాయి. ఆరోగ్యం బాగుపడుతుంది.



సంక్రాంతి వేడుకల్లో కార్పొరేటర్లు సునీల్‌రావు, అపర్ణ



సంక్రాంతి వచ్చింది తుమ్మెద!

- 'ఫండస్'లో ముందస్తు సంబురాలు
- సందడి చేసిన చిన్నారులు

నగరంలోని 'ఫండస్' ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబురాలు కనువిందు చేశాయి. సంప్రదాయ దుస్తుల్లో వచ్చిన విద్యార్థులు.. సందడి చేశారు. పాఠశాల ఆవరణలో రంగుల ముగ్గులు వేసి, గొబ్బెమ్మలు, నవధాన్యాలు, పూలతో అందంగా అలంకరించారు. పలువురు చిన్నారులు హరిదాసు వేశధారణలో కీర్తనలు పాడుకుంటూ, నాట్యం చేస్తూ పండుగను తలపించారు. కొత్తబియ్యంతో పొంగళి వండి పిల్లలందరికీ పంచారు. భోగి మంటలు, భోగిపండ్లు పోసి పిల్లలకు సంక్రాంతి పండుగ ప్రత్యేకతను వివరించారు. స్థానిక కార్పొరేటర్లు వాల అపర్ణ, సునీల్‌రావు ముఖ్యఅథితులుగా వచ్చి, వేడుకలను వీక్షించారు. పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేసేందుకు ఈ వేడుక నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ పద్మజ, ఇన్‌చార్జి కొండాల్‌రెడ్డి తెలిపారు. - టవర్‌సర్కిల్

అల్ఫోర్స్‌లో 'విజ్ఞాన్ ఎక్స్‌పో-2018'



విద్యార్థుల ప్రదర్శనలు తిలకిస్తున్న అల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి

- అలరించిన వైజ్ఞానిక ప్రదన్శన
- ప్రారంభించిన వీ నరేందర్ రెడ్డి
- పాల్గొన్న 330 మంది విద్యార్థులు

కలెక్టరేట్ : అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెనెక్ట్స్‌లో 'విజ్ఞాన్ ఎక్స్‌పో–2018'ను ఘనంగా నిర్వహించారు. స్థానిక వావిలాలపల్లిలోని క్యాపంస్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని విద్యాసంస్థల అధినేత వీ నరేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు అన్ని అంశాలపై సమగ్రంగా అవగాహన పెంచుకోవాలని సూచించారు. బాల్యదశ నుంచే నైపుణ్యతను సృనాత్మకతంగా, వ్యూహాత్మకంగా మెరుగుపర్చుకోవాలన్నారు. విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికితీయడానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో అనేక ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తమ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. విజ్ఞాన్ ఎక్స్‌పో సందర్భంగా తెలుగు, హిందీ, గణితం, సాంఘికశాస్త్రం, సామాన్యశాస్త్రం, ఆర్థమెటిక్ అంశాల్లోని అనేక విషయాలను చాలా వినూత్నంగా రూపొందించారని చెప్పారు. 'విజ్ఞాన్ ఎక్స్‌పో–2018'లో అల్ఫోర్స్‌కు చెందిన 330 మంది విద్యార్థులు తమ ప్రాజెక్టులను ప్రదర్శించినట్లు తెలిపారు. ప్రత్యేకంగా లాంగ్వేజ్ ట్రీ, తెలుగులో వెలుగు, గణితంతో మాయ, సంబంధాల పట్టిక, ఆటోమేటిక్ క్యాలిక్యులేటర్, సహజ వనరులు, ఎరువులు, పచ్చదనం పరిశుభ్రత, ఆటోమేటిక్ స్పీడ్ బ్రేకర్లు, రాష్ట్రాలు, రాజధానులు, భాషలు, ఆటలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అల్ఫోర్స్ విద్యాసంస్థలకు చెందిన అద్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఎక్స్‌పో-2018ను ప్రారంభిస్తున్న నరేందర్ రెడ్డి